మాగ్జిమ్ గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

f : fb.com/vaartha


# వార్త

ఖమ్మం

23-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 143 పేజీలు : 10+4 వెల : 6.50

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

గురువారం వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్ వద్ద అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్

## శాంతి బాటలో భారత్, అమెరికా

### ప్రజాస్వామ్య పునాదులపైనే రెండుదేశాల నిర్మాణం

### అమెరికాలో నాకు దక్కిన గౌరవం అందరు భారతీయులదీ.. మేం తీసుకొన్న నిర్ణయాలు భవిష్యత్తుకు దారిదీపాలు: ప్రధాని మోడీ

### వాతావరణ మార్పులపై భారత్‌తో కలిసి పనిచేస్తాం: బైడెన్

### ఉమ్మడి మీడియా గోష్ఠిలో ఉభయదేశాధినేతలు

**వైట్‌హౌస్(అమెరికా), జూన్ 22:** ప్రజాప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా భారత్ అమెరికా రెండుదేశాలు నిరంతర కృషిచేస్తున్నాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇరుదేశాల వ్యవస్థలు, సంస్థలు ప్రజాస్వామ్య పునాదులపై నిర్మించి ఉన్నాయని చెప్పారు. అమెరికాలో తనకు దక్కినగౌరవం 140 కోట్లమంది భారతీయులకు, నాలుగు మిలియన్ల భారతీయ అమెరికన్లకు లభించిన గౌరవమని మోడీ అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మోడీ వివిధ రాష్ట్రాల్లోపర్యటించి తిరిగి శ్వేతసౌధానికి చేరుకున్నారు. అమెరికా అధ్యక్ష దంపతులు ఘనస్వాగతం పలికారు. ఆయనకు గౌరవ సూచకంగా సైనికులు 19 రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగామోడీ మాట్లాడుతూ మూడు దశాబ్దాలక్రితం సామాన్యుడిగా అమెరికా పర్యటనకు వచ్చానని గుర్తుచేసారు. ఆనాడు వైట్‌హౌస్‌ను బయటినుంచి చూసానని, ప్రధాని అయ్యాక పలుమార్లు అమెరికా పర్యటనకు వచ్చాచనని, తాజాగా పెద్ద ఎత్తున జననీరాజనాలతో తొలిసారి శ్వేతసౌధం ద్వారాలు ≫2

## నిత్యం అమరుల స్మరణకే

# అమరజ్యోతి

### విద్యార్థుల బలిదానాలు కలచివేశాయి.. ఆ ప్రాణాలకు వెల కట్టలేం

### నాపై జరిగిన దాడి ప్రపంచంలో ఏ నాయకుడి పైనా జరిగి ఉండదు

### తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో అంటూ ఉద్యమం నడిపా

### తెలంగాణ అమరవీరుల స్మారకం ప్రారంభించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్22:** ఎన్నో కుట్రలు,కుతంత్రాలు జరిగినా ధైర్యంగా పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించి తీరామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరులకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నివాళి అర్పించింది. రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ≫2



గురువారం హైదరాబాద్‌లో అమర వీరుల స్మారకం ప్రారంభించిన ముఖ్యమంత్రి కెసిఆర్

## అతిపెద్ద రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

### శంకర్‌పల్లి మండలంలో ప్రారంభించిన సిఎం కెసిఆర్

### టిఎస్ ఐపాస్‌తో పారిశ్రామిక ప్రగతి: ముఖ్యమంత్రి

**శంకర్‌పల్లి, జూన్ 22 ప్రభాతవార్త:** పారిశ్రామిక ప్రగతిలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అన్నారు. పారిశ్రామిక ప్రగతి ≫2



రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని కొండకల్‌లో గురువారం మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన ముఖ్యమంత్రి కెసిఆర్

## ప్రగతికి అద్దం కొల్లూరు కాలనీ

### 15,660 డబుల్ బెడ్ ఇళ్లతో అతిపెద్ద కాలనీ ప్రారంభించిన సిఎం కెసిఆర్

### పటాన్‌చెరులో రూ.200 కోట్లతో నిర్మించే ఆసుపత్రికి భూమి పూజ

7లో

## కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ఒక్కటే

### తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

### 'ఇంటింటికి బిజెపి'లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్22 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌కు బిఆర్ఎస్‌కు తేడా లేదని, ఆ రెండూ ఒక్కటేనని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం గోల్నాకలో ఇంటింటికీ బిజెపి కార్యక్రమంలో కిషన్‌రెడ్డి ప్రజలను కలుస్తూ నరేంద్రమోడీ తొమ్మిదేళ్ల పాలనను వివరిస్తూ..కరపత్రాలను అందిస్తూ ముందుకు సాగారు. మోడీ హయాంలో జరిగిన అభివృద్ధి, వివిధ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడి యాతో మాట్లాడారు. గతంలో ప్రజలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపిస్తే 12 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారని, ఎమ్మెల్సీలు మొత్తం కట్టకట్టుకొని బిఆర్‌ఎస్‌లోకి పోయారని ఆయన గుర్తుచేశారు. బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీనే నిలబడుతుందన్నారు. ఎన్నో త్యాగాలు, ఆత్మబలిదా నాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ ఈ రోజు ఓ కుటుంబం పాలైందని విమర్శిం చారు. ఆ కుటుంబం వేల కోట్ల ప్రజల డబ్బును దోచుకొని మళ్లీ ఏలాలను కుంటున్నారని చెప్పారు. ఈ రోజు తెలంగాణ అవినీతిమయం అయిందని, కల్వ కుంట్ల కుటుంబంపాలైందన్నారు. మాటల గారడితో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తు న్నారని విమర్శించారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రావాలంటే రాష్ట్రం కోసం అమ రులైన 1200 వీరుల ఆకాంక్షల నెరవేరాలంటే బిఆర్ఎస్ కుటుంబపార్టీని ప్రజ లు ఓడించాలని పిలుపు నిచ్చారు. బిఆర్ఎస్‌తో బిజెపి ఇప్పటి వరకు ఎన్నికల పొత్తు పెట్టుకోలేదన్నారు. భవిష్యత్‌లో కూడా పెట్టుకోదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అనేక ఎన్నికల్లో పొత్తు పెట్టుకున్నదని చెప్పారు. ఢిల్లీలో టిఆర్ఎస్ వాళ్లకు మంత్రి పదవులు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని, రాష్ట్ర అసెంబ్లీలో కూడా టిఆర్ఎస్ వాళ్ల కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా చేశారని గుర్తు చేశారు. వందల ≫2



గురువారం హైదరాబాద్‌లో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో కరపత్రాలు పంపిణి చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



గురువారం గోల్కొండ బోనాలు ఉత్సవాలను ప్రారంభిస్తున్న మంత్రులు ఇంద్రకరణ్, తలసాని, మహమూద్ అలీ

## గోల్కొండ బోనాలు ప్రారంభం

## తెలంగాణలో ప్రవేశించిన నైరుతి పవనాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్22:** తెలంగాణలోకి నైరుతి రుతు పవనాలు ప్రవేశించాయి. రాగల రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే నాలుగైదు ≫2

## మంత్రి మల్లారెడ్డి కాలేజీలో రూ.1.40 కోట్లు స్వాధీనం

### మెడికల్ కాలేజీల్లో రెండో రోజునా ఐడి సోదాలు

### మరో 12 కాలేజీల్లోనూ తనిఖీలు

### వరంగల్ పిజి మెడికల్ సీట్ల స్కాంపై కేసు నమోదు

### బ్యాంకుల్లో రూ. 2.89 కోట్లు సీజ్

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) గురువారం రెండో రోజూ కూడా తన సోదాలను కొనసాగించింది. మొత్తం 12 కాలేజీల్లో.. 16 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్టు ఈడీ ప్రకటించింది. సోదాల్లో భాగంగా మంత్రి మల్లారెడ్డి కాలేజీలో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొంది. రూ. 1.40 కోట్ల నగదును స్వాధీనం చేసుకోగా.. వివిధబ్యాంక్ ఖాతాల్లోని రూ.2.89 కోట్ల అనధికారిక నగదును సీజ్‌చేసినట్టు ప్రకటించింది. హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని మెడికల్ కాలేజీల్లో సోదాలు నిర్వహిం చినట్టు.. వరంగల్ పీజీ మెడికల్ సీట్స్ స్కామ్‌పై కేసు నమోదు చేశామని.. సోదాల్లో పెద్ద ఎత్తున నగదు, పత్రాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ ప్రకటించింది. అలాగే మనీలాండరింగ్ కింద కేసు నమోదు చేసినట్టు తెలిపింది. ఇద్దరు మంత్రులకు చెందిన మమత, మల్లారెడ్డి కాలేజీల్లో సోదాలు జరిపామని.. ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నామని ఈడీ గురువారం తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది.రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు మెడికల్ కాలేజీలు కొందరు మెరిట్ విద్యార్థులు, దళారులతో కుమ్మక్కై పీజీ సీట్ల బ్లాకింగ్ దందాకు పాల్పడ్డాయనేది ప్రధాన ఆరోపణ. ఎలా అంటే ముందుగానే ఒక కాలేజీలో కన్వీనర్ కోటాలో పీజీ సీటు పొందిన విద్యార్థి.. మరో కళాశాలలోనూ చివరి విడత కౌన్సెలింగ్ వరకు సీటు బ్లాక్ చేయడమే ఈదందాలో కీలకం. అలా చివరి వరకు ఆ సీటు బ్లాకన అయి ఉండటంతో మిగిలిన విద్యార్థులు ఆసీటు పొందే అవకాశం ఉండడు. అలా మిగిలిపోయే సీటును కాలేజీ యాజమాన్యం సొంతంగా భర్తీ చేసుకునే వెలుసుబాటు ఉంటుంది. అలా ఉన్న వెసులుబాటును ప్రైవేటు మెడికల్ ≫2

## అమరవీరుల స్మారకంలోనూ అవినీతేనా?

### శిలాఫలకంపై ఏవీ పేర్లు!

### స్థూప నిర్మాణంలో నాణ్యతా లోపాలు

### ఆంధ్ర కాంట్రాక్టర్లకు ఎందుకిచ్చారు?: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** అమరవీరుల స్మారకంలోనూ బిఆర్ఎస్ అవినీతిని పాల్పడిందని టిపిసిసి అధ్యక్షుడు రేవం త్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. అమరవీరుల స్మారక నిర్మాణ పనుల్లో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. అంచనా వ్యయాన్ని ఇష్టానుసారంగా పెంచారని, ఇందులో మంత్రి కెటిఆర్ పాత్రం ఉందన్నారు. తెలంగాణ అమరుల స్మారకం చూడగానే వారి పోరాటాలు, త్యాగాలను గుర్తుచేయాలని, కానీ అమరుల త్యాగాలను రాజకీయ స్వార్థానికి కెసిఆర్ ఉపయోగించుకున్నారంటూ మండిపడ్డారు. కల్వకుంట్ల చరిత్రనే తెలంగాణ చరిత్ర అన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. అమరుల బలిదానాలను కెసిఆర్ అవమానపరుస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో 1569 మంది అమరులు అయ్యారని, త్యాగాలు చేసిన వారిని అవమానించేలా బిఆర్ఎస్ వ్యవహరిస్తుందన్నారు. స్థూపం నిర్మాణంలో కూడా అవినీతి జరిగిందని ఆరోపించారు. ఈ స్థూపం నిర్మాణానికి సంబందించి 2017, జూన్ 17న ప్రభుత్వం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది, డిజైన్, ≫2




## భట్టి విక్రమార్కతో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్22: సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కతో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భేటీ అయ్యారు. నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో వీరిద్దరు సమావేశమయ్యారు. వడదెబ్బ కారణంగా రెండు రోజులుగా అస్వస్థతకు గురైన భట్టిని పొంగులేటి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇద్దరు నేతలు ఏకాంతంగా చర్చలు జరిపారు. త్వరలో పొంగులేటి కాంగ్రెస్‌లో చేరనున్నారని ప్రచారం నేపథ్యంలో వీరిద్దరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. మరోవైపు ఖమ్మంలో భట్టి పాదయాత్ర ముగింపు సభ, పార్టీలో చేరిక అంశంపై నేతలిద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటే


≫ వేల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించి, ఆ డబ్బును ఓటర్లకు పంచి ఎన్నికల్లో గెలవాలనే దుర్మార్గపు ఆలోచనలతో ఇక్కడి అధికార పార్టీ ఉందన్నారు. డబ్బులతో ప్రజలను ఎప్పుడూ మభ్యపెట్టలేరన్నారు. గతంలో జరిగిన హుజూరాబాద్, హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలేఇందుకు సాక్ష్యంఅన్నారు. మోదీ నాయకత్వంలో దేశంలో స్థిరమైన ప్రభుత్వం ఉంటుందన్నారు. అవినీతి పార్టీలు ఏకమైతే దేశం కుక్కలు చింపిన విస్తరవుతుందన్నారు. బలిదానాలుచేసి తెచ్చుకున్న తెలంగాణ..ఈ రోజు కల్వకుంట్ల కుటుంబం పాలైందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నైరుతి పవనాలు

≫ రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గురువారం ములుగు,భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు,మెరుపులతో భారీ వర్షాలు కురిశాయి. శుక్రవారం నుంచి శనివారం వరకు భూపాలపల్లి,ములుగు,భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం,నల్లగొండ,సూర్యాపేట జిల్లాల్లో,శనివారం నుంచి ఆదివార ఉదయం వరకు ఆదిలాబాద్,కుమ్రంభీం అసిఫాబాద్, మంచిర్యాల్, నిజామాబాద్, జగిత్యాల,రాజన్న సిరిసిల్ల,కరీంనగర్, పెద్దపల్లి,సంగారెడ్డి,జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# జో బైడెన్‌కు దంపతులకు వజ్రాల కానుకలు

## వైట్‌హౌస్ విందులో బహూకరించిన ప్రధాని మోడీ


గురువారం వైట్‌హౌస్‌లో బైడెన్ దంపతులకు వజ్రాల బహుమతులు అందజేస్తున్న ప్రధాని మోడీ

వాషింగ్టన్, జూన్22: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతుల ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ అగ్రరాజ్యంలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా మోడీకి అమెరికా అధ్యక్ష భవనంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా బైడెన్ దంపతులకు ప్రధాని మోడీ ప్రత్యేక బహుమతులు అందజేశారు. అధ్యక్షుడు జోబైడెన్‌కు గంధపుచెక్కతో తయారుచేసిన ఓ ప్రత్యేక బాక్సును అందించగా, ప్రథమ మహిళ జిల్‌కు మాత్రం ప్రత్యేకమైన గ్రీన్ డైమండ్‌ను గిఫ్ట్‌గా ఇచ్చారు. 7.5 క్యారెట్ల గ్రీన్ డైమండ్‌ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ల్యాబ్‌లో రూపొందించారు. ఒక క్యారెట్ వజ్రం తయారీకి కేవలం 0.028 గ్రాముల కార్బన్ మాత్రమే విడుదలవుతుంది. దీన్ని జెమోలాజికల్ ల్యాబ్ కూడా ధృవీకరించింది. వజ్రానికి ఉండే నాలుగు ప్రధాన లక్షణాలైన కట్, కలర్, క్యారెట్, క్లారిటీలను కలిగి ఉంది. భూమిలో లభించే సహజమైన వజ్రం మాదిరిగానే దీనికి రసాయన, ఆప్టికల్ లక్షణాలు ఉంటాయి. దీని తయారీలో సౌర,పవనశక్తి వనరులను ఉపయోగించినందున ఇది పర్యావరణ అనుకూలమైనదిగా పేర్కొన్నారు. ఈ వజ్రాన్ని ఉంచిన చిన్న బాక్సును కూడా ప్రత్యేకంగా రూపొందించారు. పేపర్ గుజ్జుతో తయారుచేసిన ఈ పెట్టెపై కశ్మీర్ కళాకారులు విభిన్న డిజైన్లను వేశారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు ప్రధాని మోడీ ఓ ప్రత్యేకమైన చెక్కపెట్టెను అందజేశారు. ప్రాచీన భారతీయ గ్రంథమైన కృష్ణ యజుర్వేదంలో పేర్కొన్న దృష్ట సహస్రచంద్రో అని రాసిన పత్రాన్ని అందులో ఉంచారు. అంటే వెయ్యి నిండు చంద్రులను చూసిన వ్యక్తి అని అర్థం. రెండు పూర్ణిమల మధ్య 29.53 రోజులుగా పరిగణిస్తారు. ఇలా వెయ్యి చంద్రులను చూడడానికి సుమారు 29,530 రోజులు లేదా 80 సంవత్సరాల 8 నెలలు పడుతుంది. అయితే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా 80 ఏళ్ల 8 నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా దీన్ని ప్రధాని మోడీ ఆయనకు బహూకరించారు. సహస్ర పూర్ణ చంద్రోదయం సందర్భంగా దశ దానాలను చేయడం ఆనవాయితీ. అందుకే అందులో వెండితో తయారు చేసిన గణేషుడి ప్రతిమ ఓ దీపంతోపాటు చిన్న పాత్రల్లో బెల్లం, ధాన్యాలు వస్త్రం, వెన్న వంటి ఇతర వస్తువులను అందచేశారు. దీంతోపాటు ది టెన్ ప్రిన్సిపల్ ఉపనిషద్స్ అనువాద పుస్తకాన్ని కూడా జో బైడెన్‌కు అందించారు.

## వారం - వర్జ్యం

23-6-2023 శుక్రవారం
శ్రీ శోభకృత నామ సంవత్సరం, ఉత్తరాయణం, ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కర్తి అరుద్ర
పంచమి సా.04-36; మఖ తె.04-47
వర్జ్యం మ.03-27 ల 05-13
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేయాల్సి వస్తుంది. ప్రశాంతత కరువవుతుంది.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మిథునం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**కర్కాటకం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. ప్రశాంతత కరువవుతుంది.

**సింహం:** వ్యాపారులకు సామాన్యం. ప్రత్యర్థుల వల్ల సమస్యలు ఎదురవుతాయి.

**కన్య:** క్రయ-విక్రయాలు సామాన్యం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** గృహ లాభం. శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు.

**వృశ్చికం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**ధనుస్సు:** దూర ప్రాంత ప్రయాణ సూచనలు న్నాయి. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**మకరం:** ఉన్నతాధికారులను సంప్రదిస్తారు. వృత్తి వ్యాపారులకు లాభదాయకం.

**కుంభం:** వృథా ఖర్చులుంటాయి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**మీనం:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. బంధువులను కలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## మంత్రి మల్లారెడ్డి కాలేజీలో రూ.1.40 కోట్లు స్వాధీనం

≫ కాలేజీల యాజమాన్యాలు ఉపయోగించుకొని పెద్దమొత్తంలో డబ్బు తీసుకొని సీట్లను విక్రయించారనేది ప్రైవేటు కాలేజీలపై కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ మోపిన అభియోగం. గత ఏడాది 45 సీట్లు ఇలానే పక్కదారి పట్టినట్టు యూనివర్సిటీ అంతర్గత విచారణలో తేలింది. తమ సొంత రాష్ట్రాల్లో కన్వీనర్ కోటాలో సీటు వచ్చే అవకాశం ఉన్న విద్యార్థులు తెలంగాణలోని ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో సీట్లను బ్లాక్ చేసినట్టు వెల్లడయింది. అందుకోసం ఎన్ఆర్ఐ కోటా, లేదా వైద్య సంస్థ కోటాను ఎంచుకోవడం గమనార్హం. దీంతో ఆ సీట్లను బ్లాక్ చేసిన విద్యార్థుల నుంచి హెల్త్ వర్సిటీ వివరణ కోరింది. అందులో ఏడుమంది అసలు తాము దరఖాస్తే చేయలేదని చెప్పడంతో వర్సిటీ వర్గాలు ఖంగుతిన్నాయి. విషయంపై వరంగల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం కాస్త వెలుగు చూసింది.

## శాంతి బాటలో భారత్, అమెరికా

≫ తెరుచుకున్నాయని అమెరికాలో నివసిస్తున్న ఎన్నారైలు దేశగౌరవాన్ని ఇనుమడింపచేస్తున్నారని ప్రధాని అన్నారు. భారతీయులు తమ నిబద్ధత నైపుణ్యంతో దేశ గౌరవాన్ని పెంపొందించారని, కొవిడ్ విపత్తువేళ ప్రపంచం కొత్తరూపు సంతరించుకుందని, ఇరుదేశాల స్నేహం విశ్వసామర్థ్యం పెంచేందుకు మరింత సహకరిస్తుందని అన్నారు. ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా కొత్తరూపానికి వస్తోందని, ప్రపంచ మంచికోసం ప్రపంచ శాంతికోసం, సుస్థిరత వంటివాటికోసం ఇరుదేశాలు సమిష్టిగా కృషిచేస్తాయని అన్నారు. భారత్ అమెరికాలు రెండూ కూడా పేదరిక నిర్మూలనకు విశేష కృషిచేస్తున్నాయని, వాతావరణ మార్పులు, హెల్త్‌కేర్ విస్తరణ, ఆహారభద్రత వంటి అన్ని అంశాల్లోను రెండుదేశాలకు సారూప్యత ఉందన్నారు. ఈరోజు మేం తీసుకున్న నిర్ణయాలు భవిష్య త్తుకు ప్రభావంచూపిస్తాయని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అన్నారు.ఈమధ్యాహ్నమే ఉభయసభలను ద్దేశించి ప్రసంగించేందుకు రెండోసారి అవకాశం తనకు కల్పించారని, అందుకు సదా ధన్యుడనని మోడీ అన్నారు. భారత త్రివర్ణం, అమెరికా స్టార్, మరియు చారలు (పతాకాలు) సరికొత్తశిఖరాలకు చేరతాయని ప్రధానిమోడీ అన్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ మాట్లాడుతూ భారత్ అమెరికామధ్య బంధం చాలా గొప్పదని జోబైడెన్ అన్నారు. ఇరుదేశాలమధ్య సారూప్య విలువలున్నాయని, ఇరుదేశాలప్రజలమధ్య ప్రత్యేక బంధం ఏర్పడిందన్నానరు. రెండు గొప్పదేశాలు, రెండు గొప్ప శక్తులు, ఇద్దరు గొప్ప స్నేహితులు 21వ శతాబ్దగమనాన్ని నిర్వచించగలదని ఈ సందర్భంగా బైడెన్ వ్యాఖ్యానించారు. విశ్వాసమే మా ఇద్దరిమధ్య సంబంధం మరింతగా ధృఢపరిచిందన్నారు. ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా భారత్ అమెరికా కలిసి పనిచేయడం చాలా అవసరమని బైడెన్ అన్నారు.

## అమరవీరుల స్మారకంలోనూ అవినీతేనా?

≫ అంచనాల కోసం పనులను పరిశీలించడానికి ఆరుశాతం ఫీజు చెల్లించాలని పేర్కొంది. 2018 జూన్ 28న నిర్మాణం కోసం రూ.63,75,35,381 వ్యయంతో టెండరు ప్రకటన ఇచ్చారు. ఒకే కంపెనీ మూడు డమ్మీ టెండర్లు వేసిందన్నారు. కెసి పుల్లయ్య అనే కంపెనీ టెండరు దక్కించుకుందన్నారు. కెసి పుల్లయ్య కంపెనీ మంత్రి కెసిఆర్‌లో కలిసాక కెపిసి ప్రాజెక్టు లిమిటెడ్‌గా మారిందన్నారు. కంపెనీ ప్రొద్దుటూరు, కడప జిల్లాకు చెందినదన్నారు. కెసిపి కంపెనీ అడ్రస్ విజయవాడకు మారిందన్నారు. తేలుకుంట్ల శ్రీధర్ కెటిఆర్ సన్నిహితుడు. కెసిపి ప్రజాఎక్టు అనిల్‌కుమార్ కామిశెట్టి వ్యూహాత్మకంగా తేలుకుంట్ల శ్రీధర్ కెటిఆర్‌కు మేలు జరిగేలా చేశారు. దీంతో అంచనా వ్యయం రూ.127.50కోట్లకు పెంరిందన్నారు. అయినా సరిపోదని రూ.158.85కోట్లకు, తారువాత రూ.179.05కోట్లకు చేరిందన్నారు.

ఇంత ఖర్చుచేసినా స్మారకం కేవలం అమరవీరులకు జోహార్లు అని మాత్రమే రాసి పెట్టడం సరికాదన్నారు. శిలాఫలకంపై అమరుల పేర్లు పెట్టనప్పుడు రాష్ట్రంలో శిలాఫలకాలపై సిఎం కెసిఆర్ పేరు ఎందుకు అంటూ ప్రశ్నించారు. చరిత్రను మలినం చేయడానికి కెసిఆర్ కుట్ర చేస్తున్నారని, దీన్ని తెలంగాణ సమాజం గ్రహించలాన్నారు. వందలాది మంది వీరుల త్యాగాలను కెసిఆర్ కాలగర్భంలో కలిపేశారన్నారు. రూ.63కోట్లతో మొదలైన అమరుల స్మారక నిర్మాణం రూ.179.05కోట్లకు చేరిందన్నారు. దీనిపై నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరుల స్తూపం నిర్మాణంలో చాలా లోపాలు ఉన్నాయన్నారు. స్టెయిల్ లెస్ స్టీల్‌లో నాణ్యత పాటించడలేదని, ఎలివేషన్ ఉపయోగించినది 4ఎంఎం పలుచని స్టీల్ అన్నారు. అడవుల్లో సామాన్యుల కట్టిన స్థూపాలు చెక్కు చెదరకుండా ఉన్నాయన్నారు. 8ఎంఎం ఉపయోగించాల్సి ఉండగా, 4ఎంఎం ఉపయోగించరన్నారు. దగ్గరకి వెళ్లి చూస్తే సొట్టలు కట్టి కనిపిస్తున్నాయని, స్టీల్ షీట్లను జాయింట్ చేసినట్లు కనిపిస్తున్నాయన్నారు. ఇక అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కూడా పుల్లయ్య కంపెనీ ఇచ్చారన్నారు. అంబేద్కర్ విగ్రహం, అమరుల స్మారకం, సచివాలయం నిర్మాణాలపై విజిలెన్స్‌లో విచారణ జరిపించాలన్నారు. శతాబ్ది దగా నిరసనలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. పోలీసులను సిఎం కెసిఆర్ రాజ్యాన్ని నడపాలనుకుంటున్నారన్నారు. హజ్ యాత్రికులను పంపించేందుకు వెళ్లన్న మాజీ మంత్రి షబ్బీర్ అలీని గృహ నిర్బంధం చేయడం దుర్మార్గం అన్నారు. బండి సంజయ్ మానసిక స్థితి నేను అర్థం చేసుకుంటానని, బండి సంజయ్ కెఏ పాల్ లాగే మాట్లాడుతున్నారన్నారు. ఎడవలేక, పట్టిన చెమట తుడుచుకోలే ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఆయన మాటలు అంత సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

## అతిపెద్ద రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

≫ పరుగులు పెట్టడానికి టిఎస్ ఐపాస్ సింగిల్ విండో పద్ధతి అద్భుతంగా ఉండడమే కారణమని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్‌లో ప్రైవేటు కంపెనీ మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి గురువారం ప్రారంభించారు. రాష్ట్ర మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, కెటిఆర్, హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రటరీ జెఏసి రంజన్ తదితరులతో కలిసి సిఎం కెసిఆర్ మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన అనంతరం కంపెనీలో కలియ తిరిగారు. కంపెనీ పని చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ టిఎస్ ఐపాస్ ద్వారా విప్లవాత్మక మార్పులు వచ్చి, లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ముద్దు బిడ్డలు ప్రపంచానికి అవసరమైన రైళ్లు తయారు చేయడం ఒక శుభ పరిణామమని అన్నారు. వరంగల్ ముద్దుబిడ్డలు కశ్యప్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మేధా కుటుంబం వందలమందికి ఈ ఫ్యాక్టరీ ద్వారా ఉపాధి కల్పిస్తున్నారని సిఎం కొనియాడారు. ముంబయి నుంచి మోనో రైలు ఆర్డర్ కూడా మేధా సంస్థకు రావడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ కంపెనీ అంచలంచలుగా ఎదిగి దేశం, ప్రపంచం గర్వించదగిన స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మేధాకు అనుబంధంగా విదేశీ విదేశీ పరిశ్రమలు కూడా వస్తున్నాయని అన్నారు. భారత దేశంలోనే అతి పెద్ద ప్రైవేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీల్లో మేధా ఒకటని అన్నారు. సుమారు రూ.800 కోట్లతో మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని అభినందించారు. 70 నుంచి 80 దేశాల్లో అధికారులు పర్యటించి, అక్కడ పరిస్థితులను తెలుసుకుని వచ్చాక, వారి నివేదిక ఆధారంగా తెలంగాణలో గొప్ప టిఎస్ ఐపాస్ పద్ధతిని తీసుకొచ్చామని సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. టిఎస్ఐపాస్ సింగిల్ విండో పద్ధతిలో 15 రోజుల్లోనే అనుమతులు వస్తాయని తెలిపారు. అనుమతులు ఆలస్యం చేసేందుకు ఎవరైనా అధికారులు కావాలని ఫైల్‌ను ఆపితే వారికి రోజుకు వెయ్యి రూపాయలు జరిమాన విధిస్తున్నామని తెలిపారు. ఈ కంపెనీకి ఏ అవసరం వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎల్లవేళలా సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు రంజిత్‌రెడ్డి, బాల్క సుమన్, రాములు, ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, శంభీపూర్ రాజు, జిల్లా పరిషత్ చైర్మన్ అనిత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, కంపెనీ జనరల్ మేనేజర్ సుధాకర్, పలువురు ఎంపిపిలు, జడ్పీటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## నిత్యం అమరుల స్మరణకే 'అమర జ్యోతి'!


గురువారం అమరుల కుటుంబసభ్యులను సన్మానిస్తున్న సిఎం కెసిఆర్

≫ వినూత్నంగా నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్మారకం,అమర జ్యోతిని సిఎం కెసిఆర్ ప్రారంభించారు. అనంతరం అమరవీరులపై రూపొందించిన ప్రదర్శనను మంత్రులు,ఉన్నతాధికారులతో కలిసి సిఎం తిలకించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన శ్రీకాంతచారి,వేణుగోపాలరెడ్డి, పోలీస్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య కుటుంబ సభ్యులను సిఎం,మంత్రులు సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సిఎం కెసిఆర్ మాట్లడుతూ... తెలంగాణ తొలిదశ,మలిదశ ఉద్యమాల సందర్భంగా జరిగిన ఘట్టాలను గుర్తు చేశారు. 'రాష్ట్ర ఉద్యమ చరిత్ర చాలా పెద్దది. ఈ రోజుడు రెండు పార్శ్వాలు కలగలిసిన రోజు. సంతోషం ఒక పాలు,విషాదం రెండు పాళ్లుగా ఉన్నాయి. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పేర్లు తలచుకోవాలి. ఖమ్మం జిల్లా ఇల్లందులో ఉద్యమ తొలికేక వినిపించింది. ఉద్యమాన్ని ప్రారంభించే ముందు పిడికెడు మందితో మేధోమధనం చేశాం. వ్యూహాత్మకంగా మలిదశ ఉద్యమం ప్రారంభించాం. ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణ వాది, పోరాటంలో ఎప్పుడూ జయశంకర్ వెనకడుగు వేయలేదని, ఆయన మార్గదర్శనంలోనే నడిచాం. ఉద్యమ స్ఫూర్తిని జయశంకర్ కాపాడుకుంటూ వచ్చారు'అని గుర్తు చేసుకున్నారు.

తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన మొదటి వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కెసిఆర్ గుర్తు చేశారు. జలదృశ్యంలో ఉన్న ఆయన ఇంట్లోనే మనం కార్యాలయం ఏర్పాటు చేసుకుని పనులు ప్రారంభించామని, కర్కశకంగా నాటి ప్రభుత్వం... మన ఆఫీస్‌ను ధ్వంసం చేసిందని, వస్తువులన్నీ బయట పడేశారని పేర్కొన్నారు. అదే చోట అమరుల స్థూపం కట్టాలని, వారి ఆత్మశాంతిస్తుందని అదే జలదృశ్యంలో ఇంత చక్కగా అమరజ్యోతిని నిర్మించుకున్నామని కెసిఆర్ వివరించారు. తెలంగాణ కోసం ఎన్నిసార్లు రాజీనామా చేశామో లెక్కలేదని, రాజీనామాలను అస్త్రాలుగా వాడి ఉద్యమం చేశామని పేర్కొన్నారు. ఎంపీలు,ఎమెల్యే,మంత్రి పదవులకు రాజీనామా చేశామని, తెలంగాణ పోరాటంలో హింస జరగకుండా తన శక్తిమేర చూశామని చెప్పారు. తెలంగాణలో ఉండే సమైక్య తొత్తులు నాపై జరిగిన దాడి బహుశా ప్రపంచంలో ఏ నాయకుడి మీద జరిగి ఉండదు. అయినా ఏనాడూ బాధపడలేదు. తిట్లే దీవెనలు అనుకుని ముందుకు వెళ్లానని కెసిఆర్ గుర్తు చేశారు. సిద్దిపేటలో ఉద్యోగ గర్జన చేసినప్పుడు... నాటి రోశయ్య ప్రభుత్వం హైదరాబాద్ ఫ్రీ జోన్ అని 14 ఎఫ్ తీసుకొస్తే నిరసన వ్యక్తం చేశామని కెసిఆర్ గుర్తు చేశారు. అప్పుడే అమరణ నిరాహార దీక్షకు కూర్చుంటామని ప్రకటన చేశానని, తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో ఉద్యమానికి బయల్దేరానని గుర్తు చేశారు. నిమ్స్ డాక్టర్లు కూడా బెదిరించారు... శక్తి లేదు... కోమాలోకి వెళ్తే మళ్లీ బయటకు రాలేవని చెప్పారు. దాన్ని కూడా తట్టుకోని నిలబడ్డానని తెలిపారు. విద్యార్థులు,నాయకులు నిరసనలు వ్యక్తం చేస్తుటే ఢిల్లీ సర్కార్ దిగి వచ్చిందని, లోక్‌సభలో చర్చ జరుగుతుంటే నేను నిమ్స్‌లో ఉండి చూశానని,మొత్తం భారత రాజకీయ వ్యవస్థ అప్పటి ప్రభుత్వం మీద ఒత్తిడి చేస్తే ప్రకటన వచ్చిందన్నారు. అహింసా మార్గంలోనే తెలంగాణ సాధించామని తెలిపారు.

నా నిరాహార దీక్ష తర్వాతే ఢిల్లీ నుంచి తెలంగాణ ప్రకటన వచ్చిందని, ఆ తర్వాత కూడా సమైక్యవాదులు ఎన్నో కుట్రలు చేశారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో పెప్పర్ స్ప్రే చల్లే స్థాయికి దిగజారని పేర్కొన్నారు. ఉద్యమంలో విద్యార్థుల ఆత్మబలిదానాలు నన్ను తీవ్రంగా కలచివేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు రాష్ట్రాన్ని విలీనం చేసే సమయంలో అనేక కుట్ర కోణాలు ఉన్నాయని, ఆ తర్వాత 8 ఏళ్లకే ఇబ్బందులు మొదలయ్యాయని తెలిపారు. టిఎన్‌జీవోలు,విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారని, తొలి,మలి ఉద్యమాల్లో విద్యార్థులు ఎన్నో పోరాటాలు చేశారని పేర్కొన్నారు. ఒక రక్తపు చుక్క కారకుండా ఎవరికీ నష్టం కలగకుండా తెలంగాణ సాధించుకోవాలనుకున్నామని, కానీ నిరాహార దీక్ష సందర్భంగా ఒక విచిత్రమైన మలుపు తీసుకుందన్నారు. ఆ మలుపులో పిల్లలు బలయ్యారని, ప్రాణ త్యాగాలతోనైనా కేంద్రం కళ్లు తెరిచి తెలంగాణ ఇస్తరేమోనని వారు ప్రాణాలు త్యాగాలు చేశారని, వారి ప్రాణ త్యాగాలను వెలకట్టలేమని పేర్కొన్నారు. అందిన సమాచారం మేరకు ఆరేడు వందల మంది అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చామని, ఒక్కోకుటుంబానికి రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించామని, ఇల్లులేని వారికి ఇల్లు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఉన్నంతో సహాయం చేశామని, ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే ఉదారంగా సహాయం చేసుకోవచ్చని, దాంట్లో ఇబ్బంది లేదని తెలిపారు. అమరులను నిత్యం స్మరించుకునేందుకు అమర జ్యోతి ఏర్పాటు చేశామన్నారు. అత్యుత్తమంగా యూనిక్‌గా కట్టాలనే ఉద్దేశంతో అమరవీరుల స్థూపం నిర్మాణంలో కొంత జాప్యం జరిగిందని సిఎం కెసిఆర్ వివరించారు. కళాకారుడు రమణారెడ్డి పిలిపించుకుని అమరవీరుల స్మారక కేంద్రం యూనిక్‌గా రావాలని చెప్తే, దీపం వెలుగుతున్నట్లు డిజైన్ చేసి చూపించారని, చాలా ఖర్చు అని చెప్పారని, అయినప్పటికీ ముందుకు వెల్లామన్నారు. ఇతర రాష్ట్రాల వారు విదేశీ ప్రతినిధులు వచ్చినా సరే అమర జ్యోతి వద్ద నివాళులు అర్పించిన తర్వాతే మిగతా కార్యక్రమాలు జరిగేలా ప్రభుత్వం కార్యాచరణ రూపకల్పన చేస్తదని తెలిపారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానం చిరస్థాయిగా ఉండాలని, అమరజ్యోతి ఎల్లకాలం ఉండేలా, మన గుండెల్లో నిలిచే విధంగా నిర్మించుకున్నామని తెలిపారు. అమరుల పేర్లు ఎప్పుడూ మన మదిలో ఉండేలా చేశామని, మొత్తం అమరవీరుల ఫోటోలను ప్రదర్శిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 800 డ్రోన్లతో తెలంగాణ ప్రగతిపై ప్రదర్శన ఏర్పాటు చేశారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:22/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 769195
2nd Prize Rs.7000/- 08514
3rd Prize Rs.3500/-
00528 11470 32311 47510 49306
64261 69863 75043 86948 93861
4th Prize Rs.200/-
1917 2405 3061 3172 3528 3724 5311
6395 9665 9767
5th Prize Rs.100/-
0835 1229 1461 2883 3938 5088 8113
9035 9462 9873
6th Prize Rs.50/-
0164 1835 3520 4829 6013 7571 8909
0275 2003 3621 4847 6018 7687 8930
0346 2054 3668 4936 6037 7802 9053
0460 2113 3883 4999 6102 7864 9078
0501 2490 3922 5074 6369 7930 9461
0645 2572 4083 5114 6373 7939 9509
0712 2623 4103 5313 6417 8022 9541
0779 2720 4152 5333 6642 8043 9583
0980 2934 4205 5346 6941 8367 9662
1016 2989 4336 5549 7044 8397 9783
1064 3142 4379 5567 7120 8611
1187 3152 4490 5645 7147 8720
1280 3193 4591 5798 7157 8759
1373 3250 4633 5980 7183 8823
1606 3261 4766 5994 7485 8894

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 127934
2nd Prize Rs.7000/- 00291
3rd Prize Rs.3500/-
03698 18517 25491 43966 65612
70195 73708 82384 82805 84600
4th Prize Rs.200/-
0426 0443 2147 2907 4120 5006 5182
7585 8208 9427
5th Prize Rs.100/-
0607 1047 1267 1277 1429 4122 5815
7084 7175 9055
6th Prize Rs.50/-
0220 2249 3524 4727 6379 7681 9488
0598 2303 3681 4752 6658 7737 9530
1237 2476 3756 4948 6709 8144 9549
1399 2660 3799 5067 6777 8210 9698
1400 2967 3916 5075 7016 8312 9750
1403 3083 4250 5212 7058 8465 9834
1462 3090 4315 5213 7122 8513 9859
1471 3100 4351 5214 7232 8536 9866
1586 3130 4491 5347 7249 8612 9937
1615 3185 4560 5614 7336 8823 9972
1741 3270 4574 5620 7402 9067
1753 3282 4581 5717 7509 9111
1795 3415 4582 6259 7514 9167
1929 3437 4647 6264 7543 9191
2129 3491 4652 6377 7637 9193

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:22/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 862419
2nd Prize Rs.7000/- 19423
3rd Prize Rs.3500/-
07003 07462 20415 23979 24663
36259 57908 58764 63784 67138
4th Prize Rs.200/-
0594 0632 1578 2344 2622 3780 5702
7971 8717 9102
5th Prize Rs.100/-
1058 1782 2023 2179 3630 5600 7386
7836 8099 9605
6th Prize Rs.50/-
0052 1915 3470 5503 6208 7905 8825
0210 2026 3566 5510 6422 8041 8868
0341 2096 3638 5512 6637 8102 8951
0350 2269 3781 5615 6641 8123 9067
0772 2273 3820 5779 6781 8198 9399
0799 2312 3822 5819 6969 8316 9551
0829 2350 4079 5820 7087 8345 9719
0955 2503 4226 5879 7139 8411 9753
1015 2591 4579 5884 7164 8451 9762
1052 2652 4716 5919 7168 8547 9903
1203 2705 4803 5924 7299 8592
1385 2774 4958 5934 7466 8653
1438 2899 4971 6064 7555 8679
1769 3179 5381 6151 7731 8749
1883 3419 5486 6182 7874 8757

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 593973
2nd Prize Rs.7000/- 74550
3rd Prize Rs.3500/-
05775 13118 33997 49234 50328
62674 65887 82013 92950 97637
4th Prize Rs.200/-
0000 0230 1462 1847 2671 4283 5477
5582 7420 9647
5th Prize Rs.100/-
2224 4556 5053 5157 5550 6282 7511
7777 8238 9827
6th Prize Rs.50/-
0054 1371 2194 4083 5629 6448 8964
0061 1428 2322 4136 5702 6593 9116
0063 1484 2341 4173 5712 6710 9218
0072 1517 2714 4388 5959 6864 9351
0140 1565 2817 4414 5969 7160 9427
0197 1579 2862 4555 6031 7275 9446
0199 1664 2963 4619 6082 7367 9587
0388 1697 2976 4635 6163 7442 9701
0630 1702 3301 5001 6179 7624 9727
0665 1724 3624 5009 6233 7976 9808
0806 1726 3649 5018 6283 8073
0824 1828 3685 5118 6307 8090
1133 1882 3803 5278 6316 8481
1185 1952 3916 5308 6395 8635
1197 2014 4039 5589 6437 8751

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:22/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 388468
2nd Prize Rs.7000/- 45108
3rd Prize Rs.3500/-
00805 03481 05429 07078 13450
31761 57396 61291 80621 86037
4th Prize Rs.200/-
0829 1800 2038 4996 5434 6469 6963
7200 7409 9245
5th Prize Rs.100/-
1517 2028 2153 3312 5213 6203 7220
7795 9043 9254
6th Prize Rs.50/-
0226 1620 3372 4836 6211 7789 8929
0406 1685 3497 4842 6345 7839 9028
0432 1828 3507 4855 6378 7841 9038
0502 1926 3599 5035 6520 7880 9148
0565 1967 3838 5041 6588 7964 9395
0628 2182 3847 5364 6625 8144 9424
0703 2286 3868 5377 6665 8257 9496
0705 2353 3944 5495 6766 8482 9596
0747 2386 4080 5524 7060 8537 9733
0768 2399 4328 5566 7133 8583 9990
0876 2558 4391 5705 7328 8650
1059 2635 4504 5746 7366 8730
1134 2978 4551 5843 7591 8788
1241 2985 4612 5882 7602 8803
1614 3320 4796 6019 7625 8843

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 612187
2nd Prize Rs.7000/- 87532
3rd Prize Rs.3500/-
24633 27200 30487 61834 67589
74710 78892 81462 81752 92645
4th Prize Rs.200/-
0227 0738 1026 2008 6082 6124 7222
7424 8758 9687
5th Prize Rs.100/-
0156 0565 2163 2328 3109 3286 4760
5994 6933 9468
6th Prize Rs.50/-
0002 2052 3875 4905 6307 7645 9146
0085 2127 3896 4956 6466 7668 9258
0130 2155 3937 4964 6543 7953 9354
0519 2208 3967 4966 6564 7966 9581
0594 2232 4017 4970 6805 8010 9648
0597 2286 4038 5111 7026 8167 9662
0682 2333 4093 5230 7053 8194 9736
0698 2581 4096 5262 7085 8412 9794
0846 3137 4428 5265 7144 8437 9838
0896 3156 4448 5395 7257 8624 9921
1006 3247 4486 5661 7482 8697
1226 3507 4507 5815 7507 8857
1392 3596 4579 5900 7602 8907
1442 3772 4595 5941 7618 9083
2010 3856 4819 6112 7623 9102

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:22/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 926445
2nd Prize Rs.7000/- 28060
3rd Prize Rs.3500/-
09295 16526 25817 35750 38960
40235 53872 70214 80161 88331
4th Prize Rs.200/-
1173 2685 3414 4010 5759 7040 7053
7735 7862 8296
5th Prize Rs.100/-
0546 1622 1666 5328 5867 6450 6635
6986 8022 9485
6th Prize Rs.50/-
0037 2283 3331 4335 5655 7876 9317
0065 2352 3474 4390 5819 7917 9319
0087 2426 3537 4415 5962 8214 9342
0325 2450 3562 4460 5993 8281 9417
0362 2455 3604 4524 6066 8385 9512
0500 2572 3640 4604 6091 8602 9583
0568 2601 3677 4644 6138 8606 9684
0854 2751 3690 4777 6164 8644 9697
0904 2776 3781 4829 6500 8788 9796
0920 2806 3795 4861 6805 8861 9816
0955 2938 3920 4947 7271 8923
1592 3018 4004 5176 7409 9099
1807 3157 4225 5252 7644 9125
1817 3165 4252 5332 7647 9275
2061 3286 4313 5553 7803 9307

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 452805
2nd Prize Rs.7000/- 23079
3rd Prize Rs.3500/-
04785 04975 43940 67074 72525
73104 80547 84844 96604 99692
4th Prize Rs.200/-
0879 0905 3123 3373 3451 3901 3957
4567 5168 8965
5th Prize Rs.100/-
0642 1041 2257 4173 5220 5305 5908
6633 6834 9414
6th Prize Rs.50/-
0021 1637 3055 4724 6241 7548 8634
0242 1678 3077 4756 6256 7585 8775
0287 2045 3171 4781 6295 7589 8847
0337 2110 3632 5001 6521 7716 8939
0344 2221 3699 5003 6522 7801 9060
0609 2265 3808 5104 6674 7830 9181
0719 2280 3846 5174 6675 7850 9515
0774 2322 3910 5352 6863 7867 9693
0976 2370 3933 5557 6992 7964 9790
0990 2491 4044 5608 7106 8049 9947
1085 2505 4242 5634 7144 8051
1226 2508 4380 5697 7173 8267
1267 2514 4394 5709 7298 8278
1472 2562 4634 5968 7345 8386
1499 3049 4680 6232 7352 8584

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:22/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 344199
2nd Prize Rs.7000/- 67937
3rd Prize Rs.3500/-
20177 26199 29206 34771 37281
45103 54625 60897 73000 78539
4th Prize Rs.200/-
0368 0715 1664 3813 4042 4331 4523
4969 7859 9651
5th Prize Rs.100/-
0025 1559 2326 2375 2607 3063 7638
7793 7841 9832
6th Prize Rs.50/-
0315 1089 2165 4564 6139 7823 9006
0344 1103 2410 4696 6162 7940 9077
0403 1229 2453 4698 6282 7990 9284
0421 1252 2643 4905 6501 8064 9376
0472 1270 2719 5211 6639 8429 9456
0521 1410 2739 5361 6648 8456 9669
0556 1415 2744 5399 6797 8497 9708
0569 1417 2885 5413 6846 8570 9808
0639 1587 2937 5428 6884 8604 9862
0646 1663 3205 5511 6992 8622 9943
0664 1684 3537 5520 7018 8673
0777 1799 3909 5536 7134 8730
0851 1944 4110 5963 7416 8741
0954 2130 4118 6069 7532 8746
1027 2144 4318 6127 7576 8894

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 936344
2nd Prize Rs.7000/- 54905
3rd Prize Rs.3500/-
10874 21198 23166 41562 52096
62898 79862 82027 83286 90830
4th Prize Rs.200/-
1351 1411 2862 3171 3763 4249 5486
8592 8823 8836
5th Prize Rs.100/-
0529 0700 4792 5302 5601 6635 7441
8849 9053 9260
6th Prize Rs.50/-
0003 1318 2589 4001 5944 7293 8892
0009 1539 2678 4512 5991 7418 9318
0071 1594 2750 4523 6063 7656 9346
0169 1675 2957 4547 6093 7936 9617
0226 1676 2970 4553 6157 8001 9632
0427 1866 3059 4809 6252 8140 9643
0496 1878 3084 5024 6389 8195 9679
0592 2005 3138 5033 6461 8200 9711
0662 2070 3177 5343 6667 8491 9723
0757 2149 3214 5375 6870 8584 9873
0806 2150 3271 5456 6887 8640
0851 2258 3585 5705 6900 8661
0889 2529 3607 5711 6995 8732
0910 2546 3640 5828 7155 8784
0986 2547 3985 5859 7191 8785

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:22/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 281891
2nd Prize Rs.7000/- 46332
3rd Prize Rs.3500/-
13541 24781 35550 35745 46804
57929 68116 79647 81206 92328
4th Prize Rs.200/-
1149 1774 2544 2702 3663 4209 4491
4833 5229 6978
5th Prize Rs.100/-
0097 1403 1424 1761 5378 6496 7888
7899 8346 9463
6th Prize Rs.50/-
0054 1037 2993 3843 6139 7568 8945
0160 1069 3015 3916 6246 7573 8956
0356 1183 3051 4079 6277 7756 9127
0385 1220 3077 4223 6283 7796 9135
0517 1503 3087 4329 6374 7846 9234
0563 1543 3093 4535 6461 7847 9301
0569 1645 3121 4661 6464 7878 9310
0618 1861 3141 4821 6527 7966 9334
0623 1998 3158 5231 6539 8000 9416
0714 2079 3266 5448 6649 8094 9586
0737 2359 3390 5606 6658 8348
0787 2394 3412 5894 6936 8389
0792 2550 3423 5907 7010 8630
0794 2617 3471 5936 7199 8739
1031 2663 3660 6022 7472 8902

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 256906
2nd Prize Rs.7000/- 89127
3rd Prize Rs.3500/-
12746 23428 34321 45503 56404
67338 67832 78677 89912 91633
4th Prize Rs.200/-
0301 0712 1329 1533 3589 5192 6773
8101 8285 8749
5th Prize Rs.100/-
0568 1259 1663 2615 3249 3527 4218
7617 9684 9913
6th Prize Rs.50/-
0144 1524 2526 4425 5917 7195 8865
0310 1554 2617 4534 5996 7246 9027
0500 1638 2681 4547 6012 7281 9309
0572 1747 2685 4643 6117 7336 9506
0584 1829 2704 4728 6201 7413 9539
0590 2006 2822 4741 6300 7429 9630
0606 2007 2828 4752 6397 7607 9793
0844 2053 3082 4760 6481 7640 9988
0859 2069 3442 4791 6508 7770 9994
0909 2125 3539 5070 6580 7792 9996
0934 2214 3637 5259 6677 7819
1018 2255 3666 5650 6678 7912
1105 2310 4205 5746 6912 8163
1116 2488 4236 5776 6924 8316
1359 2503 4388 5869 7126 8388

## బోనాల పండుగ సందర్భంగా ప్రజలకు సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 22:** అషాడ మాసంలో బోనాల పండుగ ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే బోనాల పండుగను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నదని,తద్వారా తెలంగాణ సబ్బండ వర్గాల సంస్కృతికి పెద్దపీట వేసిందని సిఎం చెప్పారు.
డప్పులు, మేళతాళాల నడుమ మహిళలు బోనమెత్తుకుని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పిస్తారన్నారు. తరతరాల తెలంగాణ సాంస్కృతిక,ఆధ్మాత్మిక అస్థిత్వానికి బోనాల పండుగ ప్రతీకగా నిలిచిందని చెప్పారు. బోనాల పండుగ ప్రారంభం నాడు వాన చినుకుల రూపంలో మనందరిమీద అమ్మవారు కరుణాకటాక్షాలు కురిపిస్తుండటం శుభసూచకమని సిఎం పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు.దీవెనలు రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా కొనసాగుతూనే ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా,దేశ వ్యాప్తంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండే విధంగా దీవించాలని సిఎం కెసిఆర్ అమ్మవారిని ప్రార్థించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషి

## ప్రపంచంలోనే సుసంపన్న దేశంగా ఎదుగుతున్న భారత్

### అంతర్జాతీయంగా దేశఖ్యాతిని పెంచిన ఘనత ప్రధానిదే: కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషీ

**తాండూరు, జూన్ 22, ప్రభాతవార్త :** ప్రపంచదేశాలలోనే భారత్ సుసంపన్న దేశంగా మారిందని కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషీ అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారత్ ఖ్యాతిని పెంచిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకే దక్కుతుందన్నారు. గురువారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జ్యోషీ వికారాబాద్ జిల్లా పరిగి, వికారాబాద్ తాండూరులో పర్యటించారు. ఈ సందర్భంగా తాండూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలలోనే భారత్ ఓ సుసం పన్న దేశంగా ఎదిగిందని అన్నారు. పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతో మెరుగుపడిందని తెలిపారు. అన్ని రంగాలలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రపంచ దేశాలు సైతం భారత దేశంవైపు ఎదురు చూస్తున్నా యన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ఖ్యాతిని పెంచిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని పేర్కొన్నారు.
ఒకప్పుడు వీసా కూడ ఇవ్వని అమేరికా లాంటి దేశాలు ప్రస్తుతం ప్రధాని మోడీకి రెడ్ కార్పేట్‌తో స్వాగతిస్తున్నాయని అన్నారు. ప్రధాని మోడీ అమెరికా పర్యటనలో కీలక విషయాలపై అడ్వాన్స్‌డు టెక్నాలజీ ఒప్పందం జరుగుతుందని తెలిపారు. దేశ ప్రజలకు ప్రధాని నరేంద్రమోడీ సుస్థిర పాలన అందిస్తుంటే.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అవినీతి పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలనునిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో మూడోసారి కూడా ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనను అంతమోందించాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, మహిళా మోర్చా జిల్లా అద్యక్షురాలు సాహు శ్రీలత, నందకుమార్, నరేష్ మహారాజ్, రజనికాంత్, సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 65 యేళ్లు పైబడిన వారికి కర్ణాటకలో నేరుగా ఆలయప్రవేశం

**బెంగళూరు, జూన్ 22:** మహిళలక శక్తి హామీ కింద ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు కల్పించిన ప్రభుత్వం తాజాగా మరో నిర్ణయాన్ని ప్రకటించింది. రాష్ట్ర రవాణా, దేవాదాయ శాఖ మంత్రి రామలింగారెడ్డి మాట్లాడుతూ 65 యేళ్లపైబడినవారికి క్యూలో నిలుచోనవసరం లేకుండా ఆలయాల్లో నేరుగా దైవదర్శనం కల్పిస్తామన్నారు. అఖిలకర్ణాటక హిందూ ఆలయాల అర్చకులు, ఆగమ పండితులు సమాఖ్య విజ్ఞప్తిమేరకు ఈనిర్ణయం తీసుకున్నామన్నారు. 65 ఏళ్లు పైబడిన స్త్రీపురుషులకు ఆలయాల్లో నేరుగా దర్శనం కల్పిస్తామన్నారు. క్యూలోనిలుచని వారు దర్శనంచేసుకోవడం సమస్య అవుతోందని, పైగా పలు ఆరోగ్యసమస్యలు ఎదుర్కొనేవారు ఇబ్బంది పడకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు తాగునీరు,శౌచాలయాలు కల్పిస్తామన్నారు. ఆలయ ప్రాంగణాల్లో మొబైల్ వినియోగం నిషేధిస్తామన్నారు. ఏ గ్రూప్‌లో ఉండే 200కుపైగా ఆలయాల్లో ఈవెసులుబాటును వెంటనే అందుబాటులోకి తెస్తున్నట్లు రామలింగారెడ్డి చెప్పారు.

## భువనగిరి ఎమ్మెల్యే పైళ్లపై ముగిసిన ఐటి దాడులు

### రెండుగంటల సేపు విచారణ.. సమాచార సేకరణ



**భువనగిరి, ప్రభాతవార్త :** యాదాద్రి జిల్లా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి విచారణ ముగిసింది. గురువారం బషీర్బాగులోని ఇన్‌కం టాక్స్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఇటీవల ఎమ్మెల్యే ఇంట్లో, వ్యాపార సంస్థలపై కార్యాలయాలపై జరిగిన సోదాల సందర్భంగా స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్ల పంచనామా కాపీలను ఐటీ అధికారులు ఎమ్మెల్యేకు అందజేశారు. అనుమానాస్పద లావాదేవీలపై అధికారులు పైళ్ల శేఖర్‌రెడ్డిని రెండు గంటల సేపు విచారించి సమాచారం సేకరించినట్లు తెలిసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నివాసాల్లో ఐటీ అధికారులు మూడు రోజుల పాటు సోదాలు జరిపిన విషయం తెలిసిందే. ఈ సోదాల సందర్భంగా వారి ఇండ్ల నుండి కార్యాలయాల నుండి పలు లావాదేవీలకు సంబంధించి డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# ఘనంగా గోల్కొండ బోనాలు

## జగదాంబిక అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు మహమూద్‌అలీ, తలసాని, ఇంద్రకరణ్‌రెడ్డి

### నగరంలో జరిగే బోనాల ఉత్సవాలకు రూ.15 కోట్లు

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జూన్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే రాష్ట్ర పండుగగా బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతు న్నాయని మంత్రులు మహమూద్ అలీ, అల్లోల ఇంద్రకరన్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బోనాల ఉత్సవాలను కూడా వైభవంగా నిర్వహించుకోలేని పరిస్థితి నెలకొని ఉండేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రజలు ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. గోల్కొండ శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాల ఉత్సవాలు గురువారం ప్రారంభం కావడంతో మంత్రులు మహమూద్ అలీ, ఇంద్రకరన్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా బంగారు బోనంకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బోనంను జోగిని శాలకు ఎత్తారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు.
హైదరాబాద్ నడిబొడ్డున గోల్కొండ ప్రాంతం నుంచి బోనాల జాతర ప్రారంభమై, జులై 9,10వ తేదీలలో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో, 17,18 తేదీలలో ఉమ్మడి దేవాలయాల ఆధ్వర్యంలో ఓల్డ్ సిటిలో నగరమంతా బోనాల జాతర జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రాంతంలో జరిగే బోనాల ఉత్సవాల విశిష్టతను ప్రపంచ వ్యాప్తంగా నేడు చెప్పుకోవడం జరుగుతుందన్నారు. దేశానికి రాజధానైనటువంటి ఢిల్లీలో బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఈనెల 21న ఘనంగా నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గోల్కొండ బోనాల జాతర వందల మంది భక్తుల నడుమ జరిగితే నేడు లక్షల మంది భక్తుల నడుమ జరుగుతుందన్నారు. అక్కా, చెళ్ళెల్లు, అన్నా దమ్ములు, బంధువుల నడుమ జరుపుకునే ఈ బోనాల జాతర ప్రతి ఏడు మాదిరిగానే ఈ ఏడాది కూడా కులమతాలకు అతీతంగా, సోదారాభావంతో జరుపుకోని సంతోషంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిటీ పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్, బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్, బిజెపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఠాకూర్ అమర్‌సింగ్, దేవాదాయశాఖ అధికారులు, వివిద పార్టీల నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సందడిగా సాగిన 'ఇంటింటికి బిజెపి'

- అనుకున్న లక్ష్యాలను అధిగమించామంటున్న నేతలు
- కార్యక్రమానికి ఈటల, రాజగోపాల్‌రెడ్డి దూరం

**హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాల పాలనను పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో బిజెపి నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమం అనుకున్న లక్ష్యాలను చేరుకున్నామని బిజెపి నేతలు ప్రకటించారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా చేపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమం తాము అనుకున్న దానికంటే ఎక్కువనే లక్ష్యాలను చేరుకున్నట్లు పేర్కొన్నారు. ఒక్కోక్కరు సగటున వందకుపైగా కుటుంబాలను తమ నేతలు కలిసారన్నారు. కరీంనగర్‌లోని సొంత వార్డులో 122 కుటుంబాలను రెండు వందలకుపైగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ కలిసారు. ఈ సందర్భంగా స్వయంగా స్టిక్కర్లను అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజే 35లక్షలకుపైగా కుటుంబాలతో నేతలు కలిసారని, ఈనెలాఖరు వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ముషీరబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బూత్‌నెంబరు 131,132,,133లో రాజ్యసభ సభ్యులు, బిజెపి పార్లమెంటు బోర్డు సభ్యులు డా.లక్ష్మణ్‌కు విస్తృతంగా పర్యటన చేయనున్నారు. అదేవిధంగా హయత్‌నగర్ డివిజన్‌లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేశారు.



### సీనియర్లు దూరం

ఇంటింటికి బిజెపి కార్యక్రమానికి పార్టీ సీనియర్లు దూరంగా ఉన్నారు. పార్టీ కీలక నేతలైన ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొనలేదు, ప్రధానమంత్రి నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనకపోవడంపై పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది. అధిష్టానం వైఖరిపట్ల ఆగ్రహంతో ఉన్న ఈ ఇద్దరు నేతలు గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాల్లో అంటీముట్టనట్లుగా వ్యవహారిస్తున్నారు. ఈటలకు ప్రచార కమిటీ చైర్మన్ పదవి అంటూ జోరుగా ప్రచారం జరగడంపై కీలక నేతలు అసంతృప్తిం వ్యక్తం చేశారు. ఈటలకు వ్యతిరేకంగా సమావేశమైన అసలు పార్టీలో ఆ పదవే ఉండదని, జాతీయ నాయకత్వం రాష్ట్ర నేతలతో చర్చించాకే ప్రకటిస్తుందని, తప్పితే లీక్‌లు ఇవ్వోద్దని స్పష్టం చేసింది. అప్పటి నుంచి ఈటల రాజేందర్ దూరంగా ఉంటున్నారు.

## అత్యంత నివాసయోగ్యమైన నగరంగా వియెన్నా

### జాబితాలో చోటు సాధించని హైదరాబాద్

**న్యూఢిల్లీ, జూన్ 22:** ప్రపంచం లోనే అత్యంత నివాసయోగ్యమైన నగ రాల జాబితాను సర్వే సంస్థలు ప్రకటిం చాయి. అత్యంత నివాస యోగ్య మైన నగరంగా వియె న్నాను ఎంపిక చేసారు.



తర్వాత స్థానాల్లో కోపెన్ హ్యాగన్, మెల్‌బోర్న్‌నగరాలు వరుసగా రెండు,మూడుస్థానాల్లో ఉన్నాయి. 141వ స్థానంలో భారత్‌లోని ముంబయి, ఢిల్లీ నగరాలున్నాయి. ది ఎకనామిస్ట్‌కు చెందిన ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్‌యూనిట్ ఈజాబితాను విడుదలచేసింది. మొత్తం 173 దేశాల్లో హెల్త్‌కేర్, విద్య, మౌలిక సదుపాయాలు, పర్యావరణం తదితర ఎన్నో అంశాలను పరిగణనలోనికి తీసుకుని ఎంపికచేసారు. స్విట్జర్లాండ్‌కు చెందిన జ్యూరిజ్, జెనీవా నగరాలతోపాటు కెనడాలోని కల్గరీ, వాంకోవర్, టొరంటో నగరాలు కూడా టాప్ పది నగరల్లో ఉన్నాయి. ఇక భారత్‌పరంగాచూస్తే బెంగళూరు, అహ్మదాబాద్, చెన్నై ఢిల్లీ, ముంబయి నగరాలున్నాయి. ఢిల్లీముంబయిలు 141, చెన్నై 144వస్థానం, అహ్మదాబాద్ బెంగళూరుసిటీలు 147,148 స్థానాల్లో ఉన్నాయి. ఈ జాబితాలో గ్లోబల్‌సిటీగా పేర్కొంటున్న హైదరాబాద్ లేకపోవడం గమనార్హం.

# అనుమతులు లేని ప్రైవేటు వర్సిటీలకు సర్కార్ నోటీసులు

- అడ్మిషన్లు ఎలా తీసుకున్నారు?
- ప్రైవేటు వర్సిటీల బిల్లును మళ్లీ గవర్నర్‌కు పంపిన సర్కార్?

**హైదరాబాద్,జూన్ 22,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనుమతులు లేని ప్రైవేటు యూనివర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. అనుమతులు లేకుండా అడ్మిషన్లను ఎలా తీసుకున్నారు.. క్లాసులను ఎలా నిర్వహించారని నోటీసుల్లో ప్రశ్నించారు. ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతి ఇవ్వాలని పేర్కొంటూ సదరు సంస్థలు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వాటికి అనుమతులు ఇవ్వక ముందే అడ్మిషన్లు చేపట్టారు. ఏడాది పాటు క్లాసులను సైతం నిర్వహించారు. క్లాసులు ముగిసిన తరువాత ఏడాది పూర్తయిన సందర్భంగా విద్యార్థులకు వార్షిక పరీక్షలను నిర్వహించడానికి షెడ్యూల్‌ను సైతం ప్రైవేటు యూనివర్సిటీలు జారీ చేశాయి.
ఈ నేపథ్యంలో విద్యార్థి సంఘాలు, అధ్యాపక సంఘాలు తీవ్ర నిరసన తెలపడంతోపాటు ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోవడంతో ప్రైవేటు యూనివర్సిటీలు వార్షిక పరీక్షలను రద్దు చేశాయి. ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయా యూనివర్సిటీలకు నోటీసులు జారీ చేసింది. వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదంటూ నోటీసుల్లో పేర్కొన్నట్టు తెలుస్తోంది.
ప్రైవేటు యూనివర్సిటీలకు సంబంధించిన బిల్లును గవర్నర్ తిరస్కరించి వెనక్కి పంపించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కోరిన వాటికి వివరణ ఇస్తూ మరోసారి ప్రైవేటు యూనివర్సిటీల బిల్లును గవర్నర్‌కు పంపించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. అయితే ఈసారి గవర్నర్ ప్రైవేటు యూనివర్సిటీల బిల్లును ఆమోదిస్తారా? లేదా? అనేది వేచి చూడాలి.

## టెన్త్ సోషల్‌స్టడీస్ కవర్‌పేజీపై రాజ్యాంగపీఠిక తప్పుగా ప్రచురణ.. విచారణ జరిపించాలి

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ 10వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకం కవర్ పేజీపై రాజ్యాంగ పీఠికను తప్పుగా ప్రచురించిన విషయంపై విచారణ జరిపించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ ఈ విద్యా సంవత్సరం రాష్ట్ర విద్యా పరిశోధక మరియు శిక్షణా మండలి(ఎస్‌సీఈఆర్‌టీ) ప్రచురించిన 10వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకం తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంకు సంబంధించిన కవర్ పేజీపై ముద్రించిన రాజ్యాంగ పీఠికలో సోషలిస్టు, సెక్యులర్ అనే పదాలు తొలగించబడినవని, 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1976 డిసెంబర్ 18న ఆ రెండు పదాలు రాజ్యాంగ పీఠికలో చేర్చబడ్డాయని టీఎస్ యూటీఎఫ్ నేతలు గుర్తు చేస్తూ.. అలాగే 8, 10 తరగతులకు చెందిన సాంఘిక శాస్త్రం లోపలి పేజీల్లో ఆ రెండు పదాలతో కూడిన ప్రస్తుతం అమలులో ఉన్న రాజ్యాంగ పీఠిక ముద్రించబడి ఉన్నదని విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణకు ఇచ్చిన వినతిపత్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి గుర్తు చేశారు. భారతదేశంలో లౌకిక తత్వానికి ప్రమాదం ఏర్పడిందని విశ్వవ్యాప్తంగా చర్చ జరుగుతునన ప్రస్తుత సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్తవం ముద్రించిన జాతీయ పాఠ్య గ్రంథాలపై అమలులో ఉన్న రాజ్యాంగ పీఠికను కాకుండా కొందరు కోరుకుంటున్న విధంగా పాత రాజ్యాంగ పీఠికను ప్రచురించటం అనేక అనుమానాలకు ఆస్కారం ఇస్తుందన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగినా లేక ఏమరుపాటుగా జరిగినా పెద్ద తప్పిదమేనని లేఖలో పేర్కొన్నారు.

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
### ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్

పాఠ్యపుస్తకం కవర్ పేజీపై రాజ్యాంగ పీఠికను తప్పుగా ప్రచురించిన విషయమై విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.
10వ తరగతి సాంఘిక శాస్త్రం కవర్ పేజీపై రాజ్యాంగ పీఠికను తప్పుగా ప్రచురించడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని టీపీటీఎఫ్ అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ విమర్శించారు. తప్పుకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భట్టి విక్రమార్కను పరామర్శించిన పొంగులేటి

**కేతేపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:** పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అస్వస్థకు గురి కావడంతో తాత్కాలిక విరామాన్ని ప్రకటించారు. ఇవాళ భట్టితో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాదయాత్ర శిబిరంలో భేటి అయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ఆరోగ్య పరిస్థితిని పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. భట్టి విక్రమార్క అస్వస్థ నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భేటిలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్‌లో జరుగుతున్న రాజకీయ సమీకరణాలపై ఇద్దరి మధ్య ఏకాతంగా చర్చలు సాగినట్లు తెలుస్తున్నది. ఖమ్మంలో జరగబోయే భట్టి పాదయాత్ర ముగింపు సభ పార్టీలో చేరికల అంశం పైన చర్చించినట్లు తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ మంత్రివర్యులు రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, ఎంపి హనుమంతరావు భట్టి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భట్టి, దామోదర్‌రెడ్డి, హనుమంతరావు, పొంగులేటిని కాంగ్రెస్ పార్టీలో సాధరంగా ఆహ్వానం పలికారు. 1150 కిలో మీటర్ల పాదయాత్ర జరిగినది. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పదవుల కొరకు కాదు అధికారం కొరకు కాదు కెసిఆర్‌ని బిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపించడం కొరకు నేను నాలుగు మెట్లు దిగుతాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు వేదాస్ వెంకయ్య, సింగిల్ విండో చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, ఎంపిపి పేరుమాల్ల శేఖర్, రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి,



బోలా మల్లయ్య, దైద రవీందర్, వేదాస్ శ్రీధర్ కుమార్, టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి యూసుఫ్ జానీ, గాజుల సుకన్య, జటంగి వెంకట నర్సయ్య, గుండా జలంధర్‌రెడ్డి, గుణగంటి రాజు, భయ్యా ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారత జట్టులో ఆడటమే నా లక్ష్యం

### ధోని సపోర్టు వల్లే బాగా బ్యాటింగ్ చేయగలిగాను

### చెన్నై సూపర్‌కింగ్స్ ఆటగాడు శివంధూబే

**హైదరాబాద్,జూన్ 22,ప్రభాతవార్త:** భారత జట్టుకు ఆడటమే తన ప్రధాన లక్ష్యమని ఐపిఎల్‌లో ధోని సపోర్టు చేయడం వల్లే తాను బ్యాటింగ్ బాగా చేయగలిగానని చెన్నై సూపర్‌కింగ్స్‌ఆటగాడు శివం ధూబే అన్నారు. ఈ మేరకు గురువారం పరిమ్యాచ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన సమావేశానికి హాజరై విలేకరుల అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈసందర్భంగా ఇటీవల ఐపిఎల్‌లో తన ప్రదర్శన, భవిష్యత్ ప్రయత్నాలను గురించి మాట్లాడారు. ఈసందర్భంగా దూబే మాట్లాడుతూ తన బ్యాటింగ్ మెరుగుపరుచుకోవడానికి సిఎస్‌కే మేనేజ్‌మెంట్ బాగా సపోర్టు చేసిందన్నారు. ఐపిఎల్‌లో చివరి బంతివరకు పోరాడాలని అనుకున్నానని ఒకానొక సందర్భంలో ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోతామేమోనని అభిమానులు అనుకున్నారని కానీ మామీద మేం చాలానమ్మకం పెట్టుకున్నామన్నారు. ఈసందర్భంగా అంబటి రాయుడు గురించి విలేకరుల అడగగా అంబటిరాయుడు గ్రౌండ్‌లో చాలా సీరియస్‌గా ఉంటాడని..రాయుడి స్థానాన్ని భర్తీ చేసేందుకు తెలుగు ఆటగాళ్లు చాలామంది తయారవుతున్నారని తెలిపారు.తమ జట్టులో ప్రాంక్ స్టార్ ఛాహల్ అని అందరితో సరదాగా ఉంటాడని పేర్కొన్నారు. కాగా ధూబే తన ఐపిఎల్ కేరీర్‌లో ముఖ్యంగా తన బ్యాట్‌తో అత్తుత్తమ ప్రదర్శన ఇచ్చాడు. 159 కంటే ఎక్కువ స్ట్రైకరేట్‌తో ఈసీజన్‌జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించాడు.

## 141 మంది ఇన్‌స్పెక్టర్లకు డిఎస్పీలుగా పదోన్నతి

### ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 22:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖలో పదోన్నతుల జాతర కొనసాగుతున్నది. రాష్ట్రంలో పనిచేస్తున్న 141 మంది ఇన్‌స్పెక్టర్లకు డిఎస్పీలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ రేంజ్‌కు చెందిన 1996 బ్యాచ్, వరంగల్ రేంజ్‌కు చెందిన 1996 బ్యాచ్‌తో పాటు హైదరాబాద్ సిటీ నుంచి 1998 బ్యాచ్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్లకు డిప్యూటీ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతి కల్పించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ పదోన్నతి పొందిన 141 మంది అధికారులకు ట్విట్టర్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీకి డిజిపి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఐ నుంచి సిఐ,డిఎస్పీ నుంచి అడిషనల్ ఎస్పీ,అడిషనల్ నుంచి ఎస్పీ ప్రమోషన్లు వచ్చాయి. ఇదే క్రమంలో నేడు సిఐ నుంచి డిఎస్పీ ప్రమోషన్లు వచ్చాయి.

## టూరిజం కార్పొరేషన్‌లోని కాంట్రాక్ట్ ఉద్యోగుల వయోపరిమితి 61కి పెంచాలి

### ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కూనంనేని లేఖ

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు వయోపరిమితిని పర్మినెంట్ ఉద్యోగుల మాదిరిగా 61 సంవత్సరాలకు పెంచాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. తెలంగాణ టూరిజం కార్పొరేషన్‌లో గత 25 సంవత్సరాలుగా చాలీ చాలని వేతనాలతో కాంట్రాక్ట్ ఉద్యోగులు పనిచేస్తున్నారని.. వారి సర్వీసును క్రమబద్ధీకరించలేదని.. పేర్కొంటూ వారి సర్వీసు వయో పరిమితిని 61 సంవత్సరాలకు పెంచాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కూనంనేని గురువారం లేఖ రాశారు. రిటైర్‌మెంట్‌కు దగ్గరలో ఉన్నారు కాబట్టి వారి పదవీ విరమణ వయస్సును రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా 61 సంవత్సరాలకు పెంచి కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని కూనంనేని సాంబశివరావు లేఖలో కోరారు.

## అందరికీ శుభాలు కలగాలి

### సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్

**తిరుమల, జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ వి.రామసుబ్రమ ణియన్ కుటుంబంతో కలసి గురువారం ఉదయం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకు న్నారు. ఉదయం ఆలయంవద్దకు విచ్చేసిన న్యాయ మూర్తికి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.
తొలుత ధ్వజస్తంభం మొక్కిన అనం తరం మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సులం దుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వ చనంచేశారు.
టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ రామసుబ్రమణియన్ కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈయన వెంట ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన డిప్యూటీ ఇఒ పి.హారీంద్రనాథ్,ఓఎస్‌డి రామకృష్ణ ఉన్నారు.

# పరీక్షల నిర్వహణలో కీలకమైన అంశాలను ఎందుకు విస్మరించారు?

## టిఎస్‌పిఎస్సీని ప్రశ్నించిన హైకోర్టు.. విచారణ 3 వారాలకు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 22:** గ్రూప్1 ప్రిలిమ్స్ రద్దు చేయాలన్న పిటీషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. అభ్యర్థుల బయోమెట్రిక్ సేకరించకపోవడం,ఓఎంఆర్ షీటుపై హాల్‌టికెట్,ఫోటో లేకపోవడం అనుమానస్పదంగా ఉందని పిటీషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. ఓఎంఆర్ షీటుపై హాల్‌టికెట్ నంబర్,ఫోటో ఎందుకు లేవని,అభ్యర్థుల బయోమెట్రిక్ ఎందుకు సేకరించలేదని టిఎస్‌పిఎస్సీని హైకోర్టు ప్రశ్నించింది. అక్టోబరులో చేసినవన్నీ రెండోసారి ఎందుకు చేయలేదు. పరీక్షల్లో అక్రమాలను నిరోధించడంలో కీలకమైన అంశాలను ఎందుకు విస్మరించారని ధర్మాసనం అడిగింది. పరీక్షల ఏర్పాట్లు ఎలా చేయాలన్నది టిఎస్‌పీఎస్సీ విచక్షన అధికారమని కమిషన్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. గ్రూప్-ప్రిలిమ్స్ ఏర్పాట్లపై అభ్యర్థులెవరూ అభ్యంతరం చెప్పలేదన్నారు. బయోమెట్రిక్,ఓఎంఆర్‌పై ఫోటోకు సుమారు రూ.1.50 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. ఆధార్ వంటి గుర్తింపు కార్డు ద్వారా ఇన్విజిటేటర్లు అభ్యర్థులను ధృవీకరించారని కోర్టు దృష్టికి తెచ్చారు. పరీక్ష నిర్వహణ విషయంలో ఖర్చులు ముఖ్యం కాదని,పరీక్ష పారదర్శకంగా జరిగేందుకు తగిన ఏర్పాట్లు చేయడం టిఎస్‌పీఎస్సీ బాధ్యత అని ఈ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.
పరీక్ష నిర్వహణ కోసం అభ్యర్థుల నుంచి ఫీజు తీసుకున్నారు కదా? అని ప్రశ్నించింది. వీటన్నింటిపై 3 వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని టిఎస్‌పిఎస్సీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

వార్త

రాజకీయంగా రూపొందించే పథకాలు చాలావరకు హాస్యాస్పదమైనవే.

–శామ్యూల్ జాన్సన్

# 'విద్యా' పాపంలో ఎవరిపాలెంత?

'చెట్టుకు మడికట్టి ఉందికదా! చెట్టు ఎలా ఎక్కుతారు? కాయలు ఎటుపోతాయి? అన్నట్లుగా ఉంది విద్యారంగం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. చట్టాలు చేశాం, నిబంధనలు విధించాం, అధికారులను నియమించాం ఇక అక్రమాలకు అవకతవకలకు ఆస్కారమే లేదనుకొంటే ఎలా? ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి, గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఈ ప్రైవేట్ వ్యాపారానికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని చెప్పక తప్పదు. తెలుగు రాష్ట్రాల్లో వేలాది ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపు లేకుండా నడుస్తున్నాయని, పిల్లల భవిష్యత్‌తో ఆటలాడుకుంటున్నాయని ఎన్నోసార్లు ఫిర్యాదులు అందినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎలాంటి అనుమతి, గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్చవద్దని పత్రికాప్రకటనలు ఇచ్చాం కదా, ఇంకెవరూ మోసపోరనుకుంటూ చేతులు ముడుచుకొని కూర్చోడం అత్యంత దురదృష్టకరం. ప్రైవేట్ విద్యావ్యాపారం విషయంలో అధికారులు ఎంత ఉదాసీనంగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారో జరిగిన, జరుగుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఎంతోకాలంగా ప్రభుత్వ గుర్తింపు లేకుండా కనీస వసతులు కల్పించకుండా ఎన్నో పాఠశాలలు తెలుగు రాష్ట్రాల్లో నిరాటంకంగా నడుస్తుండడం దక్షిణలతోనో, పైరవీలు, ఒత్తిళ్లతోనో అధికారగణం కళ్లుమూసుకుంటుందనే ఆరోపణలను కొట్టివేయలేం. కొత్త విద్యాసంవత్సరం ఆరంభమైంది. కనీసం ఈ యేడాది అయినా అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ప్రభుత్వాలు ఈ విషయంలో శ్రద్ధతీసుకొని గుర్తింపు, అనుమతి లేని పాఠశాలల్లో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని పాఠశాలలకు ఐదోతరగతి వరకు అనుమతి ఉన్నా ఎనిమిది, పది తరగతుల వరకు బోధన చేస్తున్నారు. సమగ్రంగా రెండు రాష్ట్రాల్లో తనిఖీ చేయించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యా బోధన ప్రామాణికాలకు ఆధారంగా, వాటికి గుర్తింపు ఇవ్వడమో, లేక వాటిని మూసివేయించడమో చేయాలి. అసలు ఈ గుర్తింపులేని పాఠశాలలు ఎవరికీ తెలియకుండా రహస్యంగా ఏమీ నడవడంలేదు. వాటి యాజమాన్యాలు పెద్ద పెద్ద బోర్డులు, కరపత్రాలు, ప్రకటనలతో పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నాయి. ఇదంతా విద్యాశాఖ అధికారులకు తెలియకుండా జరుగుతుందని అనుకోలేం. ఇలా అక్రమంగా నడిచే పాఠశాలలు తనిఖీలకు వివిధ స్థాయిల్లో ఎందరో అధికారులు ఉన్నారు. ఈ పాఠశాలలు అధికార యంత్రాంగం వెళ్లలేనంత దూరంలో మారుమూల గ్రామాల్లో లేవు. నగరాలు, పట్టణాల్లో, చివరకు గ్రామాలకు సైతం విస్తరించి పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అంతెందుకు మంత్రులు, ముఖ్యమంత్రితోపాటు ఉన్నతాధికారులు అందరూ ఉండే హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో వెయ్యికిపైగా గుర్తింపు లేని పాఠశాలలు ఉన్నట్లు చెప్తున్నారు. ఈ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు లక్షలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యాసంవత్సరం ఆరంభమైన రెండు, మూడు నెలల తర్వాత గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చదివించవద్దని ప్రకటనలు ఇస్తున్నారు. కానీ ఈ ప్రకటనలు విద్యార్థుల తల్లిదండ్రులను గందరగోళంలో పడేస్తున్నాయి. ఆ పిల్లల భవిష్యత్ ఏంకావాలి? ఆ పాఠశాలలు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ ఇచ్చినా అవి చెల్లవు. ఆ పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఏం చేయాలి? విద్యాసంవత్సరం ఆరంభమైన రెండు, మూడు నెలల తర్వాత అలాంటి ప్రకటనలు ఇవ్వడంలోని ఆంతర్యమేమిటి? పోనీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించుదామనుకుంటే వాటి పరిస్థితి ఎలా ఉందో వేరే చెప్పక్కర్లేదు. మధ్యాహ్న భోజనం పెడతాం, ఉచితంగా పుస్తకాలు ఇస్తాం, ఫీజులు అక్కర్లేదంటూ ఎన్నో ఆశలు చూపినా పేదలు సైతం ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. రోజు కూలి చేసేవారు సైతం అప్పోసప్పో చేసి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లోనే చేరుస్తున్నారే తప్ప సర్కారు బడులవైపు పోవడం లేదు. ఏ అవకాశం లేనివారు మరో దారిలేని వారు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేరుస్తున్నారు. దీనికితగ్గట్టు ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు లాంటివి లేవు. ఎన్నో పాఠశాలలకు ప్రహరీగోడలు లేవు. క్రీడామైదానాల సంగతి చెప్పక్కర్లేదు. కనీస వసతులు లేని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపులు రద్దు చేస్తామని ప్రకటనలు ఇచ్చే ప్రభుత్వ పెద్దలు, ప్రభుత్వరంగంలో నడుస్తున్న పాఠశాలల్లో నిబంధనలు పాటించకుండా ఇతరులు పాటించాల్సిందేనని ఆదేశించే నైతిక హక్కు ఎలా ఉంటుంది? అలాని ప్రభుత్వరంగంలో విద్యావిభాగానికి నిధులు వెచ్చించడం లేదని చెప్పడం లేదు. యేటా వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు. వీటికితోడు కేంద్రప్రభుత్వం మరెన్నో నిధులు సమకూరుస్తున్నది. అందరికి విద్య అన్నది జాతీయ లక్ష్యం. ఇందుకోసం సర్వశిక్ష అభియాన్ లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టారు. పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. మొత్తం మీద ప్రభుత్వరంగంలో నాణ్యమైన విద్య రోజురోజుకు పేదలకు దూరమైపోతున్నది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే సరస్వతీ కటాక్షం లభిస్తున్నది. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా పరిస్థితుల్లో మార్పురాకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. మంచి అయినా, చెడు అయినా దాన్ని చేసినవారు, చేయించినవారు, ప్రోత్సహించినవారు చేస్తుంటే చూస్తూ మౌనంగా ఉన్నవారు అందరూ భాగస్వాములే. మంచిపని అయితే పుణ్యాన్ని, చెడ్డపని అయితే పాపాన్ని అంతాకలిసి పంచుకోవాల్సిందే.

ఒక జాతిని అది ఉన్న స్థితి నుంచి, అది ఉండవలసిన స్థితికి మార్చేందుకు పోరాడేవారే నిజమైన రాజనీతిజ్ఞులు.



డబ్ల్యు.ఆర్. ఆల్గర్

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

## ప్రజావాక్కు



### ముద్రగడ రాజకీయాల్లో ఉన్నారా?

ముద్రగడ పద్మనాభం గారు జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను తప్పుపడుతూ బహిరంగ లేఖ రాయడం సబబు కాదు. రాజకీయాల్లో దూషణలపర్వం ఎప్పటినుంచో కొనసాగుతున్న వైనం ముద్రగడగారికి తెలియదా? వైకాపా నేతలు పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు నిత్యం చేస్తున్నారు. వాటిపై ముద్రగడఏనాడైనా స్పందించారా? కాపులకోసం పోరాడుతున్నానని చెప్పిన ముద్రగడ గత నాలుగు సంవత్సరాలుగా కాపుల సమస్యలపై ఏనాడైనా స్పందించారా? కాపుల రిజర్వేషన్స్‌పై ఎందుకు మౌనంగా ఉంటున్నారు? మీ రహస్య ఎజెండా ఏమిటి? మీ రాజకీయాలకు కాపు కులాన్ని వాడుకోవడం దుర్మార్గం కాదా? ముద్రగడ అతితెలివిమాని తనవైఖరిని సమీక్షించుకోవాలి. అంత నిఖార్సయిన పెద్ద మనిషి అయితే సొంతంగా పార్టీ పెట్టి విమర్శలకు దిగాలి. సంకుచిత చౌకబారు ఆలోచనలతో ఉన్న గౌరవం పోగొట్టుకుంటున్న వైనం ముద్రగడ గుర్తెరగాలి. కుల రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజలు నేతల ముసుగు రాజకీయాలను గమనిస్తున్నారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### యువతకు ఉపాధి కల్పించండి!

ఏ రాజకీయ పార్టీ అయినా హామీలు ఇచ్చేముందు దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, అన్ని కోణాల్లో ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవాలి. ఇచ్చే హామీలు ఆచరణ యోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులున్నాయా? ప్రత్యామ్నాయమార్గాలుఏమిటి? తదితర అంశాలను నిపుణులతో చర్చించి హామీలివ్వాలి. అంతేకాని తమ స్వార్థం కోసం ఉచితపథకాలు ప్రకటించి దేశాన్నిఅప్పుల ఊబిలోకి నెట్టేయ్యడం భావ్యంకాదు. ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వస్తే, ఆతరువాత దేశ ఆర్థిక పరిస్థితి, దేశ భవిష్యత్తును కాపాడేదెవరు? నేతలందరూ బాగా ఆలోచించి యువతకు ఉపాధి కల్పించడంలో శ్రద్ధ చూపాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. ఉపాధికోసంప్రజలు గతంలో ఎన్నడూలేనివిధంగా ఇతర రాష్ట్రాలకుతరలి వెళుతున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

-ఎన్.రఘురామ్, హైదరాబాద్

### మీకు చిత్తశుద్ధి లేదు!

అమరావతే రాజధాని అని రాష్ట్ర, కేంద్ర బిజెపి నేతలు చిలక పలుకులు పలుకుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఒక క్రమ పద్ధతిలో అమరావతిని విధ్వంసం చేస్తుంటే వినోదం చూస్తున్నారు? రాష్ట్ర పాలకులు కేంద్రానికి చెప్పే నిర్ణయం చేశాం అంటున్నారు. గత ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామ్య పార్టీగా అధికారం పంచుకున్నారు. అమరావతి బృహత్తర ప్రణాళికకు అప్పటి కేబినెట్ ఆమోదంతెలిపింది. ఆ బృహత్తర ప్రణాళిక అమలు చేయించవలసిన బాధ్యత కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిదికాదా? కేంద్రప్రభుత్వ కార్యాలయాలకు సంస్థలకు అమరావతిలో భూములు కేటాయించినా నిర్మాణాలు ఎందుకు చేపట్టలేదు. ఈ దుస్థితికి అమరావతి రాజధానిగా భూమిపూజ చేసిన ప్రధాని సిగ్గుపడాలి. మీ దొంగ నాటకాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. మీకు ఇక్కడ ఒక్క శాతం ఓట్లు కూడా రాని పరిస్థితి ఉంది. ఇదే నిజం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మంటల్లో మణిపూర్

మణిపూర్‌లో నిత్యావసరాలధరలు ఆకాశాన్ని అంటడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. దేశమంతటా ఉన్న ఎండలకు తోడు, అక్కడ అల్లర్ల వల్ల ప్రజలు వీధుల్లోకి రాలేక, ఇళ్లల్లో ఉండలేక మాడిపోతున్నారు. నిత్యావసరాల ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, కూరగాయలు, మాంసం, చేపల ధరలు ఆకాశానంటుతున్నాయి. జరుగుతున్న ఘటనలు చూస్తుంటే అసలు మణిపూర్‌లో ప్రజాప్రభుత్వం ఉందా అన్న ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. ఆందోళనకారులను చర్చలకు పిలిచి సముదాయించే ప్రయత్నం జరగడం లేదు. కుకీలకు సాయంగా నాగా తీవ్రవాదులు కూడా ఆందోళనల్లో పాల్గొంటున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే ఈ పరిస్థితులు అదుపులోకి వస్తాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### సంక్షేమ హాస్టల్లో సీట్లు

తెలంగాణరాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీబిసి వికలాంగులసంక్షేమ హాస్టల్లో కొన్ని హాస్టల్లో సీట్లు చాలా మిగిలి ఉంటున్నాయి. విద్యార్థులు హాస్టల్లో చేరడంలేదు. వాటిని మినీ గురుకులాలుగా తీర్చిదిద్దాలి. హాస్టల్లో విద్యార్థులు ఉండడానికి తగిన సౌకర్యాలు మెరుగుపరచాలి. మేను ప్రకారం ప్రతిరోజు వంటలు వడ్డించాలి. ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ట్యూటర్‌ల చేత ట్యూషన్ చెప్పించాలి. పాఠశాలలకు దూర ప్రాంతాల నుండి వచ్చిపోయే విద్యార్థులకు హాస్టల్లో తప్పనిసరిగా వసతి కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అడవి బిడ్డలకు దక్కని న్యాయం!

**పోడుపట్టాల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించాలి. పోడు సేద్యం చేసుకొంటున్న రైతులను ఇబ్బందులు పెట్టకుండా ఫారెస్టు వారికి ఖచ్చితమైన ఆదేశాలివ్వాలి. పట్టాలతో నిమిత్తం లేకుండా సేద్యంలో ఉన్న పోడు రైతులందరికీ రైతుబంధు, బ్యాంకురుణాలు, పంట నష్టపరిహారం లాంటి సదుపాయాలను వర్తింపచేయాలి. ఇష్టానుసారంగా కొద్ది మందికి పట్టాలిచ్చి మెజారిటీ పోడు రైతులకు అన్యాయం చేయడాన్ని అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలి.**



గౌని ఐలయ్య

అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005 నాటికి పోడు సేద్యం చేస్తున్న రైతులందరికీ పట్టా హక్కులు కల్పించాల్సి ఉండగా కొద్ది మందికి మాత్రమే తూతూ మంత్రంగా పట్టాలిచ్చి గత పాలకులు చేతులు దులుపుకొన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి పోడు రైతులకు జరిగిన అన్యాయాన్ని సరిచేస్తామని 2014 జూన్ 2 తెలంగాణ ఆవిర్భావం నాటికి పోడు సేద్యం చేసుకొంటున్న వారందరికీ పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఎన్నికల సందర్భంగా పోడు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే పోడు సమస్యను పరిష్కరిస్తామని ప్రకటనలు చేశారు. పోడు రైతులకిచ్చిన మాటను నిలబెట్టుకోకపోగా గత పాలకులను తలదన్నే విధంగా పోడు రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఫారెస్టువారిని ఉసిగొలిపి ఆదివాసీల పోడు భూములలో కందకాలు తవ్వటం, పంటబోర్లను, కరెంటు లైన్లను పీకేయడం, వారి పంటలను యంత్రాలతో ధ్వంసం చేయడం, వారిని బలవంతంగా భూముల నుండి వెళ్లగొట్టి ఆ భూములలో హరితహారం మొక్కలు పెట్టించడం లాంటి విధ్వంసకర చర్యలకు పాల్పడ్డారు. ఒకవైపు పట్టాలిస్తామంటూనే వేలాది ఎకరాల సాగు భూములను ఫారెస్టు వారు గుంజుకొన్నారు. జీవనాధారాన్ని కోల్పోయిన అనేకమంది ఆదివాసీ పోడు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. తెలంగాణలో ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో పోడు రైతుల పరిస్థితి జీవన్మరణ సమస్యగా మారింది. దీనిపై పోడు రైతులు, విప్లవ సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ఫలితంగా ఇరకాటంలో పడిన రాష్ట్ర ప్రభుత్వం 2021 నవంబర్ 8 నుండి పోడు రైతుల నుండి అప్లికేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం పెట్టిన నెల రోజుల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా 2845గ్రామాల నుండి 4లక్షల 14వేల 353 మందిపోడు రైతులు 12లక్షల 46వేల 846 ఎకరాల పోడు భూమిపై పట్టా హక్కుల కోసం అప్లికేషన్లు పెట్టుకొన్నారు. దరఖాస్తుల స్వీకరణ తర్వాత వాటిని మూలనపడేసి పోడురైతులపై దమనకాండను యధావిధిగా కొనసాగించారు. దీనిపై ఇప్పటిదాకా తేల్చకుండా పరిస్థితి తీవ్రరూపం దాల్చినప్పుడు చల్లబరచడానికి ఇదిగో ఇస్తాం, అదిగో ఇస్తాం అంటూ ముహూర్తాలు పెడుతూ సాగదీశారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా 11.50 లక్షల ఎకరాలకు పోడు పట్టాలిస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆ సందర్భంగా ఇకనుండి అడవి నరకబోమని లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని కూడా మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఎప్పుడెప్పుడు అమలులోకి వస్తుందా పోడు రైతులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తుండగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఇప్పుడు ఎన్నికల కోసం ప్రకటిస్తున్న తాయిలాలలో భాగంగా జూన్ 24 నుండి 30 వరకు పోడుపట్టాలు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఇప్పటిదాకా ఊరించి ఉసూరు మనిపించినట్లుగా అదికూడా ఒక లక్షా 55వేల393 మందికి నాలుగు లక్షల 93 ఎకరాల భూమికి మాత్రమే పట్టాలిస్తామని చెపుతున్నారు. దీనివలన అప్లికేషన్లు పెట్టుకొన్నవారిలో ఒకవంతు మందికి




పట్టాలు లభిస్తే రెండొంతుల మందికి పట్టాలు రాని పరిస్థితి ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతుల నుండి పట్టాల కోసం దరఖాస్తులు తీసుకొన్న తర్వాత కూడా పోడు రైతులపై ఫారెస్టు వారి దాడులు ఆగలేదు. దరఖాస్తులు పెట్టుకొన్న వారి భూములలో కూడా కందకాలు తవ్వి, పైర్ల విధ్వంసానికి పాల్పడ్డారు. ఇప్పుడు కొద్దిమందికి పట్టాలిచ్చిన తర్వాత మిగిలిన 8,46,000 ఎకరాల్లో సేద్యం చేసుకొంటున్న పోడు రైతుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారనున్నది. పట్టాల ప్రక్రియ నడుస్తున్నందున కొంత కాలం తర్వాత ఫారెస్టు అధికారులు ఇక నుండి వారిని భూముల దరిదాపులకు రానివ్వకుండా తరుముతారనటంలో సందేహం లేదు. పోడు జీవనాధారంగా బతుకుతున్న వీరికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికుంది. కానీ వీరిని ఏనాడు పట్టించుకొన్న పాపానపోలేదు. అప్పుడప్పుడు ఊరడింపు మాటలు తప్ప ఇప్పటిదాకా చేసిందేమీ లేదు. చెపుతున్న మాటలకు చేస్తున్న పనులకు పొంతన ఉండటం లేదు. అటవీ హక్కుల చట్టాన్ని పక్కన పెట్టిపోడు భూములపై పూటకో మాట మాట్లాడుతున్నారు. పట్టాలిచ్చినా అటవీభూములపై ఫలసాయం అనుభవించడం తప్ప వారికి ఎలాంటి హక్కులు ఉండబోవని, ఆ భూములపై ప్రభుత్వానికే అన్ని హక్కులుంటాయని మాట్లాడుతున్నారు. పట్టాలు పొందడానికి అటవీ హక్కుల చట్టం నిర్దేశించిన మార్గదర్శకాలను నిబంధనలను పక్కన పెట్టి ఫారెస్టు శాఖవారికి అధికారాలు కట్టబెట్టారు. అటవీహక్కుల గుర్తింపు చట్టంలో ఎక్కడా అవకాశం లేకపోయినా తమ పార్టీ ప్రజాప్రతినిధుల పట్టాల పంపిణీలో స్థానం కల్పించారు. దీని వలన పోడు పట్టాల ఎంపికలో రాజకీయ జోక్యానికి అవకాశం కలిగింది. గ్రామాలలో అధికార పార్టీ కార్యకర్తలు పోడు రైతులను భయపెట్టి లొంగదీసుకోవడం, ప్రలోభాలకు గురిచేయడంతోపాటు పట్టాలిప్పిస్తామని వారివద్ద చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. అటవీ హక్కుల చట్టం నిర్దేశించిన నిబంధనలను ప్రభుత్వం పాటించడం లేదు. చట్టంప్రకారం పట్టాలిస్తున్న వారి లిస్టును గ్రామసభ ముందు పెట్టడం, తిరస్కరించిన వారి క్లెయిమ్‌లను దరఖాస్తుదారులకు తెలియచేయడం లాంటివేమీ అధికారులు చేయడం లేదు. ప్రభుత్వ ఆదేశాల వల్లనే వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున పట్టాలు రాని వారిని ఊరడించడానికి ఇది మొదటి దఫా మాత్రమేనని మిగతా వాటికి కూడా తర్వాత పట్టాలిస్తామని నమ్మబలుకుతున్నారు. ఈ మాటల్లో ఎంతమాత్రం నిజాయితీ లేదు. అసలు గిరిజనులకు, ఆదివాసీలకున్న రాజ్యాంగ రక్షణలను, హక్కులను కూడా ఆయన గుర్తించ నిరాకరిస్తున్నారు. మొదటి నుండి పోడు రైతులు, కౌలు రైతుల ఎడల ప్రభుత్వపెద్దలు వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నారు. వారిని రైతులుగా గుర్తించడానికే ఆయన సిద్ధంగా లేరు. రాష్ట్రంలో పోడు వ్యవసాయం గణనీయమైన సంఖ్యలో సాగుతుందనేది వాస్తవం. పోడు పట్టాల కోసం దరఖాస్తులే దానికి నిదర్శనం. అది నిన్నమొన్న ప్రారంభమైనదికాదు. ఆదివాసీల జీవన విధానంలో అదొకభాగం. దానిని ప్రభుత్వం గుర్తించాలి. పోడు రైతులపై జాలి చూపి కొందరికి పట్టాలివ్వడం సమస్యకు పరిష్కారం చూపదు. పోడువ్యవసాయాన్ని గుర్తించి దానికి రక్షణ, చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉంది. జీవనాధారంగా పోడు వ్యవసాయం చేస్తున్న వారందరికీ పట్టా హక్కులు కల్పించాలి. కెసిఆర్ ప్రభుత్వం పోడు రైతుల పట్టాల విషయంలో పారదర్శకత పాటించాలి. పోడుపట్టాల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించాలి. పోడు సేద్యం చేసుకొంటున్న రైతులను ఇబ్బందులు పెట్టకుండా ఫారెస్టు వారికి ఖచ్చితమైన ఆదేశాలివ్వాలి. పట్టాలతో నిమిత్తం లేకుండా సేద్యంలో ఉన్న పోడు రైతులందరికీ రైతుబంధు, బ్యాంకురుణాలు, పంట నష్టపరిహారం లాంటి సదుపాయాలను వర్తింపచేయాలి. ఇష్టానుసారంగా కొద్ది మందికి పట్టాలిచ్చి మెజారిటీ పోడు రైతులకు అన్యాయం చేయడాన్ని అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలి. ●

# పతకాల పంట తగ్గిన మన 'ఆటలు'

బుర్ర మధుసూదన్ రెడ్డి

జూన్ 23, 1894న కెనడా, ఆస్ట్రియా, యుకె, బెల్జియం, గ్రీస్, పోర్చుగల్, స్విట్జర్లాండ్, ఉరుగ్వే, వెనిజులా అనబడే తొమ్మిది దేశాల నేషనల్ ఒలింపిక్ కమిటీ సారథ్యంలో అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం నిర్వహించడం ప్రారంభించారు. వయసు, కులమతాలు, ప్రాంతాలు, లింగ భేదాలు లేకుండా క్రీడల పట్ల ఆసక్తిని, అభిరుచిని పెంపొందించే సదుద్దేశ్యంతో ప్రతియేటా 23 జూన్ రోజున ప్రపంచ దేశాలన్నీ ఒలింపిక్ దినోత్సవాన్ని పాటించడం జరుగుతున్నది. ప్రతి ఒక్కరు క్రీడల ప్రాముఖ్యతను గ్రహించి శారీరక, మానసిక వికాసం కోసం దైనందిన జీవితంలో అవుట్‌డోర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పట్ల ఆసక్తి చూపాలి. శారీరక చురుకుదనం, మానసిక దృఢత్వం వేటలో క్రీడలకు కొంత చోటు ఇవ్వడం ద్వారా వ్యాధి నిరోధకశక్తిని పోగు చేసుకోవాలి. అంతర్జాతీయ ఒలింపిక్‌కమిటీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఒలింపిక్ దినం-2023 నినాదంగా 'లెటజ్ మువ్' అంశాన్ని తీసుకొని కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. క్రీడల ద్వారా అంతర్జాతీయ సమైక్యత, మానవాళి ఏకీకరణ, శారీరక క్రియాశీలత, మానసిక పటుత్వం సాధించేవేదికల్లో క్రీడలు అతి ముఖ్యమైనవని గమనించాలి. అంతర్జాతీయ ఆధునిక ఒలింపిక్ కమిటీ తొలి అధ్యక్షుడు 'చార్లెస్ పెరీ డి ఫ్రైడీ'ని నియమించడంతో ఆయనను 'ఆధునిక ఒలింపిక్ క్రీడల పితామహుడి'గా పిలుస్తున్నాం. అంతర్జాతీయ క్రీడా సంబరంగా స్ఫూర్తిని కలిగించే ప్రయత్నంలో భాగంగా 23 జూన్ 1987 నుంచి 150 దేశాల జాతీయ ఒలింపిక్ కమిటీలకు చెందిన పురుష, మహిళ, పిల్లల్ని ఒక చోటికి చేర్చే వేదికగా ప్రతి యేటా అంతర్జాతీయ ఒలింపిక్ దినం సందర్భంగా 'ఒలింపిక్ డే రన్' నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నది. అంతర్జాతీయ ఒలింపిక్ దినం వేదికగా క్రీడా, సాంస్కృతిక వేడుకలతోపాటుగా సెమినార్లు నిర్వహించడం జరుగుతుంది. ఒలింపిక్ డే నినాదాలుగా క్రియాశీలత, నేర్చుకోవడం, కనుగొనుట, అనబడే మూడు ముఖ్య అంశాలు చేర్చబడ్డాయి. క్రియాశీలతలో శారీరక పటుత్వం కలుగుతుంది. నేర్చుకోవడంలో అనే అంశంలో మానవీయత, అంటువ్యాధుల కట్టడి, విద్య, మానవ అక్రమ రవాణా, మహిళా సాధికారత, ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, శాంతిస్థాపన, సమాజాభివృద్ధి,




స్నేహవిస్తరణ, మానవాళిని గౌరవించడం అనే భావనలు ఇమిడి ఉంటాయి. కనుగొనడం అనే అంశంలో భాగంగా క్రీడా వ్యాప్తికి కంకణబద్ధులు కావడం, లింగ వివక్షకు తావులేకుండా చూసుకోవడం, అన్ని వయసులు వర్గాల వారిని ప్రోత్సహించడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అమెరికాలో 60-5శాతం(దాదాపు 160 మిలియన్లు) ప్రజలు స్థులకాయ సమస్యలతో బాధపడుతున్నారు. సబ్‌సహారా ఆఫ్రికన్ ప్రాంతంలో 237 మిలియన్ల ప్రజలు పోషకాహార లోపంతో నరకం అనుభవిస్తున్నారు. ఒలింపిక్ డే వేదికలో క్రీడలు మాత్రమే కాకుండా సామాజికాభివృద్ధి అంశాలు కూడా చర్చించడం జరుగుతుంది. రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా 1940, 1944లో ఒలింపిక్ క్రీడలు నిర్వహించలేదు. 1900 పారిస్ ఒలింపిక్స్ నుంచి ఇండియా ఒలింపిక్ క్రీడల్లో పాలుపంచుకుంటూ అథ్లెటిక్స్‌లో ఏకైక క్రీడాకారుడు నార్మన్ ప్రిచ్చర్డ్ ఆసియాలోనే తొలిసారి రెండు వెండి పథకాలు గెలవడం జరిగింది. ఇప్పటి వరకు భారత క్రీడాకారులు 9 బంగారు, 7 వెండి, 12 రజత పతకాలు గెలవడం జరిగింది. 1920 నుంచి సమ్మర్ ఒలింపిక్స్, 1964 నుంచి వింటర్ ఒలింపిక్ క్రీడల్లో భారత జట్టు పాల్గొంటున్నాయి. సర్ దొరాబ్జీ టాటా చొరవతో 1923-24లో ఏర్పడిన ఇండియన్ ఒలింపిక్ కమిటీ నేతృత్వంలో 140 కోట్లకుపైగా దేశ జనాభా కలిగి ఉన్నప్పటికీ గత శతాబ్దకాలంలో 35 ఒలింపిక్ పతకాలు మాత్రమే గెలవడం అత్యంత విచారకరం. అదే క్రమంలో 33.3 కోట్ల జనాభా మాత్రమే కలిగిన అమెరికా 2,633 ఒలింపిక్ పతకాలు గెలుపొందడం గమనించాలి. 2048లో భారతదేశం ఒలింపిక్, పారా ఒలింపిక్ క్రీడలు నిర్వహించేందుకు సంసిద్ధతను వ్యక్తం చేస్తూ తన గట్టి ప్రయత్నాలను ప్రారంభించింది. మనదేశంలో 34 రాష్ట్ర ఒలింపిక్ సంఘాలు, రైల్వే, సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డులు ఉన్నాయి. ప్రస్తుతం 38 జాతీయ క్రీడా ఫెడరేషన్లు సభ్యులుగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ పనిచేస్తున్నది. రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ పరిధిలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్లు చురుకైన బాధ్యతలు నిర్వహిస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన ఇండియాలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, వసతుల లేమి, మౌలిక వనరుల కొరత, ప్రోత్సాహం కొరవడడం, మితిమీరిన రాజకీయ జోక్యంలాంటి కారణాలతో ఒలింపిక్స్‌లో పూర్తిజట్లు పాల్గొంటున్నప్పటికీ పతకాల పంట పండకపోవడం అత్యంత బాధాకరం. ప్రపంచంలోనే అతిపెద్ద యువశక్తి కలిగిన యంగ్‌ఇండియాలో యువత క్రీడలపట్ల ఆసక్తి కనబర్చి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరుకుందాం. ఈలక్ష్యంతో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ భారతదేశ కీర్తిని, క్రీడా వేదికల మీద ఇనుమడింప చేయాలి. ●

# మణిపూర్‌లో క్షీణిస్తున్న శాంతిభద్రతలు!

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

మైయితీ, కుకీ తెగల మధ్య ప్రభుత్వం రగిల్చిన కారుచిచ్చు నేడు మణిపూర్‌ను నిలువునా అగ్నిగుండంగా మార్చివేసింది. ఇప్పటికే 50 రోజులు గడుస్తున్నా విద్వేషపు మంటలు చల్లారడం లేదు. ఆర్మీ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, అసొం రైఫుల్స్ దళాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నా సాధారణ శాంతియుత పరిస్థితి నెలకొనలేదు. కాగా రోజురోజుకీ అక్కడ హింసాకాండతో పరిస్థితులు మరింతగా దిగజారిపోతున్నాయి. ఇప్పటికే కేంద్ర విదేశాంగ శాఖ సహాయమంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్ ఇంటికి నిప్పు పెట్టారు. ఇద్దరు ఎమ్మెల్యేల ఇళ్లను కూడా దుండగులు తగలబెట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర సింగ్ కేబినెట్లో రెండవ ర్యాంక్‌గా ఉన్న వ్యక్తి. ఆయన ఇంటికి కూడా విధ్వంసకారులు నిప్పుపెట్టే ప్రయత్నం చేశారు. మణిపూర్‌లో శాంతిభద్రతలు ఎంతగా క్షీణించాయో ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ప్రభుత్వ అంచనాల ప్రకారం ఈ మతం మారణహోమంలో ఇంతవరకు 120 మంది దివంగతులయ్యారు. నాలుగువేలకుపైగా నివాస ప్రాంతాలు అగ్నికి ఆహుతయ్యాయి. 60వేల మందికి గూడు చెదిరింది. ఏ క్షణాల్లో ఏమూల నుండి ఎలా దాడి జరుగుతుందోనని ప్రాణభయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. బతుకుజీవుడా అంటూ వేలాది మంది గిరిజనులు పొరుగు రాష్ట్రాలకు తలదాచుకునేందుకు శరణార్థులుగా, ప్రాణభయంతో వలసపోతున్నారు. తిండిగింజలు, కనీస నిత్యవసర వస్తువులు బజారులో దొరకడం లేదు. ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. వైద్యసేవలు అందక అనేక మంది ప్రాణాలు కోల్పోవడం నిత్యకృత్యం అయింది. ప్రధాని చెప్పే డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు వస్తే జరిగేది వికాస్ కాదు విధ్వంసమే అనడానికి మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండే ఒక ఉదంతంగా చెప్పుకోవచ్చు. మణిపూర్ సంక్షోభానికి ఒక పరిష్కార మార్గం చూపండని కేంద్రాన్ని కోరేందుకు ఆ రాష్ట్రం నుంచి వెళ్లిన ప్రతిపక్షాల నేతల బృందం ఢిల్లీలో పది రోజులుగా పడిగాపులు కాస్తున్నా ప్రధాన మంత్రి అపాయింట్మెంట్ వారికి దొరకలేదు. మణిపూర్‌మంటల్లో భగభగా మండుతూ ఉంటే దానికిపరిష్కారం చూపకుండా ప్రధాని ఎన్నికల ప్రచారంలో తలమునకలై వారిని పట్టించుకోలేదు. ఇప్పటికే ఈ మారణకాండ గృహదహనాలతో 50 రోజులుగా మండిపోతున్నా ఈ సీరియస్ విషయాన్ని పట్టించుకోకుండా ప్రధాని అమెరికా యాత్రకు వెళ్లడం పలువురి విమర్శలకుదారి తీసింది. పక్షపాతరహితంగా పాలనసాగిస్తామంటూ ప్రమాణం చేసిన బిజెపి పాలక పార్టీలు రాజకీయ ప్రయోజనాలే ఆధారంగా మతతత్వ విద్వేషాలను రెచ్చకొడుతూ జాతుల మధ్య కలహాలను పెంచి



పోషించడం శోచనీయం. ఈ వివక్షతాపాలన ఫలితంగానే మణిపూర్‌లో చోటు చేసుకున్న అంతులేని హింసాకాండకు తార్కాణం. మణిపూర్‌లో మైయితే ఓటు బ్యాంకును కాపాడుకోవడం కోసం హిందూమతత్వాన్ని పెంచి పోషించడానికి అక్కడ బీరేన్‌సింగ్ ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రజల మధ్య మత విభజనను ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కూడా పోటీ పడి వ్యవహరిస్తున్నాయి. అందుకే రాష్ట్రంలోని మెజార్టీ వర్గమైన మైయితేలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించేందుకు శతవిధాల బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. మైయితీలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియపై నివేదిక ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వారికి రిజర్వేషన్ ఇస్తే కొండ ప్రాంతాల్లో తమ భూములు కోల్పోతే, తమ ఉద్యోగాలు ఎగరేసుకుపోతే తమ గతేమిటని గళమెత్తిన కుకీలపై బీరన్ సింగ్ సర్కారు మద్దతు ఇస్తున్నట్లు భావిస్తున్న తరుణంలో గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరపడంతో మొదలైన హింసాకాండ రావణకాష్టంగా నేటికీ మండుతూనే ఉంది. మైయితీలు అధికంగా ఉండే ఇంఫాల్ లోయ నుంచి కుకీలు, నాగాలు తదితర ఆదివాసీలు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. కొండ ప్రాంతాల నుంచి మైయితేలు కూడా కొందరు ఇదే వలస బాటపడుతున్నారు. అయితే మైయితీలలో అత్యధికులు హిందువులు. కుకీ తదితర గిరిజన తెగల్లో అత్యధికులు క్రైస్తవులు. అయితే ప్రభుత్వ స్థలాల ఆక్రమణ పేరుతో ఇంఫాల్‌లో అనేక క్రైస్తవ చర్చిలను అక్కడి ప్రభుత్వం కూల్చివేసింది. పరస్పర దాడుల్లో వందల కోట్ల విలువ చేసే ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు తగలబడిపోతున్నాయి. ఈ విద్వేష విషంఎంతగా పాకిందంటే తమ ప్రత్యర్థులకు తినడానికి కనీసం తిండి, తాగడానికి నీరు సైతం అందకుండా చేసేంత దశకు వెళ్లింది. మణిపూర్ రైఫిల్స్ దళం నుంచి పోలీసుల నుంచి ఎత్తికెళ్లిన ఆయుధాల్లో ఎక్కువ భాగం మెజార్టీ తెగ అయిన మైయితీల వద్దే ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ ఆయుధాలను దయవుంచి తిరిగి ఇచ్చేయండి అంటూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దీనంగా చేస్తున్న విజ్ఞప్తులు చూస్తే ప్రభుత్వ అసమర్థ పరిపాలనకు ఒక మచ్చుతునకగా చెప్పుకోవచ్చు. అయినా అల్లరిమూకలు విధ్వంసకాండను ఆపడం లేదు. మంటలు చెలరేగిన 25 రోజుల తర్వాత తీరిగ్గా అక్కడికి వెళ్లిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా గారు వచ్చే 15 రోజులో పరిస్థితులన్నీ చక్కపడతాయని కేవలం హామీ ఇచ్చి వచ్చారు. కానీ ఆయన పర్యటన తర్వాత మణిపూర్‌లో హింస మరింత చెలరేగిందే తప్ప ఇప్పటికీ చల్లారలేదు. మైయితీలకు బీరేన్‌సింగ్ ప్రభుత్వం కొమ్ము కాస్తూ ఉండడంతో గవర్నర్‌నేతృత్వంలోని శాంతి కమిటీకి సహకరించేందుకు కుకీలు ముందుకు రావడం లేదు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న సంకుచిత మతతత్వ ధోరణే ఈ సమస్యకు మూలకారణంగా కనపడుతుంది. ఎంతో కీలకమైన ఈశాన్య ప్రాంతంలో అశాంతి చెలరేగడం, శాంతి భద్రతలు లోపించడం దేశ సమైక్యత, సమగ్రతలకు ముప్పుగా మారక ముందే మణిపూర్ సమస్యకు ఒక పరిష్కార మార్గాన్ని చూపాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంది. ●

# ఢిల్లీకోర్టులో రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై కేసు విచారణ షురూ

**న్యూఢిల్లీ,జూన్ 22:** మహిళా రెజ్లర్లపై లైంగికవేధింపుల అభియోగాలు ఎదుర్కొంటున్న బిజెపి ఎంపి, రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్‌పై ఢిల్లీ సిటీ కోర్టులో విచారణ జరపనున్నది. ఆరుగురు మహిళా రెజ్లర్లు తమపై లైంగిక వేదింపులకు



పాల్పడినట్లు ఆరోపించిన సంగతి తెలిసిందే. చీఫ్‌మెట్రోపాలిటన్‌మేజిస్ట్రేట్ మహిమారాయ్‌సింగ్ ఈకేసును అదనపు సిఎంఎం హర్జీత్‌సింగ్ జస్పాల్‌కు కేసును బదలాయించారు. ఇప్పటికే ఈకేసు విచారణలో ఉంది. మరింత సత్వర విచారణకోసం ప్రత్యేక న్యాయమూర్తికి ఈ కేసును బదలాయించారు. ఢిల్లీపోలీసులు ఈకేసులో సింగ్‌కు వ్యతిరేకంగా ఈనెల 15వ తేదీనే ఛార్జిషీటును దాఖలుచేసారు. సిఎంఎం మహిమారాయ్ ఈ ఛార్జిషీట్‌ను అదనపు సిఎంఎంకు పంపించారు. ఢిల్లీపోలీసుల విజ్ఞప్తిమేరకు జస్పాల్ ఇదే తరహా కేసును మహిళా రెజ్లర్లు దాఖలుచేసినందున కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తుజరిపించాలన్న పిటిషన్‌కూడా విచారిస్తున్నందున ఆయనకే బదలాయించాలని పోలీసులు కోరారు. జస్పాల్ ఈకేసును ఈనెల 27వ తేదీనుంచి విచారణచేస్తారు. పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై ఐపిసి సెక్షన్ 354, 354ఎ, 354డి, 506 సెక్షన్లకింద కేసులునమోదుచేసారు. ఛార్జిషీట్‌లో రెజ్లింగ్ సమాఖ్య కార్యదర్శి వినోద్ తోమర్‌ను కూడా చేర్చారు. ఆతనిపై ఐపిసి సెక్షన్ 109, 354, 354ఎ, 506 కింద కేసులునమోదుచేసారు.

# మహా విపక్ష కూటమి తొలి భేటీకి ఇద్దరు గైర్హాజర్!



## ఆరెల్డీ చౌదరి రాలేకపోతున్నట్లు లేఖ

## ఆహ్వానం లేదంటున్న బిఎస్పీ అధినేత్రి మాయావతి

## ఆర్డినెన్స్‌పోరాటంపై కాంగ్రెస్ మద్దతిస్తేనే వస్తా: కేజ్రీవాల్


**పాట్నా,జూన్ 22:** విపక్ష పార్టీల్లో ఐక్యతతీసుకువచ్చేందుకు జెడియు అధినేత బీహార్‌సిఎం నితీష్‌పట్నాయక్ చేపట్టిన కార్యాచరణకు కొంతమంది దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రీయ లోక్‌దళ్ చీఫ్ జయంత్‌చౌదరి హాజరుకావడంలేదు. మరోవైపు బిఎస్పీ అధినేత్రి మాయావతిని ఆహ్వానించలేదని తెలుస్తోంది. అలాగే కేంద్రం ప్రవేశపెట్టిన ఆర్డినెన్స్ పై తాము చేపట్టిన ఆందోళనకు మద్దతు ఇవ్వనిపక్షంలో పాట్నాలో జరిగే విపక్షాల కూటమి సమావేశానికి హాజరుకాబోమని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం స్పష్టంచేయాలని ఆమ్ ఆద్మీపార్టీ స్పష్టంచేసింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ముందస్తు వ్యూహం కోసం బిజెపిని కట్టడిచేసే లక్ష్యంపైనా బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఈసమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఎస్‌పి నేత అఖిలేష్ యాదవ్ అన్ని విపక్ష పార్టీలు కూడా బిజెపిని ఓడించేందుకు చేతులు కలపాలని ఇప్పటికే విజ్ఞప్తిచేసారు. ఈ సమావేశంపై బిజెపి నేత మాయావతి మాట్లాడుతూ చేతులు కలపడమే ముఖ్యంగా ఈ కూటమి సమావేశం ఉందని అందులోనూ తమ పార్టీకి ఆహ్వానం లేనందున స్పందించలేమని తెలిపారు. జెడియు చీఫ్ ప్రతినిధి కెసిత్యాగి మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా ఉద్యమించే పార్టీలనే తాము ఆహ్వానించామని, రానివారికి పంపించి ఆహ్వానాలు వృధాచేయడం దేనికని ఆయన పేర్కొన్నారు. యుపిలో ఉన్న 80 లోక్‌సభ స్థానాలే ఎన్నికలకు కీలకంగా పరిగణిస్తారు. విపక్ష పార్టీలదోరణిని చూస్తుంటే ఈ సీట్లను కైవసంచేసుకునేదిశగా ప్రయత్నాలు లేవని అంత తీవ్రస్థాయిలో కసరత్తులు లేవన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకుగాను ఈపార్టీలుప్రజల్లో విశ్వాసం నింపే కార్యక్రమం ముందుచేపట్టాలని ఆధోరణి తనకు ఎక్కడా కనిపించడంలేదని యుపి మాజీ సిఎం మాయావతి అన్నారు. ఎదురుగా ముఖస్తుతి చేయడం వెనుక వెన్నుపోటు పొడవడం అనేది మంచిది కాదన్నారు. ఆర్‌ఎల్డీ నేత చౌదరి మాట్లాడుతూ ముందస్తుగా ఉన్న కార్యక్రమం ఉన్నందున ఈ సమావేశానికి రాలేకపోతున్నట్లు తెలిపారు. దేశంలోని యువత, మహిళలు, రైతులు, అణగారిన వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా దేశంలో ఈ ఐక్యకూటమి విజయం సాధించగలదన్న ధీమా తనకు ఉందని ఆరెల్డీచౌదరి పేర్కొన్నారు. తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, పార్టీ నేత రాహుల్ గాంధీ, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్, మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరే,ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్‌పవార్, ఎస్‌పి నేత అఖిలేష్ యాదవ్, ఎన్‌సిచీఫ్ ఫరూక్ అబ్దుల్లా, పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ వంటి నాయకులు మొట్టమొదటిసారి ఉన్నతస్థాయి సమావేశానికి హాజరవుతున్నారు. బిఆర్ఎస్, టిడిపి, బిఎస్పీలు ఈ సమావేశానికి దూరంగా ఉంటున్నట్లు తెలిపాయి. సమావేశం శుక్రవారం పాట్నాలోని నితీష్ నివాసం నెక్‌సంవాద్‌కక్ష్‌లో జరుగుతుంది. ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటలవరకూ జరుగుతుంది. సమావేశంలో మోడీప్రభుత్వ హయాంలో దేశంలో నెలకొన్న సమస్యలు, ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉండాల్సిన అవసరం పై నితీష్‌కుమార్ కీలకప్రసంగంచేస్తారు. తర్వాత ఖర్గే, ఢిల్లీసిఎం కేజ్రీవాల్‌లు మాట్లాడతారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించే వ్యూహంపైనే ప్రధాన చర్చలుంటాయని అంచనా. కొన్ని రాష్ట్రాల్లో బిజెపి బలం లేని రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ, ప్రాంతీయ పార్టీలమధ్య పోరు ఉంటున్నది. ఈ సమయాల్లో ఎలా వెళ్లాలన్న అంశంపై భేటీలో చర్చిస్తారు. ప్రాంతీయ పార్టీలకు గట్టిపోటీ ఇస్తున్న కాంగ్రెస్ కొన్ని చోట్ల త్యాగాలుచేయాల్సి వస్తుందని నాయకులు చెపుతున్నారు. ఆదిశగా కాంగ్రెస్ అంగీకరిస్తుందా అన్నది తేలాల్సి ఉంది. సమావేశంలోప్రధాని అభ్యర్థి ఎవరు అన్న అంవంపై చర్చించేందుకు కాదని ఇప్పటికే విపక్షాలు తేల్చిచెప్పాయి. అందువల్లప్రధాని అభ్యర్థి ప్రస్తావన ఈ సమావేశంలో రాకపోవచ్చన్న భావన అందరిలోను వ్యక్తం అవుతోంది.

# కదులుతోన్న రైల్లో దారుణం.. లైంగికంగా వేధించి.. బయటకు తోసేసి!

**భోపాల్, జూన్ 22:** మధ్యప్రదేశ్‌లో దారుణం చోటు చేసుకుంది. కదులుతోన్న రైల్లో ఓ మహిళను ఐదుగురు వ్యక్తులు లైంగికంగా వేధించడమే గాకుండా ఆమెను, ఆమె బంధువును బలవంతంగా బయటకు తోసేశారు. తీవ గాయాలతో పట్టాల పక్కన అపస్మారక స్థితిలో పడిపోయిన వారిద్దరిని స్థానిక గ్రామస్థలు గుర్తించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఓ మహిళ తన బంధువుతో కలిసి ఝూర్ఖండ్ నుంచి గుజరాత్ వెళ్లేందుకు సూరత్ ఎక్స్‌ప్రెస్ ఎక్కింది. ఈ రైలు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ సమీపంలోకి చేరగానే కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ఆమెను వేధించారు. అనుమతి లేకుండా ఫోటోలు తీశారు. దానికి ఆమె అభ్యంతరం తెలపడంతో వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే వారు ఆమె బంధువుపై దాడి చేశారు. అయితే సమస్య మరింత ఎక్కువ అవకుండా ఉండేందుకు బాధితులు రైల్లో వేరే చోటికి వెళ్లి కూర్చున్నారు. అయినా వదలని నిందితులు వారిని వెంబడించారు. మహిళతో అసభ్యంగా ప్రవర్తించారు. ఆమెపై లైంగికంగా వేధించారు. ఈ క్రమంలోనే బాధితురాలిని, ఆమె బంధువునూ కదులుతోన్న రైల్లోంచే కిందకి తోసేశారు. దీంతో తీవ్ర గాయాలపాలైన వారు, రాత్రంతా పట్టాల పక్కనే అపస్మారక స్థితిలో ఉండిపోయారు. సమీపంలోని బరోడి గ్రామస్థులు బాధితులను గుర్తించి ఆసుపత్రికి తరలించారు. మహిళ వాంగ్మూలం ఆధారంగా ఇక్కడి బిలువా పోలీసులు, గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తునకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితులను గుర్తించేందుకు స్టేషన్ పరిసరాల్లోని సిసిటివి పుటేజీలనూ పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హెచ్ 1బి వీసాదారులకు శుభవార్త!

**వాషింగ్టన్, జూన్22:** ప్రధాని మోడీ అమెరికా పర్యటన నేపథ్యంలో ఎన్‌ఆర్‌ఐలకు బైడెన్‌ప్రభుత్వం గుడ్‌న్యూస్ ప్రకటిస్తుందని అక్కడి ఎన్‌ఆర్‌ఐలు ఆశతో ఉన్నారు. అక్కడ పనిచేస్తోన్న భారతీయులకు హెచ్1 బి వీసాల పరంగా ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు బైడెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నదని, మోడీతో కలిసి సంయుక్తమీడియా సమావేశంలో వెల్లడిస్తారని శ్వేతసౌధం ప్రతినిధులు వెల్లడించారు. హెచ్1 బి వీసా పునరుద్ధరణ విధానాన్ని మరింత




సరళీకరించేలా బైడెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడవుతోంది. దాంతో స్వదేశాలకు వెళ్లకుండానే ఎన్‌ఆర్‌ఐలు తమ వీసాలను రెన్యువల్ చేసుకునేలా ఒక పైలట్ ప్రోగ్రామ్‌ను ప్రకటిస్తారు. ప్రస్తుతం కొద్దిమంది విదేశీయులకు మాత్రమే అవకాశం కల్పించనున్నారని తర్వాత ఈ ప్రోగ్రామ్‌ను మరింత విస్తరించనున్నారని సమాచారం. అమెరికా కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు హెచ్1బి వీసా అవకాశం కల్పిస్తుంది. ఈ రకం వీసా వినియోగదారుల్లో మెజారిటీ వాటా భారతీయులదే. 2022 ఆర్థిక సంవత్సరంలో 4,42,000 మంది హెచ్1బి వీసా వినియోగదారుల్లో 73 శాతం మంది భారతీయులే ఉన్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం వీసా స్టాంపింగ్ కోసం ఆయా దేశాల్లోని అమెరికన్ కాన్సులేట్, ఎంబసీల్లో దరఖాస్తు చేసుకోవాలి. హెచ్1బి వీసా పునరుద్ధరణకు కొత్తగా పొందడానికి ఇంటర్వ్యూ కోసం ప్రస్తుతం సుదీర్ఘకాలం వెయిటింగ్ ఉంటోంది. అత్యవసర పరిస్థితుల్లోనూ స్వదేశానికి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఉందని, ఆయా దేశాల్లో వీసా అపాయింట్‌మెంట్‌లో చోటుచేసుకుంటున్న జాప్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో ఎన్‌ఆర్‌ఐలు శుభవార్త వినే అవకాశం ఉంది.

# జిఇ ఏరోస్పేస్‌తో హెచ్‌ఎఎల్ కీలక ఒప్పందం

## ఇక భారత్‌లోనే ఫైటర్ జెట్ ఇంజిన్ల తయారీ

**వాషింగ్టన్, జూన్22:** భారత్, అమెరికా మధ్య కీలక ఒప్పందం కుదిరింది. దేశీయంగా ఫైటర్ జెట్ ఇంజిన్ల తయారీకి జిఇ ఏరోస్పేస్‌తో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఇంజిన్లను భారత వాయుసేనకు చెందిన తేజస్ మార్క్2 యుద్ధవిమానల్లో అమరుస్తారు. ప్రధాని మోడీ అమెరికా పర్యటన వేళ ఈ నిర్ణయం వెలువడింది. జిఇ ఏరోస్పేస్‌కు చెందిన ఎఫ్ 414 ఇంజిన్లను హెచ్‌ఎఎల్‌తో కలిసి భారత్‌లో తయారుచేసేందుకు ఒప్పందం కుదిరిందని ఆ కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇందుకు సంబంధించి అమెరికా ప్రభుత్వం నుంచి కావల్సిన ఎగుమతి అనుమతులను తీసుకోనున్నట్లు పేర్కొంది. హెచ్‌ఎఎల్‌తో కుదుర్చుకున్న ఈ ఒప్పందాన్ని భారత్, అమెరికా మధ్య



రక్షణ భాగస్వామ్యంలో కీలక మైలురాయిగా అభివర్ణించింది. దీన్నొక చారిత్రక ఒప్పందంగా జిఇ ఏరోస్పేస్ చైర్మన్, సిఇఒ లారెన్స్ కల్ప్ జూనియర్ పేర్కొన్నారు. గగనతల పోరాటంలో ఫైటర్ యుద్ధవిమానాలే రారాజులు. వాటికి గుండెకాయ లాంటిది అందులోని జెట్ ఇంజిన్. జెట్ ఇంజిన్ల తయారీ పరిజ్ఞానం అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, రష్యాల వద్ద మాత్రమే ఉంది. దాన్ని ఇతర దేశాలకు బదలాయించడానికి అవి అంగీకరించడంలేదు. రక్షణ పరిజానానికి సంబంధించి ఇప్పటివరకు అనేక అంశాల్లో భారత్ స్వయంసమృద్ధి సాధించినప్పటికీ జెట్ ఇంజిన్ విషయంలో మాత్రం పురోగతి లేదు. దేశీయంగా అభివృద్ధి చేసిన తేజస్ యుద్ధ విమానం కోసం కావేరి ఇంజిన్ ప్రాజెక్టును 1986లో ప్రారంభించింది. ఇందుకు రూ.వేల కోట్లు వెచ్చించినా ఆ ఇంజిన్ ఆశించిన స్థాయిలో పనిచేయలేదు. దీంతో తేజస్ యుద్ధవిమానాల కోసం జనరల్ ఎలక్ట్రిక్ నుంచి జిఇ ఎఫ్ 404 ఇంజిన్లను దిగుమతి చేసుకుంది. ఇప్పటికే 75 ఎఫ్ 404 ఇంజిన్లు దేశానికి చేరాయి. మరో 99 ఇంజిన్లు రావాల్సి ఉంది. మరోవైపు 8 ఎఫ్414 ఇంజిన్లు భారత్‌కు చేరాయి. తాజా ఒప్పందం ప్రకారం ఇకపై వీటిని దేశీయంగా తయారు చేయనున్నారు. ఈ ఒప్పందం వల్ల భారత్‌లో భారీగా కొత్త ఉద్యోగాలు వస్తాయి. ఇంజిన్ల తయారీకి సంబంధించిన పరిజ్ఞానం భారత్‌కు బదిలీ అవుతుంది.

# అసోంను కుదిపేస్తున్న భారీ వర్షాలు

**గువాహతి, జూన్ 22:** అస్సాంలో వరదల భీభత్సం కొనసాగుతోంది. గురువారం ఉదయం కూడా భారీ వర్షాలు అనేక ప్రాంతాల్లో కురిసాయి. సుమారు 1.2 లక్షలమంది ప్రజలు ఈ భారీ వర్షాలు, వరదలకు నిరాశ్రయులయ్యారు. రాష్ట్రంలోని పదిజిల్లాల్లో ఈ ప్రకృతి వైపరీత్యం విపరీత నష్టం కలుగచేసిందని చెపుతున్నారు. ఐఎండి ఇప్పటికే ఆరెంజ్



అలర్ట్ జారీచేసింది. ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. వచ్చే ఐదురోజులపాటు ఈ పదిజిల్లాల్లో అత్యవసర చర్యలు చేపట్టాలని సూచించింది. గురు,శుక్రవారాల్లో ఎల్లో అలర్ట్ కూడా జారీచేసింది. మొత్తం 1.20 లక్షలమందిప్రజలు ఈ వర్షాలకు దెబ్బతిన్నారని రాష్ట్ర ఉపద్రవ నివారణ విభాగం ప్రకటించింది. బక్సా, బార్‌పేట, దార్రంగ్, ధేమాజి, ధుబ్రి, కోక్రఝార్, లఃంపూర్, నల్బారి, సోనిత్‌పూర్, ఉదల్గురి జిల్లాలు భారీగా దెబ్బతిన్నాయి. నల్‌బారిలో 45వేలమంది ఇబ్బందులుపడుతున్నారు. బక్సా జిల్లాలో 26,500 లఃంపూర్‌లో 25వేలమందికిపైగా ప్రజలు నిత్యావసరాలకోసం ఇబ్బందులుపడుతున్నారు. ఐదుజిల్లాల్లో 14 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఐదు జిల్లాల్లో 17 పునరావాస శిబిరాలను ఏర్పాటుచేసింది. ప్రస్తుతం 780 గ్రామాలు వర్షపునీటిలో కొట్టుమిట్టాడుతున్నాయి. 10,591.85 హెక్టార్ల పంటలు దెబ్బతిన్నాయి. బక్సా, బార్‌పేట, సోంతిపూర్, ధుబ్రి, దిఉబ్రూఘర్, కమ్‌రూప్, కోక్రజార్, లఃంపూర్, మజూలి, మోరిగాంవ్, నాగావ్, దక్షిణ సల్మారా, ఉదల్గురి ప్రాంతాల్లో భూమి కోతలకు గురవుతోంది. భారీ వర్షాలకు అనేకప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతునానయి. దిమా హసావో, కామరూప్ మెట్రోపాలిటన్ ప్రాంతాల్లోనే ఈకేసులు ఎక్కువ ఉన్నాయి. రోడ్లు, వంతెనలు ఇతర మౌలికవసరులన్నీ దెబ్బతిన్నాయి. బక్సా, నల్బరీ, బార్‌పేట, సోనిట్‌పూర్, బొంగైగావ్, దార్రంగ్; చిరాంగ్, ధుబ్రి, గోల్‌పారా, కామ్‌రూప్, కోఖ్రజార్, లఃంపూర్, నాగావ్, ఉదల్‌గురి, ధెమాజి, మాజులి ప్రాంతాలు వర్షాలు వరదలకు పూర్తిగా దెబ్బతిన్నట్లు రాష్ట్రం ప్రకటించింది. పట్టణప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలన్నీ కూడా నీటమునిగాయి. బార్‌పేట, దార్రంగ్; కామరూప్‌మెట్రోపాలిటన్, కోక్రజార్ నల్బరి జిల్లాల్లో ఈ వరదనీరు పటట్టణాల్లోని లోతట్టు ప్రాంతాల్లోకి చేరింది.

# ఆ జలాంతర్గామిలో అడుగంటిన ఆక్సిజన్

## ఇంకా లభ్యంకాని ఆచూకీ ప్రయాణికులకు కష్టమే!

**బోస్టన్, జూన్22:** అట్లాంటిక్ మహా సముద్రంలో 12 వేల అడుగుల లోతులోని టైటానిక్ నౌక శకలాలను చూసేందుకు ఐదుగురు పర్యాటకులతో న్యూఫౌండ్‌ల్యాండ్ నుంచి బయల్దేరిన మినీ జలాంతర్గామి టైటాన్ ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. ప్రమాదప్రాంత పరిసరాలను కెనడా, అమెరికా తీర రక్షక దళాలు



జల్లెడ పడుతున్నాయి. భారీ ఎత్తున గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. గురువారం ఉదయానికల్లా ఈ జలాంతర్గామిలోని ఆక్సిజన్ నిల్వలు అంతరించిపోతాయన్న వార్తల నేపథ్యంలో ఏదో అద్భుతం జరిగితే తప్ప ఇందులోని ప్రయాణికులు బతికి బయటపడడం కష్టమేనంటున్నారు నిపుణులు. పాకిస్థాన్ బిలియనీర్ షెహజాదా దావూద్ (48), ఆయన కుమారుడు సులేమాన్ (19), యుఎఇలో ఉంటున్న బ్రిటిస్ వ్యాపారవేత్త హామీష్ హార్డింగ్, ఈ యాత్ర నిర్వాహకుడు ఓషన్‌గేట్ వ్యవస్థాపకుడు స్టాక్టన్ రష్, ఫ్రెంచ్ మాజీ నావికా అధికారి పాల్ హెన్రీ ఈ జలాంతర్గామిలో ఉన్న విషయం తెలిసిందే. ప్రమాద ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్న కెనడాకు చెందిన పి 8 నిఘా విమాన నీటి అడుగు నుంచి వస్తున్న శబ్దాలను గుర్తించింది. 30 నిమిషాలకోసారి ఇవి వెలువడుతున్నాయని, ఇవి జలాంతర్గామి నుంచేనని భావించింది. ఈ సమాచారాన్ని అమెరికా నావికాదళంతోనూ పంచుకుంది. ఈ డేటా ఆధారంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మరిన్ని నౌకలను, నీటి అడుగున గాలింపు చర్యలు చేపట్టే సాధనాలను రంగంలో దించుతున్నారు.

# కొవిన్ డేటా లీక్ వ్యవహారం.. బీహార్ వ్యక్తి అరెస్ట్

**న్యూఢిల్లీ, జూన్ 22:** కొవిడ్ వ్యాక్సినేషన్‌కు ఉద్దేశించిన కొవిన్ పోర్టల్‌లోని సున్నితమైన సమాచారం లీకైందని ఇటీవల వచ్చిన వార్తలు దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన విషయం విదితమే. వీటిని తిప్పికొట్టిన కేంద్ర ప్రభుత్వం, ఇందుకు సంబంధించి పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టింది. ఇందులో భాగంగా తాజాగా బీహార్‌కు చెందిన ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్‌కు చెందిన ఇంటెలిజెన్స్ విభాగం ఇతడిని అదుపులోకి తీసుకుంది. ప్రముఖులు, ఉన్నతాధికారులకు సంబంధించిన సమాచారాన్ని ఈ వ్యక్తే సోషల్ మీడియాలో లీక్ చేసినట్లు అనుమానిస్తున్నారు. ఆరోగ్యకార్యకర్తగా ఉన్న అతడి తల్లి నుంచి ఈ వివారలు సంపాదించినట్లు భావిస్తున్నారు. దీంతో ఆమెను కూడా పోలీసులు విచారిస్తున్నారు. కొవిడ్ వ్యాక్సినేషన్ కోసం కొవిన్ పేరిట పోర్టల్‌ను కేంద్ర ప్రభుత్వం వినియోగిస్తోంది. ఫోన్ నంబర్, ఆధార్ నంబర్ వివరాలు నమోదు చేసి పౌరులు టీకా తీసుకొంటున్నారు. ఇందులో వ్యక్తుల పేర్లు, ఆధార్ వివరాలు, ఫోన్ నంబర్‌తో పాటు ఏయే తేదీల్లో ఎక్కడ వ్యాక్సిన్ తీసుకొన్నారు? వంటి సమాచారం ఉంటుంది. అయితే ఇలాంటి కీలక సమాచారం మెసెంజర్ యాప్ టెలిగ్రామ్‌లో ఇటీవల వెలుగు చూడడం కలకలం రేపింది. ఇలా ప్రముఖుల పేర్లు, ఫోన్ నంబర్లు, ఆధార్, పాన్ తదితర వివరాలు ప్రత్యక్షం కావడంపై స్పందించిన కేంద్రం, డేటా లీక్ వార్తలను తిప్పికొట్టింది. ఒటిపితో మాత్రమే పోర్టల్‌లోని డేటాను చూడగలమని, దాన్నుంచి డేటా లీకయ్యే అవకాశమే లేదని కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది. ఒటిపి లేకుండా పోర్టల్‌లోని సమాచారాన్ని ఏ బాట్‌లోనూ షేర్ చేయలేమని తెలిపింది. ఈ డేటా లీక్ వ్యవహారంపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.

# అన్నభాగ్య స్కీంకోసం అమిత్‌షాను కలిసిన కర్ణాటక సిఎం

**న్యూఢిల్లీ,జూన్ 22:** కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇస్తామన్న పదికిలోల బియ్యంకు ఎదుర్కొంటున్న కొరతపై ఎట్టకేలకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఢిల్లీలో హోంమంత్రి అమిత్‌షాను కలిసి చర్చలుజరిపారు. సమావేశంలో అన్నభాగ్య స్కీంకు తాను పౌరసరఫరాల మంత్రిత్వశాఖతో సంప్రదించి న్యాయంచేస్తామని హామీ ఇచ్చినట్లు సిఎం సిద్ధరామయ్య తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఐదుకిలోల బియ్యం అదనంగా ఉచితంగా ఇస్తామన్న పథకానికి ప్రభుత్వానికి బియ్యంకొరత ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిసా వంటి రాష్ట్రాలను సంప్రదించినా రవాణా ఖర్చు తడిసిమోపెడవుతోంది. ఎఫ్‌సిఐ తమ రాష్ట్రానికి బియ్యం పంపిణీచేస్తామని అంగీకరించి లేఖను కూడా ఇచ్చి మరుసటిరోజే తిరిగి ఎఫ్‌సిఐ పంపిణీకి నిరాకరించిందని తెలిపారు. దీన్నిబట్టిచూస్తే ఈ అంశం రాజకీయకోణం సంతరించుకుందని తెలుస్తోందని అమిత్‌షాకు తెలిపారు.



మేం రాజకీయ శతృత్వానికి ప్రాధాన్యతనివ్వడంలేదని అమిత్‌షాకు స్పష్టంచేసామని కర్ణాటక సిఎం మీడియాప్రశ్నలకు స్పష్టంచేసారు. బియ్యం పంపిణీ సమస్యతోపాటు కేంద్ర హోంశాఖను మరో రెండు రిజర్వుపోలీసు దళాలను కేటాయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానం వల్ల నిరుపేదలకు ఆహారపంపిణీలో సమస్యలు తలెత్తుతున్నాయని, అడ్డంకులు ఎదురవుతున్నాయని సిద్ధరామయ్య వెల్లడించారు. కేంద్రం కొత్తవిధానం ఆహారభద్రత చట్టానికి వ్యతిరేకంగా ఉందని, నిరుపేదలు రెండుపూటలా భోజనానికి అడ్డంకి అవుతోందన్నారు. ఈ విదానాన్ని మార్చాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కేంద్ర ఆహార మంత్రి పియూష్‌గోయల్‌తో చర్చించి వెంటనే వివరాలు తెలియజేస్తానని హామీ ఇచ్చారని సిద్ధరామయ్య తెలిపారు. ఓపెన్ మార్కెట్ సరఫరా వ్యవస్థకింద రాష్ట్రానికి 2,28,425 టన్నుల బియ్యం సరఫరా నిలిపివేసింది. కర్ణాటకకు 750 మెట్రిక్‌టన్నులు కెజి 34 వంతున సరఫరాచేయాల్సి ఉంది. అయితే రాష్ట్రానికి అవసరకమైన 2.28 లక్షల మెట్రిక్‌టన్నులను సరఫరాచేయలేదని అందువల్లనే ప్రభుత్వం తెలంగాణ, బెంగాల్, పంజాబ్, ఛత్తీస్‌ఘర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను సంప్రదించిందని, ఆరాష్ట్రాలుకూడా సరఫరాచేయలేమని పైగా రవాణా ఖర్చుకూడా పెరుగుతున్నందున అడ్డంకిగా మారిందని, కేవలం ఎఫ్‌సిఐ వైఖరివల్లనే ఇలాజరుగుతోందని తెలిపారు. ఎపినుంచి తీసుకుంటే కిలోకు 42రూపాయలు అవుతుంది. మేం ధాన్యం ఇస్తామని, బియ్యం ఇవ్వలేమని తెలంగాణ చెప్పింది. ఛత్తీస్‌ఘర్‌సిఎం లక్ష మెట్రిక్‌టన్నులు సరఫరాచేయలేమని చెప్పారు. పంజాబ్‌సిఎం కూడా నిస్సహాయత వ్యక్తంచేసరని సిద్ధరామయ్యతెలిపారు. కేంద్ర సంస్థలు ఎన్‌సిసిఎఫ్; నాఫెడ్, కేంద్రీయ భాండార్‌లనుంచి కొటేషన్లుకోరామని, కేంద్రం రాజకీయాలవల్ల పేదలకు బియ్యంపంపిణీలో జాప్యం జరుగుతోందని సిద్ధరామయ్య ఆరోపించారు.

# భార్యకు డ్రగ్స్ ఇచ్చి పరాయివ్యక్తులతో అత్యాచారం

## ఫ్రాన్స్‌లో పదేళ్లపాటు సాగిన ఘోరంపై పోలీస్ కేసునమోదు

**ప్యారిస్, జూన్ 22:** భార్యకు భోజనంలో మత్తుమందు కలిపి ఇచ్చి పరాయి వ్యక్తులచేత అత్యాచారం చేయించిన కిరాతక భర్త ఉదంతం వెలుగుచూసింది. ఒకటిరెండురోజులు కాదు ఏకంగా పదేళ్లపాటు ఆమెను బలిపశువుచేసాడు. మొత్తం 51 మంది తనపై అత్యాచారంచేసినా బాధితురాలికి తెలియకపోవడం గమనార్హం. ఫ్రాన్స్‌లో ఈ సంఘటన వెలుగు చూసింది. బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడిన వారిలో 26 నుంచి 73 ఏళ్ల మధ్యవయసున్నవారు ఉన్నట్లు తేలింది. నిందితుల్లో ఫైర్‌మన్, లారీ డ్రైవర్, మున్సిపల్‌కౌన్సిలర్, బ్యాంకు ఉద్యోగి, జైలు గార్డు, నర్సు, ఒక జర్నలిస్టు సహా వివిధ రంగాలకు చెందిన వారున్నారు. మజాన్‌కు చెందిన డొమినిక్ అనే వ్యక్తి తన భార్య ఫ్రాంకోయిస్ తీసుకునే ఆహారంలో యాంటియాంగ్జైటీ డ్రగ్ లోరాజెపామ్‌ను కలిపి ఆమె స్పృహకోల్పోయిన తర్వాత దారుణానికి ఒడిగట్టేవాడు. నిద్రపోయిన భార్యపై అత్యాచారానికి అతిథులను ఇంటికి పిలిచేవాడు. పరాయివ్యక్తులు అత్యాచారాన్ని రికార్డుచేసి ఎబ్యూసెస్‌పేరుతో యుఎస్‌బిడ్రైవ్‌లో స్టోర్‌చేసినట్లు తేలింది. ప్రస్తుతం ఈ డిస్క్‌పోలీసుల వద్ద ఉంది. వీరిద్దరికీ వివాహం జరిగి 50 ఏళ్లు దాటింది. ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. 2011నుంచి 2020 మధ్య ఈ దారునం జరిగింది. నిందితుల్లో అనేకమంది చాలాసార్లు ఆమెపై లైంగికదాడికి పాల్పడినట్లు తెలిపారు. ఘటనపై 92 కేసులునమోదయ్యాయి. ఈ దారుణం పదేళ్ల తర్వాత తెలుసుకున్న భార్య షాక్‌కు గురయి ఆ తర్వాత విడాకులకు దరఖాస్తు చేసింది.

# చైనా రెస్టారెంట్‌లో గ్యాస్ లీక్‌తో పేలుడు

**బీజింగ్, జూన్22:** రెస్టారెంట్‌లో గ్యాస్ లీక్ కారణంగా పేలుడు సంభవించి కనీసం 31 మంది సజీవదహనమయ్యారు. ఈ దుర్ఘటన చైనాలోని యించువాన్ నగరంలో చోటు చేసుకున్నట్లు అధికారిక మీడియా వెల్లడించింది. యించువాన్ నగరంలోని బార్బిక్యూ రెస్టారెంట్‌లో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ లీక్ కారణంగా పేలుడు సంభవించింది అని చైనా అధికారిక మీడియా జున్హూ తెలిపింది. ఈ ఘటనలో కనీసం 31 మంది చనిపోయారని, మరో ఏడుగురు గాయపడ్డారని పేర్కొంది. క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని చెప్పింది. పేలుడు కారణంగా రెస్టారెంట్ అద్దాలు పగిలిపోయాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక బృందం అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. డజనుకుపైగా అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పుతున్న ఫుటేజ్‌ను సిసిటివి విడుదల చేసింది. అనేక రెస్టారెంట్లు, వినోద వేదికలు ఉండే ఆ వీధి గాజుముక్కలు, ఇతర శిథిలాలతో నిండిపోయింది. నిగ్జియా అటామస్ ప్రాంతం రాజధాని యించువాన్‌లోని ఫుయింగ్ బార్బిక్యూ రెస్టారెంట్‌లో స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. మూడు రోజుల డ్రాగన్ బోట్ ఫెస్టివల్ సెలవుల సందర్భంగా చైనాలో చాలా మంది తమ బంధువులు, స్నేహితులతో కలిసి రెస్టారెంట్‌కు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనపై చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. గాయపడిన వారికి చికిత్స చేయడంలో అన్ని విధాలుగా కృషి చేయాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తులను సమర్థవంతంగా

**కనీసం 31 మంది సజీవ దహనం**



రక్షించడానికి కీలకమైన రంగాలలో భద్రతా పర్యవేక్షణ, నిర్వహణను బలోపేతం చేయాలని ఆదేశించారు అని సిసిటివి నివేదించింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అగ్నిమాపక, ఎమర్జెన్సీ సర్వీసులు 100 మందికి పైగా సిబ్బంది, 20 అగ్నిమాపక యంత్రాలతో అక్కడకు చేరుకున్నట్లు చైనా ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ మంత్రిత్వశాఖ తెలిపింది. స్థానిక అధికారులు తక్షణమే అన్ని విధాలుగా సహాయక, రెస్క్యూ ప్రయత్నాలు చేపట్టారు. క్షతగాత్రులకు సరైన చికిత్స అందించి, వీలైనంత వరకు ప్రాణనష్టం తగ్గించేందుకు ప్రయత్నించారని పేర్కొంది. బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుఝామున 5 గంటల వరకు రెస్క్యూ కొనసాగినట్లు వెల్లడించింది.

# పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు షాక్

**ఇస్లామాబాద్, జూన్ 22:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ఊహించని షాక్ తగిలింది. ఇమ్రాన్‌పై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీ అయ్యాయి. ఈ మేరకు లాహోర్ యాంటీ టెర్రరిజం కోర్టు అరెస్ట్ వారెంట్ జారీచేశారు. దీంతో ఇమ్రాన్‌ఖాన్



సహా ఆయన పార్టీ పిటిఐ నేతలకు ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. వివరాల ప్రకారం అవినీతి కేసులో ఇమ్రాన్ ఖాన్ ఇటీవలే పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. అయితే ఇమ్రాన్ అరెస్ట్ నేపథ్యంలో పిటిఐ పార్టీ నేతలు పాకిస్థాన్ వ్యాప్తంగా అల్లర్లు సృష్టించారు. ప్రభుత్వ ఆస్తులను కూడా ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో మే 9న జరిగిన అల్లర్లకు సంబంధించి పోలీసులు ఇమ్రాన్ సహా పిటిఐ నేతలపై రెండు కేసులు నమోదు చేశారు. అధికార పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ పార్టీ కార్యాలయం, ఓ కంటైనర్‌పై దాడి చేసి, తగలబెట్టారన్న ఆరోపణలపై లాహోర్ పోలీసులు మే 10వ తేదీన ఇమ్రాన్ సహా పిటిఐ నాయకులపై రెండు ఎఫ్‌ఐఆర్‌లు నమోదుచేశారు. ఈ క్రమంలో రెండు కేసులపై లాహోర్ యాంటీ టెర్రరిజం కోర్టు విచారణ చేపట్టింది.

ఈ సందర్భంగా న్యాయమూర్తి అబెర్ గుల్ ఖాన్ ఇమ్రాన్ ఖాన్‌తో పాటు మరో ఆరుగురు పార్టీ నేతలపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీచేశారు. వారెంట్లు జారీ అయిన ఇమ్రాన్ సహా..పిటిఐ నేతలు హసన్ నియాజీ, అహ్మద్ అజార్, మురాద్ సయూద్, జంషెడ్ ఇక్బాల్ చీమా, ముసరత్ చీమా, మియాన్ అస్లాం ఇక్బాల్ ఉన్నారు. వారిని వెంటనే అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని న్యాయమూర్తి ఆదేశించారు. దీంతో ఇమ్రాన్‌ను మరోసారి పోలీసులు అరెస్ట్ చేయనున్నారు.

## గన్‌పార్కు వద్ద బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఉద్రిక్తత, తోపులాట




గన్‌పార్కు వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బిజెపి కార్పొరేటర్లు, కార్యకర్తలు

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 22, ప్రభాతవార్త:** గన్‌పార్కు వద్ద గురువారం ఉదయం బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు పోటాపోటీగా పెద్దఎత్తున నిరసనలతో నినాదాలు చేయడంతో తీవ్రమైన ఉద్రిక్తత ఏర్పడింది. తొలుత బిజెపికి చెందిన కార్పొరేటర్లు అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించడానికి సంకెళ్లు వేసు కుని వచ్చారు. ఆదే సమయంలో బిఆర్ఎస్ నేతలు అక్కడికి వచ్చి బిజెపి కార్పొ రేటర్లతో గొడవకు దిగారు. అమరులస్తూపం వద్దకు వచ్చి రాజకీయాలు చేస్తున్నా రంటూ బిజెపి కార్పొరేటర్లు నినాదాలు చేయగా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు మాను కోవాలని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. దాంతో గన్‌పార్కువద్ద ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. అమరులకు నివాళులు అర్పించే క్రమంలో బిజెపి కార్యకర్తలు ప్లకార్డులు ప్రదర్శించారు. బిజెపి నేతల పోస్టర్లు, సంకెళ్ల ప్రదర్శనతో బిఆర్ఎస్ నేతలు అభ్యం తరం వ్యక్తం చేస్తూ వారిపైకి దూసుకువచ్చారు. మండిపడ్డారు. ఈ సంద ర్భంగా రెండు పార్టీల మధ్య కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలకు సర్దిచెప్పడంతో వారు వెళ్లి పోయారు.

### అమరుల స్మారకస్తూపం సాక్షిగా త్యాగధనులను

# సర్వదా గుండెల్లో పెట్టుకుంటాం

**నాలుగు కోట్ల ప్రజల సేవలో పునరంకితమవుతాం: మంత్రి కెటిఆర్**



**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ సాధనోద్యమం ప్రపంచ ప్రజాఉద్యమ చరిత్రంలోనే సమున్నతమని, ప్రజాస్వామిక పోరాటాలకు తలమానికమని మంత్రి కె.తారకరామారావు అన్నారు. మన అమరుల ఆశయం కేవలం స్వపరిపాలన మాత్రమే కాదని, సుపరి పాలన ఫలాలను సమస్త ప్రజలందకు అందించడం అన్నారు. ఈ మేరకు మంత్రి ట్వీట్ చేశారు. దశాబ్దిలుగా పట్టిపీడించిన సకల దరిద్రాలను శాశ్వతంగా దూరం చేసి, తెలంగాణ సమాజాన్ని కష్టాల కడలి నుంచి గట్టెక్కించడం అన్నారు. అమ రుల ఆశయాలే స్ఫూర్తిగా, ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలే ఊపిరిగా, తెలంగాణ ఉద్యమ నినాదాలే మైలురాళ్లుగా, దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దే మహాయజ్ఞం మహోద్యమంగా సాగిందని డానికి తొమ్మిది సంవత్సరాల ప్రగతి ప్రస్థానమే నిలువెత్తు నిదర్శనం అన్నారు.

భారత స్వాతంత్ర్య పోరాటయోధుల కలలు 75 సంవత్సరాలు దాటిన నెరవేరలదని, కానీ తొమ్మిది సంవత్సరాల స్వల్పకాలంలోనే తెలంగాణ అమరుల ఆకాంక్షలు నెరవేర్చి, వచ్చే వందేండ్లకు బలమైన పునాది వేసిన సంకల్పమే యావత్ దేశానికి, తెలంగాణ నేర్పుతున్న పరిపాలన పాఠం అన్నారు. త్యాగదనులను మా గుండెల్లో పెట్టుకుంటామని, నాలుగకోట్ల తెలంగాణ ప్రజల సేవలో పున రంకిత మవుతామని హైదరాబాద్ నడిబొడ్డున కొలువు దీరిన అమరుల స్మారక స్థూపం, జ్వలించే దీపం సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నామని వెల్ల డించారు. లక్ష్యం కోల్పో యిన భారతదేశానికి దారిచూపే ఒక దీపస్తంభంగా తెలం గాణను నిలుపుతామని మాటిస్తున్నా మన్నారు. తె లంగాణ అమరవీరులకు జోహార్, జైతెలంగాణ, జై భారత్ అంటూ మంత్రి ట్వీట్ చేశారు.

### దశాబ్ది దగా పేరిట కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

**పలువురు నేతల హౌస్‌అరెస్టులు**

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన దశాబ్ది దగా కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతం చేసినట్లు నేతలు ప్రకటించారు. అధిష్ఠానం పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. అదేవిధంగా ఎమ్మార్వోకు సైతం వినతిపత్రాలను అందించారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన ప్రధానమైన పది హామీలను నెరవేర్చలేదని పది తలల కెసిఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఖమ్మం జిల్లాలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపి వి.హనుమంతరావు ఆర్‌డిఓకు వినతి పత్రం అందించారు. జగిత్యాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కాగా మాజీ మంత్రి షబ్బీర్ అలీని పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు. హజ్ యాత్రకు అధికారంగా ఆహ్వానం అందిందని వెళ్లుండగా హౌజ్ అరెస్టుల చేశారన్నారు. హౌజ్ అరెస్టు చేయడంపై టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మండిపడ్డారు.

### అమరుల ప్రాణత్యాగం.. దొరకు దక్కిన అధికార వైభోగం

**వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** అమరుల ప్రాణ త్యాగం, దొరకు అధికార వైభోగం దక్కిందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. రాష్ట్ర సాధనకై ప్రాణాలను పణంగా పెట్టిన వారు ఎందరో అయితే ఆ ఫలాలను అందరికి దక్కకుండా చేసిన ఉద్యమ ద్రోహి కెసిఆర్ అన్నారు. అసువులు బాసిన అమరుల ఆశయాలు గోదారి పాలైతే, స్వరాష్ట్రసంపద అంతా కెసిఆర్ పాలయ్యే అన్నారు. నిధులు మింగే, నీళ్లు ఎత్తుకుపోయే, ఉద్యోగాలు ఇంట్లనే ఇచ్చుకునే, త్యాగాల మీద, రక్తపు చుక్కలపై పీఠం ఎక్కిన దొర అన్నారు. అమరుల కుటుంబాలను మరిచిందు, ఇన్నాళ్లు వాళ్లెవరో అన్నట్లు, గుర్తుకు లేనట్లు నాటకాలు ఆడిందు అన్నారు. 1200 మంది అమరవీరులయ్యారని సొంత లెక్కలు బయటపెట్టిన కెసిఆర్, ఆదుకున్నది 528 మందిని మిగిలిన 700 మంది అమరుల త్యాగాలను చరిత్రను చెరిపేసే ప్రయత్నం చేసిందు అన్నారు.

**సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కను ఫోన్‌లో పరామర్శించిన షర్మిల**

సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కను వైఎస్సార్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫోన్‌లో పరామర్శించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా బుధవారం భట్టి విక్రమార్క అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో సిఎల్ నేతకు ఫోన్ చేసి పరామర్శించడంతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం.

# అమరులకు మించిన త్యాగం మరొకటి లేదు



అమరవీరులకు నివాళులర్పిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 22, ప్రభాతవార్త:** అమరులకు మించిన త్యాగం మరొకటి ఈ సృష్టిలో లేదని, అమరులను స్మరించుకోవడం అంటే వారి ఆకాంక్షలను నెరవేర్చడం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరి రోజైనా గురువారం

**అమరుల కుటుంబసభ్యులకు సత్కారం : మంత్రి నిరంజన్‌రెడ్డి**

అమరుల సంస్మరణ వేడుకలను వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి తో కలిసి అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపానికి మంత్రి , జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వరుసగా పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... అమరులను స్మరించుకోవడం అంటే కేవలం పూలు చల్లడం కాదని, సమాజంలోని ప్రజలంతా ఉన్నతంగా నిలవాలన్నదే వారి ఆలోచన ఆకాంక్ష అని తెలిపారు. తెలంగాణ అమరవీరులు ఏ ఆకాంక్షతో అయితే వారు తమ ప్రాణత్యాగం చేసి అమరులయ్యారో అట్టి ఆకాంక్షలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నెరవేర్చుతూ వస్తుందన్నారు. అందుకే నేడు తెలంగాణ దేశంలో చాలా విషయాల్లో అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. హైదరాబాద్ రాష్ట్రానికి ఒక ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్రాల్య కోసం ప్రపంచంలో అనేక పోరాటాలు జరిగాయి. కానీ 1948 వరకు స్వతంత్ర ప్రాంతంగా కొనసాగిన హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం అయిన తరువాత కొంత ప్రాంతం కర్ణాటక, మహారాష్ట్రలో కలపడం జరిగింది. అప్పటికీ ప్రత్యేక రాష్ట్రంగా ఉన్న హైదరాబాద్‌ను 1956 లో బలవంతంగా అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో కలపడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యం కోల్పోయి స్వాతంత్ర్యం కోసం కొట్లాడిన చరిత్ర తెలంగాణదని చెప్పారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్రలో విలీనం చేశారని 1956 నుండి 2014 వరకు అనేక మంది తెలంగాణ కోసం అమరులయ్యారని అన్నారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు ఎందరో తమ కులవృత్తులు ఉపాధులు కోల్పోయారని గుర్తు చేశారు. దాదాపు రెండు తరాలు నష్టపోయాయని, మూడో తరం చేసిన పోరాటంలో తెలంగాణ సాధించుకున్నాం అన్నారు. సమైఖ్య పాలకులు మనల్ని బానిసలుగా చూశారని, తెలంగాణ భాష, యాస, అభివృద్ధి , ప్రతిభ వంటి అన్నింటిలో వివక్ష చూపారన్నారు. పాలకుల చిన్న బుద్ధి వల్ల ప్రజల మధ్య విభేదాలు వచ్చాయని తెలిపారు. తెలంగాణ ఉద్యమం అర్థమైతేనే తెలంగాణ పునర్నిర్మాణం అర్థమవుతుందని చెప్పారు. తొమ్మిదేళ్ల కాలంలో ప్రాధాన్యత క్రమంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టి దేశంలో అగ్రగామిగా నిలుస్తుందని తెలియజేశారు. అనంతరం వనపర్తి జిల్లా నుండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వారి కుటుంబ సభ్యులను పూలమాల, శాలువాతో సత్కరించి వారితో సహపంక్తి భోజనం చేశారు. దాసరి నరేష్ తల్లి గారైన దాసరి చెన్నమ్మ, కొత్తకోట నుండి కావలి సువర్ణ తల్లి కావలి రాములమ్మ, వీరాసాగర్ వారి అక్క పద్మ, సత్యమ్మ కుమారులైన నాగరాజు, ఆంజనేయులు లను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి ఎం.నర్సింహా

### మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు పెంచాలి

**లేదంటే 27న ఇంజినీర్ కార్యాలయం ముట్టడి: ఎం.నర్సింహా**

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 22, ప్రభాతవార్త:** మిషన్ భగీరథ పథకం కింద పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే కనీస వేతనాలు చెల్లించాలని, లేని పక్షంలో ఈ నెల 27వ తేదీని ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జెఎసి హెచ్చరించింది. ఈ మేరకు గురువారం సత్యనారాయణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఎసి నాయకులు, ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా, ఐఎఫ్‌టియు నాయకుడు కె.సూర్యం తదితరులు ఈ ముట్టడికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మిషన్ భగీరథ పథకం కింద 16 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని వారి శ్రమకు తగ్గ వేతనాలను చెల్లించకుండా శ్రమ శక్తిని కాంట్రాక్టర్లు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి తాగునీరు అందించేందు మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించిందని, దీన్ని అమలు చేసేం దుకు ప్రభుత్వం పెద్ద కాంట్రాక్టర్లకు ప్రాజెక్టును అప్పగించారని వారు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించకుండా శ్రమశక్తిని దోపిడీ చేస్తున్నారని వారు ధ్వజ మెత్తారు. అధికారులు, కాంట్రాక్టర్లు తక్షణమే స్పందించి కార్మికులు న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 27న వేలాది మంది కార్మికులు ఇంజనీరింగ్ కార్యాలయాన్ని ముడిస్తారని వారు హెచ్చరించారు.

### 'గిరిజన బంధు' అమలుచేసి ఎరుకల జాతికి రూ.10లక్షలు ఇవ్వాలి'

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 22, ప్రభాతవార్త:** దళితులకు ఏ విధంగానైతే 'దళితబంధు' అమలు చేస్తున్నారో 'గిరిజన బంధు' అమలు చేసి ఎరుకల జాతికి కూడా రూ.10లక్షలు ఇవ్వాలని తెలంగాణ ఎరుకల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెంబసారంకృష్ణ, కూరాకుల కృష్ణ డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన ప్రదేశ్ ఎరుకుల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశంలో పలు డిమాండ్‌లను ఆమోదించారు. ఈ సమావేశంలో సంఘం కోశాధికారి కూరాకుల విజయకుమర్, సత్యనారాయణ, ముఖ్యసలహాదారులు చంద్రయ్య, కె.పాండు, లీగల్ అడ్వైజర్లు బాలరాజ్, ఉపాధ్యక్షుడు దాసరి నరసింహా, కె.రవి, ఎం.ఎల్లయ్య, డి.కృష్ణ, కార్యదర్శి అశోక్, కూరాకుల కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రేమ్ కుమార్, డి.అశోక్, బి.రాజు, మహిళా నాయకులఉ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి మొదటి నుంచి ఎరుకల జాతిపట్ల చిన్నచూపుతో చూస్తోందని, కేవలం ఓట్ల కోసమే ఈ జాతిని వినియోగించుకుంటుందే తప్ప వారికి న్యాయంచేసిన పాపానపోవడం లేదని అన్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలల్లో కూడా ఎరుకల జాతిని ప్రోత్సహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కుల వృత్తులను కూడా ప్రోత్సహించడం లేదని అన్నారు. ఇదే విధంగా నిర్లక్ష్యానికి గురిచేస్తే రేపటి ఎన్నికల్లో ఓటు ద్వారానే సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

### ఆపదలో ఉన్న వన్యప్రాణులను కాపాడేందుకు ప్రత్యేక రక్షణ వాహనం

**వాహనాన్ని ప్రారంభించిన ఆర్ఎం డోబ్రియాల్**

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వన్య ప్రాణులను, పక్షులను కాపాడేందుకు అటవీశాఖ సరికొత్త రక్షణ వాహనాన్ని(రెస్క్యూవెహికిల్) అందుబాటులోకి తీసుకుని వచ్చింది. సామాజిక బాధ్యతలో భాగంగా సచివాలయం కేంద్రంగా పనిచేస్తున్న యూనియన్ బ్యాంకు శాఖ సుమారు రూ.10లక్షల రూపాయల వ్యయంతో ఈ వాహనాన్ని సమకూర్చింది. అరణ్యభవన్‌లో జరిగిన కార్యక్రమంలో బ్యాంకు ఉన్నతాధికారులు, అటవీశాఖకు ఈ వాహనాన్ని అందించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు చుట్టు పక్కల జిల్లాల్లో వన్యప్రాణులు మానవ ఆవాసాల్లో వచ్చినప్పుడు, ప్రమాదాల బారిన పడిన, నెమళ్లు, ఇతర పక్షులు చిక్కుకుపోయిన సందర్భాల్లో వాటిని రక్షించేందుకు ఈ వాహనం పనిచేస్తుందని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం డోబ్రియాల్ వెల్లడించారు. జంతువుల వేట, స్మగ్లింగ్ కార్యకలాపాలను నిరోదించేందుకు కదూగ ఈ వాహనంతో కూడిన యాంటి పోచింగ్ టీమ్ సత్వరంగా స్పందిస్తుందని తెలిపారు. ప్రత్యేక వాహనంతో, సుశిక్షతులైన సిబ్బంది, ఆధునిక యంత్ర సామాగ్రి రెస్క్యూ టీమ్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. అరణ్యభవన్‌లో టోల్ ఫ్రీ నెంబరు 1800 425 5364కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే రెస్క్యూ టీమ్ వెంటనే స్పందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు అధికారులు చీఫ్ జనరల్ మేనేజర్ కె.భాస్కర్‌రావు, డిజిఎం కె.శ్రీధర్‌బాబు, సిజిఎం భాస్కర్‌రావు, విజయ్‌కుమార్, అటవీ శాఖ ప్రత్యేక అధికారి శంకరణ్, డిసిఎఫ్ సంహిత, యాంటి పోచింగ్ రేంజ్ ఆఫీసర్ రమేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.



ప్రత్యేక రక్షణ వాహనాన్ని ఆర్ఎం డోబ్రియాల్‌కు అందజేస్తున్న దృశ్యం



గురువారం బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇనిస్టిట్యూట్ 23వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు

### దేశంలోనే రెండో ఉత్తమ కేన్సర్ ఆస్పత్రిగా బసవతారకం

**చైర్మన్ నందమూరి బాలకృష్ణ**

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** కేన్సర్‌కు అత్యాధుక చిక్సిత అంధిస్తూ దేశంలోనే రెండో ఉత్తమ క్యాన్సర్ ఆసుపత్రిగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నిలిచిందని చైర్మన్ నందమూరి బాలకృష్ణ అన్నారు. ఈమేరకు గురువారం బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇనిస్టిట్యూట్ 23వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలకు బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు, ప్రణవి చంద్ర, నటి శ్రీలలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నూతన పరికరాలను వారు ప్రారంభించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ క్యాన్సర్‌పై పెద్దగా అవగాహన లేని రోజుల్లో తన తల్లి బసవతారకం కోరిక మేరకు ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2004లో రూ.4కోట్లతో ఆస్పత్రిని ప్రారంభించామని ఆస్పత్రి ఏర్పాటులో టిడిపి అదినేత చంద్రబాబు నాయుడి సహకారం ఎంతో ఉందన్నారు. ఇవాళ అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చి క్యాన్సర్ చికిత్స అందిస్తున్నామన్నారు. పివి సింధు మాట్లాడుతూ బసవతారకం ఆస్పత్రిని ఉత్తమ సేవలు అందిస్తున్న ఆసుపత్రిగా నీతి అయోగ్ గుర్తించడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటివరకు 3లక్షలకుపైగా ఆసుపత్రిలో సేవలు అందించారన్నారు ..క్యాన్సర్‌ని జయించే మార్గం కష్టమైందేనని.. అయినప్పటికీ జయించగలమన్నారు. బాధితులకు మంచి సేవలు అందిస్తున్న బసవతారకం ఆసుపత్రికి నా అభినందనలు తెలుపుతన్నట్లు పి.వి సింధు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సిఎం కెసిఆర్ అసమర్థ పాలనలో ప్రజలు అష్టకష్టాలు

**దశాబ్ది దగా నిరసనలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ అసమర్థ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వ దశాబ్ది దగాకు తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ భారీ నిరసన ప్రదర్శన, జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల భారీ నిరసన ర్యాలీ,వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు,కాంగ్రెస్ జెండాలు,నల్ల జెండాలు పట్టుకొని నిరసన,కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు,సిఎం డౌన్‌డౌన్ అంటూ కెసిఆర్ దిష్టిబొమ్మ దహనాలు,చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసనలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు చేపట్టారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఉద్యమ ఆకాంక్షలు నెరవేరకపోగా,మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని,దశాబ్ది కాలంలో సిఎం కెసిఆర్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు దశాబ్ది ఉత్సవాల పేరిట తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను కెసిఆర్ ఏ విధంగా మోసం చేస్తున్నారో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు పిసిసి పిలుపుమేరకు జగిత్యాల నియోజకవర్గ స్థాయిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో వివిధ గ్రామాల నుండి భారీ స్థాయిలో తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు నిరసన ర్యాలీ చేపట్టారు.స్థానిక ఇందిరా భవన్ నుండి దశాబ్ది కాలంలో కెసిఆర్ వైఫల్యాలతో కూడిన ఫ్లెక్సీలు,ఒక కార్డులతో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. సోనియా గాంధీ జిందాబాద్ జీవన్‌రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో విఫలం కావడంతో పాటు నీళ్లు,నిధులు,నియామకాల్లో విఫలమయ్యారని ఆరోపించారు.9 ఏండ్లలో రూ.6 లక్షల కోట్లు అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు.



రోడ్డుపై బైఠాయించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

### అన్యాక్రాంతమైన రూ. లక్షల కోట్ల విలువైన

# వక్ఫ్ భూములను కాపాడాలి

**సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా**

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 22, ప్రభాతవార్త:** వక్ఫ్ బోర్డు మాఫియా కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్యాక్రాంత మవుతున్న లక్షల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను రక్షి ంచి వక్ఫ్ బోర్డుకు కమిషనరేట్‌ను ఏర్పాటు చేసి న్యాయాధికారాలను కల్పించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు సయ్యద్ అజీజ్‌పాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడిక్కడ అఖిల భారత ముస్లిం మైనార్టి సంస్థ, అఖిల భారత తంజీమ్-ఏ-ఇన్సాఫ్ సంయుక్త ఆధ్వర్యంలో 'వక్ఫ్ ఆస్తులను రక్షించి, బోర్డుకు న్యాయాధికారాలు కల్పించాలని' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని 80 శాతం వక్ఫ్ బోర్డు భూములు కనుమరుగయ్యాయని, కొన్ని భూములు బడా రియల్ ఏస్టేట్ భూకబ్జాదారుల కభంద హస్తాలలో చిక్కుకొని ఉన్నాయని ఆరోపించారు. వక్ఫ్ మాఫియా ఇప్పటికి రెచ్చిపోతున్నదన్నారు. మతపరమైన లేదా మానవతా కార్యకలాపాల అవసరాల కోసం దానం చేయబడిన లక్షల కోట్ల ఈ వక్ఫ్ భూములను కాపాడటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆక్రమణకు గురైన వక్ఫ్ బోర్డు భూములను స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేస్తామని, బోర్డుకు కమిషనరేట్‌ను ఏర్పాటుచేసి న్యాయాధికారాలను కల్పిస్తామని కెసిఆర్ ప్రగ్భాలాలు పలికారని, అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాలైన చేసింది ఏమి లేదని అజీజ్‌పాషా ధ్వజమెత్తారు. సమావేశంలో సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ముక్తార్ హుస్సేన్, ప్రొఫెసర్ అన్వర్, ఎండి ఆలీ, తహసీమ్‌మజార్, కాంగ్రెస్ నేత ఎస్కె, బాంసెఫ్ నేత డా.కుమార్, అఫ్జల్‌ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ అజీజ్‌పాషా

### జిహెచ్ఎంసి జనరల్‌బాడీ సమావేశంలో అమరులకు ఘననివాళి

**హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ జనరల్ బాడీ సమావేశం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల చివరి రోజు గురువారం మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్లు, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఎందరో అమరవీరుల స్వప్నం,నప్రజల చిరకాల కోరిక అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్వప్నం నెరవేరడం కోసం 60 సంవత్సరాలుగా ఈనెలపై పుట్టిన బిడ్డలు అనేక పోరాటాలు చేశారు. మొదటిసారి భూమి కోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముఇక్త కోసం 1942 నుంచి 1948 వరకు జరిగిన తెలంగాణ సాయుద పోరాటంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, ఉల్ల సాయన్న, హరిజన ముత్తమ్మ, బండి యాదగిరి, షేక్ బందగి, సోయబ్ ఉల్లాఖాన్ లాంటి ఎందరో వీరులు ఈనేల కోసం ప్రాణాలు అర్పించారన్నారు. అయినా తెలంగాణ తల్లికి లభించలేదన్నారు. ప్రజా ఉద్యమ త్యాగాల ఫలితంగా కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించబడిందన్నారు. తెలంగాణ ప్రగతి కాంతులతో మీ త్యాగమే ప్రతిఫలితస్తుందని, అమరులారా మీకు జోహార్లు, అమరవీరుల ఆత్మకు శాంతి కలిగేలా మౌనం పాటించారు. సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్, ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి, అదనపు కమిషనర్ ప్రియాంకఆలాతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరుతానని గతంలో బండి సంజయ్ నాతో చెప్పారు: రవీందర్‌సింగ్ వ్యాఖ్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 22:** బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్‌ను ఉద్దేశించిన బిఆర్ఎస్ నేత,కరీంనగర్ మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ఛైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్‌లో చేరుతానని తనతో సంజయ్ చెప్పారని అన్నారు. కెసిఆర్‌తో కలిపించాలని,పార్టీలో చేరికపై ఆయనతో స్వయంగా తానే మాట్లాడతానని చెప్పారని వెల్లడించారు. గతంలో బిఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమైన బండి సంజయ్ ఇప్పుడు కెసిఆర్‌ను విమర్శించడం సరికాదని అన్నారు. ఇకపై నోరు జారితే బాగుండదని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వ పనితీరును చూసి కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుంటే సంజయ్ మాత్రం విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని అభివృద్ధి కేంద్రంలోని బిజెపికి కనిపిస్తోందని, ఇక్కడున్న బిజెపి నేతలకు మాత్రం కనిపించడం లేదని విమర్శించారు.

## తెలంగాణలో ఎన్నికల సమీక్షలు
### నేడు, రేపు సిఎస్‌తో సిఇసి ప్రతినిధుల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 22:** తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులు మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది చివర నవంబర్,డిసెంబర్ నెలల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సీఈసీ దృష్టి పెట్టింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం చేసే చర్యలో భాగంగా గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారితో భేటీ అయ్యారు. 23,24 తేదీల్లో రెండు రోజుల పాటు సిఎస్ శాంతికుమారితో సమీక్షలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర స్థాయి అధికారులకు ఈనెల 5 నుంచి 10 వరకు ఈసీ మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ ఇచ్చింది. మూడు సంవత్సరాలు ఒకే చోట పనిచేస్తున్న అధికారుల బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడంతో ఈ బదిలీల ప్రక్రియ కూడా ప్రారంభమైంది. జూలై 31 లోపు ఈ బదిలీల ప్రక్రియ పూర్తి కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2.99 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు.

# ప్రగతికి అద్దం కొల్లూరు కాలనీ

### 15,660 డబుల్‌బెడ్ ఇళ్లతో అతిపెద్ద కాలనీని ప్రారంభించిన సిఎం కెసిఆర్
### పటాన్‌చెరులో రూ.200 కోట్లతో నిర్మించే ఆసుపత్రికి భూమి పూజ

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 22 ప్రభాతవార్త:** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని, గుంటనక్కల మాటలు నమ్మి మోసపోతే ఘోష పడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గురువారం ఆయన సంగారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రామచంద్రపురం మండలంలోని కొల్లూర్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 15,660 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించారు. 124 ఎరాకల్లో 117 బ్లాకుల్లో 15,660 ఇండ్లను నిర్మించామని, ఇవి దేశంలోనే అతి పెద్ద డిగ్నిటీ కాలనీగా మారుతుందన్నారు. అనంతరం ఆయన పటాన్‌చెరులో దాదాపు రూ.200 కోట్లతో నూతనంగా నిర్మించే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలతో కలిసి భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగఫలంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని నేడు దేశం గర్వించదగ్గ స్థాయిలో అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. తెలంగాణ వస్తే ఏమస్తుందని అన్నోళ్లకు నేడు పటాన్‌చెరులో 24 గంటల పాటు నడుస్తున్న ఫ్యాక్టరీలే నిదర్శనమన్నారు. గతంలో పవర్ హాలిడే పేరుతో వారానికి రెండు మూడు రోజులు ఫ్యాక్టరీలు మూత పడేవని, ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సారథ్యంలో వైద్య రంగం పరుగులు పెడుతుందన్నారు. గతంలో నిమ్స్, గాంధీ తప్ప ఏ ఆసుపత్రులు ఉండేవి కావని, ఇప్పుడు ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో ఎకరం భూమి విలువ ప్రక్క రాష్ట్రాల్లో వంద ఎకరాలకు సమానమని, ఈ మాట తాను అనడడం లేదని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారన్నారు. కళలు గన్న బంగారు తెలంగాణ సాధించుకుంటున్నామని,0 ప్రభుత్వాన్ని దీవిస్తే మరింతగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా బెదరకుండా ఆరోగ్య సేవలు అందుతున్నాయని, అందుకు అనుగుణంగానే ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకున్నామన్నారు.

పటాన్‌చెరు నుండి హయత్ నగర్ వరకు మెట్రో రైలు అవసరం ఉందని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపిస్తే మొదటి శాసన సభ సమావేశాల్లోనే మెట్రో రైలు ఏర్పాటుకు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు. పటాన్‌చెరులో ఐటీ పార్క్ ఏర్పాటుకు త్వరలోనే చొరవ తీసుకోవాలని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు సూచిస్తామన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు నుండి ప్రజలు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారని, చివరి రోజైన గురువారం ఇంతటి కార్యసాధనకు తమ ప్రాణాలను అర్పించిన అమరులను స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. అమరుల త్యాగాల వల్లే బంగారు తెలంగాణ సాధ్యమైందని, అందరి దీవెనలతో తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశలో నడిపిస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తుందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం ఒక్కటే కాకుండా రాష్ట్రంలోని ప్రతి మూలన ప్రజల అవసరాలు, కష్టసుఖాలు ఆయనకు తెలుసన్నారు. దేశంలోనే మొట్టమొదటి మహిళా గిరిజన పాలిటెక్నిక్ కళాశాల పటాన్‌చెరులోనే ఉందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం అంటే మినీ ఇండియా లాంటిదని, ఎన్ని వేల మంది ఉన్నా వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మరిన్ని పరిశ్రమలు పటాన్‌చెరులో ఏర్పాటై మరెంతో మంది కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా పటాన్‌చెరు అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, సంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మైపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, యాదవరెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎర్రోళ్ల శ్రీనివాస్, గిడ్డంగుల సంస్థ చైర్మన్, కళాకారుడు సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.



దేశంలోనే అతి పెద్ద కాలనీని కొల్లూర్‌లో గురువారం ప్రారంభించిన తర్వాత లబ్ధిదారుకు ఇంటి తాళంచెవి అందిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్. ఫొటోలో మంత్రి కెటిఆర్, సిఎస్ శాంతికుమారి

## తెలంగాణలో అమలుచేయని కృషి వికాస్ యోజన
### నిధులు నిలిపేసిన కేంద్ర వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** రైతుల నిమిత్తం కేంద్రం విడుదల చేసిన నిధులను తెలంగాణ సర్కార్ ఖర్చు చేయకపోవడం వివాదాస్పదమవుతోంది. దీంతో సంబంధిత పథకానికి గాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధుల విడుదలను నిలిపివేసిన విషయం వెలుగులోక వచ్చింది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం అమలు నిమిత్తం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలంగాణ రాష్ట్రానికి నిధులు విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా 2014-15 నుండి 2019-20 ఆర్థిక సంవత్సరం వరకూ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలంగాణ రాష్ట్రానికి 895.68 కోట్ల రూపాయలను విడుదల చేసింది. అయితే ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 638.85 కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా 256.83 కోట్ల రూపాయలను ఖర్చు చేయ లేదు. అంతేకాకుండా ఖర్చు చేసిన నిధులకు వినియోగ ధృవపత్రాలు సైతం సమర్పించ లేదని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. తాము ఇచ్చిన నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవడం లేదని, ఖర్చు చేయకుండా ఉదాశీన వైఖరితో వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం తొలి రెండేళ్లలో మాత్రమే పూర్తి స్థాఇలో 315.56 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని, తదుపరి వరుసగా మూడేళ్ల పాటు నిధులు సంపూర్ణంగా వినియోగించకుండా మిగిలిస్తోందని తెలిపింది. అంతేకాకుండా ఈ నిధులను నిబంధనలకు అనుగుణంగా ఏ ఏ అవసరాలకు ఖర్చు చేశారో అనే విషయమై వినియోగ ధృవపత్రాలు కూడా అందలేదని స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి వాయిదా సొమ్ము విడుదల చేయడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది.

## రుతుపవనాల నేపథ్యంలో.. విత్తుకు సిద్ధంగా ఉండండి

### వరి కన్నా ఇతర పంటలే మేలు
### తక్కువ ఖర్చు, అధిక ఆదాయం
### రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజనుకు సంబంధించి పంటల సాగు విషయంలో తెలంగాణ రైతులను వ్యవసాయ శాస్త్రవేత్తలు అప్రమత్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించిన నేపథ్యంలో విత్తనాలు విత్తుకోవడానికి రైతులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వరి నార్లు పోసుకునేవారు స్వల్పకాలిక వరి వంగడాలను ఎంచుకోవాలన్నారు. అలాగే పత్తి విత్తనాలను జూలై 20వ తేదీ వరకూ, కంది పంటను అగస్టు 15వ తేదీ వరకూ, సోయాచిక్కుడును ఈ నెలాఖు వరకూ, మొక్కజొన్న, పెసర, మినుము పంటలను జూలై 15వ తేదీ వరకూ విత్తుకోవచ్చని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆముదాలు, సన్ ఫ్లవర్, ఉలవలను జూలై 31వ తేదీ వరకూ సాగు చేసుకోవచ్చని తెలిపారు. కాగా తెలంగాణలో వరి సాగు కన్నా ఇతర పంటలే మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి కింద ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులు తాయని ఉద్యాన శాఖ ఒక నివేదికలో వెల్లడించింది. ఎకరం పొలంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. సీతాఫలం సాగుకు ఎకరానికి 57,900 రూపాయలు ఖర్చవుతుండగా, దిగుబడి అయితే 65 నుండి 75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. అయితే సీతాఫలంపై ఎకరం పొలానికి 2.80 లక్షల రూపాయల మేర ఆదాయం వస్తుంది. దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి 2.20 లక్షల రూపాయలు మిగులుతుంది. అదే వరి పంటను సాగు చేస్తే ఎకరానికి నికర ఆదాయం 12,500 రూపాయలు మాత్రమే వస్తుందని తెలిపారు. వరి సాగుకు ఎకరానికి రోజుకు 60 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, 25 వేల రూపాయల వరకూ ఈ పంట సాగుకు ఖర్చవుతుంది. అలాగే పత్తి సాగుకు అయితే ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల మేర సాగు నీరు అవసరం ఉండగా, ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున ఖర్చువుతుంది. నికర ఆదాయం 14 వేల రూపాయలు రైతుకు మిగులుతుంది. అల్లం సాగుకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, సాగు వ్యయం 69 వేల రూపాయలు అవుతుందని, ఖర్చులు పోను నికర ఆదాయం 2,16,000 రూపాయలు ఉంటుందని, బెండకాయల సాగుకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, 50 వేల రూపాయలు ఖర్చవుతుండగా 1,03,000 రూపాయలు నికర ఆదాయం లభిస్తుంది. ఈ విధంగా పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు వంటి ఏ ఇతర పంటలు తీసుకున్నా వరి పంట కన్నా తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సంపాదించ వచ్చని వ్యవసాయ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## మూసివేత దిశగా పత్తి మిల్లులు

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పత్తి మిల్లులు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. యార్న్ ధరలు పెరిగి మల్టీ నేషనల్ కంపెనీల నుండి ఆర్డర్లు లేకపోవడంతో ఉన్న కొద్ది పాటి పత్తిని జిన్నింగ్, స్పిన్నింగ్ చేసేలా కన్పించడం లేదు. దీంతో సరుకు లేక మిల్లులు మూసేసుకుంటున్నారు. పెరిగిన పత్తి ధర, మార్కెట్‌లో యార్న్‌కు పడిపోయిన ధరలతో, కరెంటు బిల్లులు, సిబ్బంది వేతనాలు ఇచ్చే పరిస్థితి మిల్లు యజమానులకు కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో మిల్లులు నడిపితే కోటి నుండి 3 కోట్ల రూపాయల వరకూ నష్టం వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో మిల్లులను నడపపకుండా ఉంటే 50 లక్షల రూపాయల వరకూ సీజన్‌లో నిర్వహణ ఖర్చుల కింద చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. దీనికి తోడు పత్తి పెద్ద ఎత్తున మిల్లులకు వస్తే హమీలీల చార్జీలు వసూలు చేసుంటారు, అదే పత్తి రాని క్రమంలో వారికి గిట్టుబాటు కాదు. ఈ నేపథ్యంలో పత్తి మిల్లుల యజమానుల నుండి వేతనాల రూపంలో వసూలు చేస్తారు. ఈ భారం మిల్లర్లపై అదనంగా పడుతోందని చెబుతున్నారు. ఈ విధంగా ఒక్క ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు 40 పత్తి మిల్లులు ఉండగా, ఇందులో ఇప్పటికే 80 శాతం మేర మూతపడ్డాయి. ఫలితంగా సుమారు 1,600 మంది కార్మికులకు ఉపాధి లేకుండా పోయారని మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దక్షిణామూర్తికి వైభవంగా అభిషేకాలు

**శ్రీకాళహస్తి,జూన్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవుళ్ళతో ప్రతి రోజూ భక్తుల సందడే నందడి అన్నట్లు మారింది. సిరి సంపదల ప్రసాదానికి నిలయంగా మారింది.ఓ వైపు చదువులు,మరో ఆయుషు,ఇంకో వైపు శాంతి సౌఖ్యాలు, ఇంకొక వైపు సిరి పందలతో తుల తూగుటకు దేవుళ్ల వరాలు ప్రసాదిస్తున్నారు.ఈ నేపథ్యంలో గురువారం గురుదక్షిణామూర్తికి తల్లిదండ్రులు మొకరిల్లి మా 'బిడ్డలను చదువుల్లో రాణించేటట్లు 'వరం ప్రసాదించు స్వామి అన్నట్లు పూజలు జరిపారు.



**షోడషాభిషేకాలు:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మ కర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అర్చకులు నిరంజన్‌గురుకుల్, హేమంత్‌కుమార్‌పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమి తంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకు న్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంత మాత్రంగానే ఉన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చ కులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది.

# ఆగస్టు 1 నుంచి మెడికల్ కౌన్సెలింగ్

- 30 వరకు కొనసాగింపు
- జాతీయ సీట్లతోపాటు కామన్ కౌన్సెలింగ్‌కు సర్కార్ అంగీకారం.. కేంద్రానికి రాష్ట్ర సర్కార్ లేఖ

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఎంబీబీఎస్‌లో అడ్మిషన్లను ఇకపై ఒకేసారి నిర్వహించాలని నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసీ) నిర్ణయించింది. ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియను ఆగస్టు 1న ప్రారంభించి 30 వరకు పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇకపై సప్లిమెంటరీ బ్యాచ్‌లు ఉండవని నిర్ణయించింది. కొత్తగా రూపొందించిన మార్గదర్శకాలను గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్స్-2023 పేరుతో రూపొందించిన వాటిని వచ్చే ఏడాది నుంచి అమలు చేయనున్నారు. ఎన్ఎంసీ మార్గదర్శకాల ప్రకారం అన్ని ఎంబీబీఎస్ కోర్సులకు అకడమిక్ క్యాలెండర్‌ను నిర్ణయించింది. ఆగస్టు చివరి నాటికి అడ్మిషన్ల ప్రక్రియను తప్పకుండా పూర్తి చేయాలని పేర్కొంటూ విద్యా క్యాలెండర్‌ను రూపొందించింది. వైద్య విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో విఫలమైన వారికి అనుబంధ బ్యాచ్‌లను కూడా రద్దు చేసింది. మొత్తం కౌన్సెలింగ్ ప్రక్రియను ఒకేవేదికపైకి తీసుకురావడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రాష్ట్రాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. అవి కొలిక్కి వస్తే ఏకకాలంలో కౌన్సెలింగ్ ప్రక్రియ సాధ్యం అవుతుంది. ప్రస్తుతం 15 శాత ఎంబీబీఎస్ సీట్లకు కేంద్ర ప్రభుత్వం కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా.. మిగిలిన 85 శాతం సీట్లకు రాష్ట్రాలు కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తున్నాయి. పీజీ సీట్లలో మాత్రం 50 శాతం సీట్లకు కేంద్రం కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా.. మిగిలిన 50 శాతం సీట్లకు రాష్ట్రాలు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర కౌన్సెలింగ్ కోసం వేర్వేరుగా నమోదు చేసుకోవాలి. వారు దరఖాస్తు చేయాలనుకుంటున్న ప్రతి రాష్ట్రంలో వేర్వేరు ఫీజులు చెల్లించాలి అదేవిధంగా కౌన్సెలింగ్ కోసం భౌతికంగా రాష్ట్రాలకు వెళ్లాలి. అదే కామన్ కౌన్సెలింగ్ ద్వారా విద్యార్థులు ఒకే పోర్టల్‌లో దేశవ్యాప్తంగా సీట్లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని ఎన్ఎంసీ అధికారులు ప్రకటించారు.

**కామన్ కౌన్సెలింగ్ సిద్ధమేనంటున్న రాష్ట్ర ప్రభుత్వం**

ఆలిండియా కోటా సీట్లకు ఎన్ఎంసీ జాతీయ కౌన్సెలింగ్ నిర్వహించే తేదీల్లోనే రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి సిద్ధంగా ఉన్నట్టు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎంసీకి లేఖ రాసినట్టు సమాచారం. కౌన్సెలింగ్ నిర్వహించడానికి కనీసం నెల రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నందున ఆగస్టు నుంచి అయితే తమకు అభ్యంతరం లేదని పేర్కొన్నట్టు తెలిసింది. అయితే రాష్ట్రాల్లోని కన్వీనర్ కోటా సీట్లను కూడా జాతీయ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తామని.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలు అభిప్రాయాలు తెలపాని కోరుతూ ఇప్పటికే ఎన్ఎంసీ లేఖలు రాసింది.

# కొత్త పాస్‌పుస్తకాలకు రైతు బంధు

### 16 వరకూ వచ్చిన వాటికే అవకాశం

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూముల కొనుగోలు, అమ్మకాలకుసంబంధించి రిజిస్ట్రేషన్ అయి కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన వారికి రైతు బంధు పథకాన్ని వర్తింప చేయాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు రైతు బంధుకు దరఖాస్తు చేసుకునే వీలును కల్పించింది. ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీ నాటికి వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ పూర్తయి పట్టాదార్ పాస్ పుస్తకం పొందివారు ఈ సీజనులో రైతు బంధుకు అర్హులుగా ప్రకటించింది. అటువంటి వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లాల్లో అర్హులైన రైతుల నుండి వ్యవసాయ విస్తరణ అధికారులు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన వారే కాకుండా భూమి ఉన్నప్పటికీ ఇప్పటి వరకూ రైతు బంధు పథకాన్ని పొందని వారు సైతం దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పించింది. కాగా కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఇంకా నిర్ణయించ లేదు. అయితే రైతులు మాత్రం ఆలస్యం చేయకుండా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొంటున్నారు. పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాకు సంబంధించిన జిరాక్స్ కాపీలు తీసుకుని పని దినాల్లో మండల విస్తరణ అధికారుల వద్ద రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వెల్లడిస్తున్నారు.

## మూడు సహకార బ్యాంకులకు భారీ పెనాల్టీ
### షాక్ ఇచ్చిన రిజర్వ్ బ్యాంక్

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** రిజర్వ్ బ్యాంక్ మూడు బ్యాంకులకు షాక్ ఇచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వీటికి భారీ పెనాల్టీ విధించింది. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక సహకార బ్యాంక్ కూడా ఉండటం విశేషం. వీటిలో అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ మహేశ్ కో ఆపరేటివ్ బ్యాంక్, డోంబివ్లీ నగరి సహకార బ్యాంక్‌లు ఉన్నాయి. ఈ బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నిబంధనలు, మార్గదర్శకాలను అతిక్రమించిన నేపథ్యంలో భారీ పెనాల్టీలక గురయ్యాయి. డోంబివ్లీ నగరి సహకార బ్యాంక్‌కు 50 లక్షల రూపాయల మేర జరిమానా విధించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ మహేశ్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు 65 లక్షల రూపాయలు, అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్‌కు 6 లక్షల రూపాయల చొప్పున పెనాల్టీ విధించింది.

# కేంద్ర నిధులపై డబ్బా కొట్టుకుంటున్న కెసిఆర్

### బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం నింపిన బండి సంజయ్



**భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను సీఎం కేసిఆర్ తన స్వంత పేరు పెట్టి డబ్బా కొట్టుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోది దేశంలో ప్రజలందరికి కరోనా వాక్సిన్‌ను ఉచితంగా పంపిణీ చేస్తే కేసిఆర్ మాత్రం 90 ఎంఎల్ తీసుకుంటూ ఇంట్లో పడుకున్నాడని, కేసిఆర్ కారును ఫైనాన్స్, బ్యాంకులు తీసుకుపోయే రోజులు దగ్గర పడ్డాయని పెద్దఎత్తున ధ్వజమెత్తారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీజేపీ నియోజక వర్గ ఇంచార్జీ చందుపట్ల కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంకు హాజరైన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ముందుగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి నియోజక ఇన్‌చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అద్యక్షత వహించారు.

బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపీ అధిష్టానం ఆదేశాల మేరకు ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టి ఇప్పటి వరకు 35 లక్షల కుటుంబాలను కలసి దేశంలో ప్రధానమంత్రి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరించామన్నారు. దేశంలోని 10 కోట్ల మంది పేద కుటుంబాలకు ఉచితంగా గ్యాస్, 10 కోట్ల మందికి మరుగుదొడ్లు, 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తుండగా తెలంగాణ ప్రభుత్వం తాము ఇస్తున్నట్లు ప్రకటించు కుంటుందని విమర్శించారు. రైతు వేదిక, కమ్యూనిటీహాల్స్ నిర్మాణం, స్మశానవాటికలు, లైట్లు, రోడ్లు, గ్రామీణ సడక్ యోజన కింద రోడ్లు మంజూరు చేస్తే తెలంగాణ సీఎం మాత్రం తాను కేటాయించినట్లు ప్రకటించుకోవటంను ప్రజలు ప్రశ్నించాలని కోరారు. రామగుండం పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి మోడీ సింగరేణిని ప్రవేటీకరణ చేయమని ప్రకటించినా, సీఎం కేసిఆర్ మాత్రం సింగరేణి ఎన్నికల్లో గెలవటం కోసం బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

**రాష్ట్రమంతా నిరసన స్వరాలే..**

పోరాడి సాధించుకున్న, బలిదానాలతో దక్కించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు నిరసన స్వరాలు పెరిగిపోయాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మన నీరు, మన నిదులు, మన నియామకాలు అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసిఆర్ తొలుత దళిత సీఎంను చేస్తామని ప్రకటించి అధికార దాహంతో తానే సీఎంగా అవతారమెత్తి తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చి తన కుటుంబానికి మాత్రం రాష్ట్ర ధనంను కట్టబెట్టుతున్నారని ఆరోపించారు.

కెసిఆర్ వారి పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు మహిళలను వేధింపులకు గురి చేస్తున్నా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కన్నం యగేందర్, రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, ఉదయ్‌ప్రతాప్, నాగపూరి రాజమౌళి, చాడ రఘునాథరెడ్డి, వెన్నంపల్లి పాపయ్య, పట్టణ అధ్యక్షుడు సామల మదుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నకు రెక్కలు

### క్వింటాలు రూ.2 వేలకు చేరిన ధర
### ఇప్పటికే తక్కువ ధరకు అమ్మకున్న రైతులు

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** రైతుల వద్ద లేనప్పుడు మార్కెట్‌లో మొక్కజొన్నల ధర రోజు రోజుకూ పెరుగుతోంది. రాష్ట్రంలో మొక్కజొన్న క్వింటాలు గరిష్ట ధర 2 వేల రూపాయలకు పైగా పలుకుతోంది. ప్రస్తుతం స్వేచ్ఛా విపణిలో క్వింటా 1,970 రూపాయల చొప్పున పోటీ పడి మరీ వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో సూపర్ డీలక్స్ రకాలు క్వింటా 2 వేల రూపాయలు దాటే వీలుందని అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసి గోదాముల్లో నిల్వ ఉంచిన మొక్కజొన్నకు లాభాలు వస్తాయని అంటున్నారు.కాగా నెల క్రితం రైతుల వద్ద మొక్కజొన్న నిల్వ ఉన్నప్పుడు ధరలు పతనమయ్యాయి. క్వింటాలు 1,500 రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించింది. అయినా రైతులు నానా అవస్థలు పడి మొక్కజొన్నను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. క్వింటాలుకు హమాలీ చార్జి 60 రూపాయలు, లారీ మామూలు 10 రూపాయలు, తోలకం ఖర్చులు కలిపి మొత్తం 80 రూపాయల వరకూ రైతులకు ఖర్చయ్యాయి. ఖమ్మం, కొత్తగూడెం తదితర జిల్లాల్లో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాలు 1,965 రూపాయలకు కొనుగోలు చేసింది. ఈ విధంగానే ఖమ్మం జిల్లాలో 37 కేంద్రాల ద్వారా 64,300 టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసింది. అలాగే కొత్తగూడెం జిల్లాలో 11 కేంద్రాలను ఏర్పాట్లు చేసి తద్వారా 3,400 టన్నులు సేకరించింది. ఇప్పుడు క్వింటాలు 2వేల రూపాయలు దాటుతుందని వ్యాపారులు చెబుతున్నా, రైతుల వద్ద మాత్రం మొక్కజొన్న లేకుండా పోయింది. కేవలం దళారులు, వ్యాపారులు, ప్రభుత్వం వద్ద మాత్రమే మొక్కజొన్న నిల్వలు ఉండటంతో ఇప్పుడు వాటికే లాభాలు అని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

# 'భోళాశంకర్' నుంచి మరో గిఫ్ట్!

మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ ఫిల్మ్ మేకర్ మెహర్‌రమేష్ కాంబినేషన్‌లో వస్తున్న మొదటిసినిమా భోళాశంకర్.. ఇటీవల బోళా మ్యూజిక్ మానియా మొదలైంది..సినిమాలో మొదటిపాట విడుదల చేయగా అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమా నుంచి విడుదలచేసిన పోస్టర్లు అభిమానుల్లో, ఆడియెన్స్‌లో సినిమాపై హైప్ పెంచాయి.. ఇపుడు భోళాశంకర్ నుంచి మరో గిఫ్ట్ రెడీ



అయ్యింది.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. .ఈచిత్రం టీజర్ జూన్ 24న విడుదల కానుంది.. ఈసందర్భంగా విడుదల చేసిన చిరంజీవి కొత్త స్టిల్ సూపర్‌గా ఉంది.. బ్లాక్ జీన్స్, బ్లాక్ టీ షర్ట్ పై చెక్ షర్ట్ వేసిన మెగాస్టార్ వాకింగ్ స్టైల్, ఆ లుక్‌లో ఇంటెన్సిటీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి.. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. లిరికల్ వీడియోలో కొన్ని స్టెప్స్ చూపించినా, అవి వైరల్ అయ్యాయి. టీజర్ రిలీజ్ కోసం మెగాఫ్యాన్స్, ఆడియెన్స్ వెయిట్ చేస్తున్నారు. అనిల్ సుంకర ఎకెఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.కీర్తిసురేష్ చిరంజీవికి సిస్టర్‌గా కన్పించబోతోంది.. సుశాంత్ లవర్ బాయ్ తరహా పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# విజయ్ 'లియో' ఫస్ట్‌లుక్, లిరికల్ వీడియో

దళపతి విజయ్, లోకేష్ కనగరాజ్ క్రేజీ ప్రాజెక్టు లియో కోసం దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.. ఈసినిమా టైటిల్ పోస్టర్ పవర్‌ఫుల్ వీడియోలోవిజయ్ రగ్గడ్‌గా కన్పించారు. గురువారం విజయ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. పోస్టర్‌లో విజయ్ ఎవరినో స్లెడ్జ్‌హామర్‌తో కొడుతున్నట్టు వైల్డ్ అండ్ ఇంటెన్స్ అవతార్‌లో కన్పించారు.



దెబ్బ పడిన తర్వాత రక్తం, పళ్లు గాలిలో ఎగరటం చూడవచ్చు.. విజయ్ పక్కన హైనాను గమనించవచ్చు.. మొత్తం మీద పోస్టర్ లియో యాక్షన్‌లో ఎక్కువగా ఉంటుందని సూచిస్తోంది. విజయ్ బర్త్‌డే సందర్భంగా టీం ఫస్ట్‌సింగిల్ 'నా రెడీ' లిరికల్ వీడియోను కూడ విడుదల చేశారు. ఫుల్ బీట్స్‌తో ఉన్న ఈ పాట ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గామారింది.. 7స్క్రీన్‌స్టూడియోస్‌పై ఎస్‌ఎస్ లలిత్ కుమార్‌నిర్మిస్తున్నారు. జగదీష్ పళనిసామి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో భారీతారాగణం కన్పించనుంది.. విజయ్ సరసన త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సంజయ్ దత్, ప్రియా ఆనంద్, అర్జున్ ఫరా , గౌతమ్ మీనన్, మిస్కిన్, మన్సూర్ ఆలీఖాన్,మాథ్యూ థామస్, శాండీ మాస్టర్ తదితరులు నటిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 19న ఈచిత్రం విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

# శివ కార్తికేయన్ 'మహావీరుడు' సెకండ్ సింగిల్



హీరో శివకార్తికేయన్, 'మండేలా' ఫేం మనోన్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తున్న ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మహావీరుడు. శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు.. స్టార్‌డైరెక్టర్ శంకర్ కూతురు ఆదితి శంకర్ ఈసినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.. భరత్ శంకర్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా రెండో సింగిల్ 'బంగారుపేటలోన..'ను విడుదల చేశారు. బంగారుపేటలోన పాట బ్యూటిఫుల్ కంపోజిషన్‌తో ఇన్‌స్టెంట్‌గా కనెక్ట్ అవుతుంది. భరత్ ఈ పాటకు హై బీట్‌లను అందించి ఆదితిశంకర్‌తో కలిసి ఎనర్జిటిక్‌గా ఆలపించారు. ఈ పాటలో శివకార్తికేయన్, ఆదితి బ్యూటి ఫుల్ కెమిస్ట్రీనిపంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ, పంపిణీ సంస్థ ఏషియన్ సినిమాస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేయనుంది.. జూలై 14న ఈచిత్రంప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# 'నటరత్నాలు' పాటలు విడుదల

సుదర్శన్, రంగస్థలం మహేష్, అర్జున్ తేజ్ కీలకపాత్రలుగా నర్రా శివనాగు దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'నటరత్నాలు'.. ఇనయా సుల్తాన హీరోయిన్... మర్డర్ మిస్టరీ క్రైం థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రానిన ఎవరెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డాక్టర్ దివ్య నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌నుహైదరాబాద్‌లఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెదేపా మాజీఎమ్మెల్యే సీనియర్‌నేత యరపతినేని శ్రీనివాసరావు ఆడియో సిడిలను ఆవిష్కరించారు. దివ్యవాణి, డాక్టర్ పద్మ,



చికోటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. యరపతినేని మాట్లాడుతూ, గతంలో నేనుకొన్ని ఆడియో వేడుకలకు వచ్చానని, కర్నూలులో జరిగిన ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు చిత్రం వేడుక జరిగినపుడు లక్షమందికి పైగా హాజరయ్యారని, కానీ ఆసినిమాకు నాకు నచ్చలేదన్నారు. సమరసింహారెడ్డి, నరసింహనాయుడు,మిర్చి తరహా చిత్రాలంటే నాకు ఇష్టం అన్నారు. ఈచిత్రం బాగా నడుస్తుందని భావిస్తున్నానని అన్నారు. యూనిట్‌కు శుభాకాంక్షలు అంటూ తెలిపారు. నా బయోపిక్ ఎన్నికల ముందు కాదు తర్వాత రావాలని చెప్పానని, బాహుబలి బడ్జెట్ రేంజ్‌లో ఆసినిమా ఉంటుందన్నారు. కార్యక్రమంలోచికోటి ప్రవీణ్, డాక్టర్ పద్మ, సుప్రీంబాబు, రవికుమార్ చౌదరి, దర్శకుడు శివనాగు,నిర్మాత దివ్య, తదితరులు మాట్లాడారు.



# మేనేజర్‌తో విభేదాలు లేవు, ఇకపై విడిగా కెరీర్ సాగిస్తాం: రష్మిక మందన్న

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన మేనేజర్‌తోఇక కలిసి పనిచేయటం లేదనే విషయంపై మీడియాలోపలు కథనాలు వస్తున్నాయి. మేనేజర్‌తో విభేదాల కారణంగానే రష్మిక ఆయనతో వర్క్ చేయటం లేదంటూ టాక్ విన్పిస్తోంది. ఈనేపథ్యంలో రూమర్స్ పై రష్మిక స్పందించారు. తాము విడిగా పనిచేయాలని నిర్ణయించుకోవటం వెనుక ఎలాంటి గొడవలు లేవని తెలిపారామె.. ఆరోగ్యకర వాతావరణంలో కలిసి పనిచేశాం... పరస్పర ఒప్పందంతో విడిగా కెరీర్‌లో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నామన్నారు. ప్రొఫెషనల్‌గా ఉండే వాళ్లం కాబట్టి కలిసి వర్క్‌చేశామన్నారు. ఇపుడు అంతే హుందాగా విడిగా పనిచేయాలని అనుకుంటున్నామని రష్మిక, ఆమె మేనేజర్ తాజాగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

**యంగ్ హీరో శివ కందుకూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'మనుచరిత్ర'... ఇంటెన్స్ లవ్‌స్టోరీగా రూపొందిన ఈచిత్రంలో మేఘా ఆకాష్ ప్రియా వడ్లమాని, ప్రగతి శ్రీవాత్సవ్ కథనాయికలు. ప్రొద్దుటూరు టాకీస్ పతాకంపై ఎన్.శ్రీనివాసరెడ్డి నిర్మించారు.. భరత్ పెదగాని దర్శకుడిగా పరిచయంఅవుతున్నారు.. జూన్ 23న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈసందర్భంగా హీరో శివ కందుకూరి మీడియాతో మాట్లాడారు.**

## 'మనుచరిత్ర' కథలో భాగంగా ఫైట్స్, సీన్స్

**'మనుచరిత్ర' టైటిల్ వెనుక కథేంటి? మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

నేను టైటిల్ రోల్ ప్లే చేశా... నా పాత్ర పేరు మను.. అతడి ఏడెనిమిదేళ్ల జీవితాన్ని సినిమాలో చూపిస్తున్నాం..అందుకే మనుచరిత్ర అనే టైటిల్ యాప్ట్ అన్పించింది. ట్రైలర్‌లో చూపించినట్టు మను క్యారెక్టర్‌లో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయి. ఒక కాలేజీ స్టూడెంట్ ఎందుకుఅలా అయ్యాడనేది మేం చెబుతున్నాం.. అందులో బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ చెప్పే ప్రయత్నం చేశాం.. మనం కొత్తగా ఏ ప్రేమకథను చెప్పలేం,, నేపథ్యమే కథను కొత్తగా మారుస్తుంది. వరంగల్ గూండాయిజం నేపథ్యంలో దర్శకుడు కథ రాశారు.. అందరూ రిలేట్ చేసుకునేలా క్యారెక్టర్ ఉంటుంది. అలాగే చాలా షేడ్స్ ఉంటాయి.



**మీరు ఇప్పటి వరకు చేసినవి సాఫ్ట్ క్యారెక్టర్లు.. ఇందులో రఫ్ క్యారెక్టర్ చేశారు, ప్రిపరేషన్ ఏమైనా?**

క్రెడిట్ అంతా దృకుడు భరత్‌గారికి ఇవ్వాలి.. నాకు ఫస్ట్‌టైమ్ స్టోరీ నెరేట్ చేసినపుడు మూడు గంటలు చెప్పారు.. ప్రతిదీ డిటైలింగ్‌గా నేరేట్ చేశారు.. షాట్ మేకింగ్, కెమెరా యాంగిల్స్ మంచి క్లియర్‌గా చెప్పారు.. దర్శకుడిగా ఆ క్లారిటీ ఉన్నపుడు యాక్టర్స్ వర్క్ ఈజీ అవుతుంది.. ఆయన అంత వర్క్‌చేసినా, ఏ రోజూ మీరు ఇలాగే చేయాలని చెప్పలేదు.. నాకు ఫ్రీడమ్ ఇచ్చారు. షూటింగ్‌స్టార్ట్ చేయటానికి 30 రోజుల ముందు మేనరిజమ్, యాస విషయాల్లో ఓ డెసిషన్ తీసుకున్నాం.. వర్క్‌షాప్ చేశాం.

**మీ ముందు సినిమాల్లో ఇంత మది హీరోయిన్లు లేరు.. ఈసినిమా బడ్జెట్ కూడ ఎక్కువ అయిందనుకుంటా?**

అవును. ఇంతకుముందు సినిమాల్లో ఇంత మంది లేరు. .క్యారెక్టర్ పరంగా మేం వెళ్లాం.. బడ్జెట్ అంటే శ్రీనివాసరెడ్డిగారు ఇంతలో సినిమా తీయమని ఎపుడూ చెప్పలేదు.. కథకు అవసరం అంటేఎపుడూ నో చెప్పలేదు.. దర్శకుడికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వటంతో బాగా తీశారు.. ఎక్కడా ఓవర్‌ద టాప్ తీయలేదు..ఇంత మంది అమ్మాయిలు ఉన్నా గ్లామర్ యాడ్ చేయాలని ఎవరిని పెట్టలేదు.. డబుల్‌మీనింగ్ డైలాగులు లేవు.. ఫ్యామిలీతో కలిసి సినిమాచూడొచు .. నేను అది బలంగా చెబుతా..

**ముగ్గురు హీరోయిన్లను తీసుకోవటానికి గల కారణం?**

సినిమాలో క్రైమ్ ఎలిమెంట్ కూడ ఉంది. ఆ బ్యాక్‌డ్రాప్ చెప్పటానికి ఒక లవ్‌స్టోరీ ఉపయోగపడింది.. ఒక అమ్మాయితో సినిమాచేస్తే ఆ ఇంట్రెస్ట్ వచ్చేది కాదేమో.. ఒక్క ప్రేమకథతో అంత ఇంటెన్స్ రాదేమో.

**సినిమా చూసి మీ నాన్నగారు ఏమన్నారు?**

కంఫర్ట్‌జోన్ నుంచి బయటకు వచ్చి పనిచేశానని అన్నారు. అది కాంప్లిమెంట్.. కొత్త హీరోకి ఇలాంటి చాన్స్ రావటం అరుదు

**ఈచిత్రాన్ని గత ఏడాదే రిలీజ్ చేయాలని అనుకున్నారట కదా?**


సెప్టెంబర్ 9న అనుకున్నాం.. విడుదలకు రెండు వారాల ముదు పది రోజుల ఫుటేజ్ మిస్ అయ్యిందని గుర్తించాం.. ఫుటేజ్ స్టోరేజ్ థర్డ్‌పార్టీ వాళ్లకు ఇచ్చాం.. అప్పటికీ నేను వేరే సినిమా షూటింగ్ చేస్తున్నా... అందువల్ల లేట్ అయ్యింది... ఫారిన్ పంపిస్తే కొంత రికవర్ చేశారు.. తర్వాత మళ్లీ షూట్ చేశాం. మధ్యలో భూతద్ధం భాస్కర్ నారాయణ చేశా.. అదికూడ విడుదలకు రెడీ అయ్యింది. ఈసినిమాను శ్రీ విజయ ఫిల్మ్స్ నవీన్‌గారు, టేకోవర్ చేశారు.ఆయన జూన్29న రిలీజ్ చేయాలనుకున్నారు.. ఇపుడు ఇద్దరు నిర్మాతలనుకూర్చొబెట్టి మాట్లాడా... అందరం కలిసి ముందు ఈసినిమా రిలీజ్ చేయాలనుకున్నాం.

**మీ తదుపరి ప్రాజెక్టులు?**

భూతద్ధం భాస్కర్..రెడీగా ఉంది.. మార్చి 31న విడుదల చేయనున్నాం.. సీజీ వర్క్ వల్ల డిలే అయ్యింది. త్వరలో ఆ సినిమా వస్తుంది.

# 'సుందరం మాస్టర్' ఫస్ట్‌లుక్

హర్ష చెముడు, దివ్య శ్రీపాద తారాగణంగా ఆర్‌టిటీమ్ వర్క్స్, గోల్ డెన్ మీడియా బ్యానర్లపై కల్యాణ్ సంతోష్ దర్శకత్వంలో రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మాతలుగా రూపొందుతున్న చిత్రం సుందరం మాస్టార్.. సుందరం అనే టీచర్ చుట్టూ నడిచే కథ ఇది. తను గవర్నమెంట్ టీచర్,.సోషల్ స్టడీస్ బోధిస్తుంటాడు.. అయితే మిర్యాల మెట్ట అనే మార్మూల పల్లెలోఇంగ్లీషు టీచర్‌గా వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది.. అందులో అన్నీ వయసులవారు, ఇంగ్లీషు నేర్చుకోవటానికి విద్యార్థులుగా వస్తారు. మరి సుందరం మాస్టార్ వారికెలా ఇంగ్లీషును బోధింరచారు. అనేవిషయం తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు వెయిట్ చేయాల్సిందే మరి.. సుధీర్‌కుమార్ కుర్రుతో కలిసి మాస్ మహారాజా రవితేజ ఈచిత్రాన్నినిర్మించటం విశేషం.. గురువారం ఈసినిమా ఫస్ట్‌లుక్‌ను రవితేజ విడుదల చేశారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.. త్వరలో మరిన్ని అప్‌డేట్స్‌నుమేకర్స్ తెలియజేయనున్నారు.



# 'అశ్విన్స్'తో ఆడియెన్స్‌కు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్: బివిఎస్‌ఎన్ ప్రసాద్

శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై డిఫరెంట్ సినిమాలన ప్రేక్షకులకు అందిస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్‌ఎన్ ప్రసాద్.. ఈ ఏడాది విరూపాక్ష వంటి మిస్టికల్ థ్రిలర్‌తో బ్లాక్‌బస్టర్‌అందుకున్నారు. ఇపుడు జూన్ 23న మరో హారర్ థ్రిల్లర్ అశ్విన్స్ అనే చిత్రాన్ని అందిస్తున్నారు.. వెర్సటైల్ యాక్టర్ వసంత్ రవి హీరోగా నటిస్తున్నారు. సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ అశ్విన్స్ కు తరుణ్ తేజ దర్శకత్వం వహించారు. విమలారామన్ కీలకపాత్రలో నటించారు. ఈసందర్భంగా మీడియాతో మేకర్స్ మాట్లాడారు. నిర్మాత ప్రసాద్ మాట్లాడుతూ, హారర్ జోనర్‌లో



తరుణ్ తేజ్‌తో కలిసి మా అబ్బాయి బాపినీడు అశ్విన్స్ సినిమాను చేశారన్నారు.. విమలారామన్‌తో మా బ్యారన్‌కు మంచి అనుబంధం ఉందన్నారు. వసంత్‌రవి చాలా బాగా చేశాడని అన్నారు. విజువల్స్ వండర్‌ఫుల్‌గా ఉన్నాయని,జూన్23న రిలీజ్ అవుతుందన్నారు. ఆడియెన్స్‌కు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందన్నారు. దర్శకుడు తరుణ్ తేజ్ మాట్లాడుతూ, ప్రసాద్‌గారికి ముందుగా ధన్యవాదాలు అనానరు. ఈసినిమా కాన్సెప్ట్‌తో ముందుగా ఓ షార్ట్‌ఫిల్మ్‌ను లాక్‌డౌన్‌టైంలో చేశానని తెలిపారు. దాన్ని చూసిన బాపినీడుగారు ఫోన్‌చేసిఅదే కాన్సెప్ట్‌ను సినిమాగా చేద్దామని అడిగారని అన్నారు. వీరిద్దరి సహకారంతో అశ్విన్స్‌సినిమాను అనుకున్నట్టుగా అనుకున్న సమయంలో పూర్తిచేశానని తెలిపారు. ప్రేక్షకులకు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుందన్నారు. కార్యక్రమంలో నటి విమలారామన్,వసంత్‌రవి తదితరులు మాట్లాడారు.

# నిఖిల్ 'స్పై' పవర్ ప్యాక్డ్ ట్రైలర్

పాన్‌ఇండియా హీరో నిఖిల్ సిద్ధార్థ్, ఐశ్వర్యమీనన్ జంటగా నటించిన పాన్‌ఇండియా సినిమా 'స్పై'..ఈచిత్రం ట్రైలర్‌ను గురువారం యూనిట్ విడుదల చేసింది.. యూట్యూబ్‌లో ట్రెండింగ్ అవుతోంది.. స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణం వెనుక ఉన్న మిస్టరీ నేపథ్యంలో ఈసినిమా రాబోతోంది..ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిని రేకెత్తిసో్తంది.. ఇప్పటికే విడుదలైన ప్రచార కార్యక్రమాలకు అనూహ్య స్పందన వచ్చింది..సత్యం మాల్‌లోని ఏషియన్ అల్లు



అర్జున్ సినిమాస్‌లో జరిగిన కార్యక్రమంలో హీరో నిఖిల్ సిద్ధార్థ్‌మాట్లాడారు.. ఉదయం రిలీజ్ అవ్వాల్సిన ట్రైలర్ సాయంత్రం విడుదలైనందుకు క్షమించాలని అన్నారు.. 20 రోజుల నుంచి మా టీంనిద్రలేకుండా పనిచేస్తోందని అన్నారు.. అనుకున్న కథను అనుకున్నట్టుగా చాలాబాగా తీశామన్నారు. సినిమా బాగుంటుందనే నమ్మకంతో బయ్యర్లంతా హ్యాపీగా ముందుకొచ్చారన్నారు.. కార్యక్రమంలో ఐశ్వర్యమీనన్, నటి సానియా, సిఇఒ చరణ్‌తేజ్, సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల,నటుడు అభినవ్ గోమటం తదితరులు మాట్లాడారు.

# 'మా'తో చేతులు కలిపిన బాలీవుడ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్

మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) ఇపడు సరికొత్త మైలురాయిని చేరుకుంది. అన్ని చిత్ర పరిశ్రమలను ఏకం చేసే మిషన్‌ను అధ్యక్షుడు విష్ణు మంచు ప్రారంభించారు.. అందులో భాగంగా మా అధ్యక్షుడు విష్ణు మంచు , కోశాధికారి శివబాలాజీ కలిసి జూన్ 17న ముంబై




వెళ్లి బాలీవుడ్ ఆర్టిస్ట్ అసోసియేషన్‌ను కలిసి రెండు అసోసియేషన్‌లు కలిసికట్టుగా ఉండాలి అనే ప్రతిపాదనను ఉంచారు.. దానికి హిందీ పరిశ్రమ అంగీకారం తెలిపింది.. మా, 'సినిటా' (హిందీ చలనచిత్ర మరియు టివి అసోసియేషన్) ఒక ఒప్పందపై సంకాలు చేశాయి.. ఈ ఒప్పందం తెలుగు చిత్ర పరిశ్రమలోని కళాకారులు, బాలీవుడ్ సోదరుల మధ్య సోదరభావానికి నాంది పలకనుందని అంఉటన్నారు.

# యూత్‌ఫుల్ ఫన్ ఓరియెంటెడ్‌గా 'మా ఆవారా జిందగీ'

ఆవారా కుర్రోళ్లు ప్రేక్షకులను ఎలా ఎంటర్‌టైన్ చేశారనే కథాంశంతో తెరకెక్కినచిత్రమే ' మా ఆవారా జిందగీ'.. బిగ్‌బాస్‌శ్రీహాన్, ముక్కు అజయ్, డీ చెర్రీ, జస్వంత్, షియాజీ షిండే నటీనటులుగా దేపా శ్రీకాంత్‌రెడ్డి దర్శకత్వంలో విభా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మాత నంద్యాల మధుసూధన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 100శాతం ఫన్ 0శాతం లాజిక్ మూవీ . ఈచిత్రానికి కంభంపాటి విజయ్‌మార్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రతీక్‌నాగ్ సంగీతం అందిస్తున్నారు. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 23న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది. చిత్ర దర్శకుడు దేపా శ్రీకాంత్‌రెడ్డి



మాట్లాడుతూ, హైదరాబాద్‌లో నలుగురు ఆవారా కుర్రాళ్లు పనులు ఎలా ఉండబోతున్నాయి. ఆ పనులకు కామెడీ ఎలా లింక్ చేశారు. అనేఫన్ ఒరియెంటెడ్ యూత్‌ఫుల్ కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రమన్నారు. నేటితరం ఆడియెన్స్ మెచ్చే కథ ఎంచుకుని దానికి కావాల్సినంత ఫన్ యాడ్ చేశామన్నారు. సినిమా చూస్తున్న ప్రతిఒక్కరికీ ఎకడ్కా బోర్ కొట్టకుండా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలిపారు. జూన్ 23న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో బిగ్ బాస్ ఫేమ్ శ్రీహన్, నటుడు అజయ్, నటుడు చె ర్రీ, మహేందర్‌నాథ్ తదితరులు మాట్లాడారు.

# కాటుక కన్ను దాటుతోంటే..



▸ కడిగిన ముఖానికి మాయిశ్చరైజర్ రాసేప్పుడు కళ్ల కింది ప్రాంతాన్ని వదిలేయండి. తర్వాత ఒక టిష్యూతో కళ్ల చుట్టూ నూనెలు లేకుండా అద్దాలి. ఇయర్ బడ్ లేదా దూదితో కాటుక రాసే ప్రాంతాన్ని నెమ్మదిగా తుడిచి, అప్పుడు కాటుక రాస్తే సరి.

▸ స్మడ్జ్ ఫ్రీ రకాలు మార్కెట్‌లో బోలెడు. అవీ పని చేయడం లేదని వాపోయే అమ్మాయిలే ఎక్కువ. కనుక కింది భాగంలో కాంపాక్ట్ పౌడర్‌ని అద్దాక కాటుక రాసి చూడండి. ఫలితం ఉంటుంది.

▸ కాటుక అద్దే ముందు ప్రైమర్‌ను కళ్ల చుట్టూ రాయండి. కాటుక కరిగే సమస్య చాలావరకూ ఆగిపోతుంది.

▸ కాటుక ఎక్కువగా కనుమూలల్లోనే కరుగుతుంది. కాబట్టి, మూలల్లో పలుచగా.. మధ్యలో మందంగా ఉండేలా రాయండి. లుక్ బాగుంటుంది, కళ్ల నిండా అవుతుందన్న సమస్య ఉండదు. ❑

# మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా..



మంత్రగత్తెవంటూ.. అవమానించి అమానుషంగా దాడికి పాల్పడితే ప్రాణాలకు తెగించి మైళ్లదూరం పరుగెత్తారామె. అప్పుడామె పేరు చుట్నీ మహాతో, రెండు దశాబ్దాల తర్వాత అదే ఊరి జనంతో చుట్నీ దేవిగా ప్రశంసలందుకుంటున్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడి పద్మశ్రీ పుస్కారాన్నీ అందుకున్నారు.

చుట్నీ పుట్టింది పేదకుటుంబంలో. ఝార్ఖండ్‌లోని భోలాది గ్రామానికి చెందిన ఈమెకి అక్కడ చాలామంది వల్లేనే బాల్య వివాహమైంది. రెండు పదుల్లోపే ముగ్గురు పిల్లలు పుట్టారు. ఆ గ్రామంలో మంత్రవిద్యలు, మూఢనమ్మకాలూ ఎక్కువ. బంధువులమ్మాయి అనారోగ్యానికి చుట్నీ మంత్రాలే కారణమంటూ ఆరోపించారంతా. భూతవైద్యుడు ధృవీకరిస్తే చుట్నీని నిలదీశారు. తనకే పాపం తెలీదన్నా. ఎవరూ నమ్మలేదు. రూ.500 అపరాధం చెల్లించమన్నారు గ్రామ పెద్దలు.

**ఒంటరిగా...** ఊరంతా అవమానిస్తుంటే చేయూతనివ్వాల్సిన భర్త, అత్తమామలు చుట్నీని దూరం పెట్టారు. మరుసటి రోజు కూడా ఆ అమ్మాయి ఆరోగ్యం కుదుట పడకపోవడంతో.. ఆ రాత్రి గ్రామస్తులు మూకుమ్మడిగా చుట్నీని ఇంట్లోంచి బయటకు లాగారు. 'నాపై దాడి చేశారు. తూలనాడారు. చంపడానికీ ప్రయత్నించారు. ఒంటరిని చేసి దాడి చేయడంతో ఒళ్లంతా గాయాలయ్యాయి. ఆ రాత్రిని జీవితంలో మరవలేను. అక్కడే ఉంటే చంపేస్తారని అర్థమైంది. అడుగేయడానికి శక్తి లేకపోయినా పిల్లలను బతికించుకోవడం కోసం పరుగు ప్రారంభించా. ముగ్గురు పిల్లలతో మైళ్ల దూరం ప్రయాణించా' అంటుందామె.

**నీడ కోసం.....** ఊరి నుంచి బయట కొచ్చిన చుట్నీ ప్రాణాలు అరచేతపెట్టుకొని నదిని దాటింది. మొదట బంధువులింటికి వెళ్లాను. వాళ్లు నీడనివ్వలేమన్నారు. అక్కడి నుంచి 35 కిలోమీటర్ల దూరంలోని పుట్టింకి వెళ్లాను. కానీ నావల్ల వారికి ప్రమాదం జరగకూడదనుకున్నా. అయితే చేతిలో పిల్లలతో ఎక్కడికెళ్లాలో తెలియక అక్కడే ఉండిపోయా. కొద్ది రోజులకే అమ్మ చనిపోయింది. దాంతో గ్రామశివారులో ఓ చెట్టు కింద చిన్న గుడిసె వేసుకుని పిల్లలతో ఉన్నా. కూలిపనులు చేసి పిల్లలను పోషించేదాన్ని. నెలలు గడిచాయి. నా సమస్యకు పరిష్కారం కోసం ఫ్రీ లీగల్ ఎయిడ్ కమిటీ' సభ్యులను కలిశా. అక్కడ మీడియా వల్ల బయటి ప్రపంచానికి నా గురించి తెలిసింది. నా జీవితాన్ని నేషనల్ జాగ్రఫిక్ ఛానెల్‌లో డాక్యుమెంటరీ చేశారు. సోషల్ అండ్ హ్యూమన్ అవేరేనెస్ ఎన్జీవో వాళ్లు వచ్చి నన్ను ప్రచారానికి తీసుకెళ్లడంతో బయటి ప్రపంచం తెలిసింది. మంత్రగత్తెల పేరుతో హత్యలకు గురవుతున్న, లేనిపోని ఆరోపణలతో ఊరి నుంచి వెలికి గురవుతున్న నాలాంటివారు చాలా మందే ఉన్నారని గుర్తించా. ఈ మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడాలనుకున్నా. సామాజిక మార్పు వచ్చినప్పుడే నాలాంటి వారు అందరిలా జీవించగలరని అర్థమైంది. చట్టపరంగానూ పరిష్కరణకు ప్రయత్నించా. ఎన్జీవో సహకారంతో గ్రామాలన్నీ తిరిగి నాలాంటి వారిని గుర్తించి వారి వద్ద ఫిర్యాదులు తీసుకొనేదాన్ని. చట్టపరమైన రక్షణే కాకుండా వారికి స్వయం ఉపాధి శిక్షణ అందేలా కృషి చేశా. కౌన్సెలింగ్‌తో పాటు ఆశా పునరావాస కేంద్రాన్ని ప్రారంభించి నీడను కల్పించా. ఇప్పటివరకు 500 మందికి పైగా స్త్రీలకు రక్షణ కల్పించా. ఈ ప్రచారం ఇంకా కొనసాగుతూనే ఉంది అంటూ చెబుతున్న చుట్నీ మహాతోను ఇప్పుడంతా చుట్నీ దేవి అని పిలుస్తున్నారు. తన సేవలకుగాను 2021లో పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారీమె. చుట్నీ. జీవితచరిత్రను బాలీవుడ్‌లో 'కాలా సచ్' (ది డార్క్ ట్రూత్) చిత్రంగా మలచారు. ❑



# వన్నె తెచ్చే వెదురు



పచ్చ దనాన్నీ, ప్రకృతినీ ఇష్టపడని వారుండరు. అందుకే నేమో! ఆధునికత తెచ్చిన సౌకర్యాలు ఎన్నున్నా పర్యావరణ హితమే తమ అభిమతం అంటున్నారు. ఈ తరం మగువలు. అలా ఒకప్పుడు వాడిన వెదురు తట్టలూ, బుట్టలకూ వంటింట్లో చోటిస్తున్నారు. తయారీదారులు కూడా వీరి మక్కువ చూసి ఎన్నెన్నో డిజైన్లలో వంట పాత్రల్నీ అందుబాటులోకి తెచ్చేశారు. వీటిల్లో కొన్ని మోమోలు వంటి స్టీమ్డ్ వంటకాలు తయారీకి ప్రత్యేకమైనవి అయితే, మరికొన్ని చపాతీలూ, రోటీలూ.. వంటి పదార్థాలను తాజాగా ఉంచడం కోసం చేసినవి ఇవి. మీకూ నచ్చాయా మరి. ❑

# కాలేజీలో అడుగుపెడుతుంటే..

పదోతరగతి దాటి పిల్లలు కాలేజీలో చేరే సమయం. వారు కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టే ముందు వారి సందేహాలు తీర్చి, భయాందోళనలను అమ్మా నాన్నలే దూరం చేయాలని చెబుతున్నారు నిపుణులు.

యుక్తవయసు పిల్లలకు కొత్త వాతావరణంలోకి వెళుతున్నప్పుడు అక్కడ ఎటువంటి వ్యక్తులుంటారో, చదువెలా కొనసాగుతుందోననే భయం ఉంటుంది. స్నేహితులు, తల్లిదండ్రులకు దూరంగా ఉండాలి. అప్పటివరకు అమ్మానాన్న చేయూత అలవాటై, ఇకపై తమకు తాము సొంతంగా అడుగులేయాలనే ఆలోచన వారిని ఒత్తిడికి గురిచేస్తుంది. ఒవైపు కాలేజీలో చేరుతున్నామనే ఉత్సాహం ఉన్నా, మరోవైపు భయాందోళనలు వారిని అయోమయానికి గురిచేస్తాయి. వీటి నుంచి పిల్లలను ముందుగా దూరం చేయగలగాలి. వారెళుతున్న కొత్తప్రాంతాన్ని అర్థంచేసుకోవడం నుంచి, అక్కడి వారిని అవగాహన చేసుకోవడమెలాగో పిల్లలకు చెప్పడానికి ప్రయత్నించాలి.

**చర్చించి..** స్కూల్ పిల్లలను అవసరమైతే భయపెట్టి చదువువైపు మళ్లించొచ్చు. కాలేజీ స్థాయిలో వారితో స్నేహపూర్వకంగా మాత్రమే మెలగాలంటున్నారు నిపుణులు. పెద్దవాళ్లం, మేము చెప్పిందే పిల్లలు వినాలనే తీరుతో ఉండటం సరైనది కాదంటున్నారు. అనునయంగా మాట్లాడి వారి ఆలోచనలు, లక్ష్యాలను తెలుసుకోవాలి. పిల్లలతో చర్చించి వారి మనసులో దాగున్న భయాందోళనలను బయటంకు తేగలగాలి. పిల్లల మనసును పంచుకొనే స్నేహితుల్లా మారాలి. అప్పుడే ఏ సమస్య వచ్చినా తల్లిదండ్రులు పరిష్కరిస్తారనే భరోసా పిల్లల్లో మొదలవుతుంది. ఏ సమస్యనైనా పరిష్కారం కోసం అమ్మా నాన్నతో పంచుకోవడానికి వెనుకాడరు. ఆ నమ్మకం వారిని ఒత్తిడికి లోనవ్వనివ్వదు.

**ఆర్థికపరంగా..** చిన్నప్పటి నుంచి పిల్లలకు డబ్బు విలువ తెలిసేలా పెంచాలి. అప్పుడే కాలేజీస్థాయిలో ఏయే అవసరాలకు ప్రాధాన్యత దేనికి ప్రాముఖ్యతనివ్వాలనే దానిపై అవగాహన ఉంటుంది. తమ చదువు వెనుక తల్లిదండ్రుల కష్టాన్ని తెలుసుకోగలుగుతారు. వారికి అడుగడుగునా పొంచి ఉండే సైబర్ రాక్షసుల గురించి అవగాహన కలిగించాలి. ఆ తర్వాత



భాషాభేదంతో తరగతిలో పాఠాలను అనుసరించలేక చదువులో వెనకబడతే కించపరచకూడదు. సమస్యను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రయత్నించాలి. ప్రోత్సహించి ముందడుగు వేయించాలి. ఆ ధైర్యమే వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపి లక్ష్యాన్ని సాధించేలా చేస్తుంది. ❑

# ఇడ్లీ బజ్జీ



ఉదయం అల్పాహారంలో చాలామంది ఇడ్లీ తింటారు. సాయకాలంపూట స్నాక్స్‌లా బజ్జీల్లాంటివి ఇష్టపడుతుంటారు. అయితే ఈ రెండిటినీ కలిపి తింటే ఎలా ఉంటుంది? ఇడ్లీ కూడా బజ్జీలు వేసుకోవచ్చు. ఒక్కోసారి ఇడ్లీ మిగిలిపోతుంటాయి. అలాంటి సమయంలో ఇలా ట్రై చేసి చూడండి.

**కావాల్సినవి :** ఇడ్లీలు-నాలుగు (నిలువుగా ముక్కలుగా కోసి పెట్టుకోవాలి), శనగపిండి-అయిదు చెంచాలు, బియ్యపిండి-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, కారం, జీలకర్ర పొడి, వాము-అరచెంచా చొప్పున, వంటసోడా చిటికెడు, నూనె-వేయించడానికి సరిపడా.

**తయారీ :** గిన్నెలో శనగపిడి, బియ్యపిండి, ఉప్పు, కారం, వాము, జీలకర్ర పొడి, వంటసోడా వేసి, తగినన్ని నీళ్లు పోసి బజ్జీ పిండిలా కలిపి పక్కన పెట్టుకోవాలి. స్టవ్ వెలిగించి కడాయి పెట్టి నూనె పోయాలి. ఇది వేడయ్యాక ఇడ్లీ ముక్కలను బజ్జీపిండిలో ముంచి కాగుతున్న నూనెలో వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. టేస్టీ ఇడ్లీ బజ్జీలు రెడీ. వీటిని టొమాటో సాస్‌తో తింటే చాలా బాగుంటాయి.

## చెలి చిట్కా



లోహంతో తయారైన టీ వడపోసే ఫిల్టర్ వాడుతున్నారా? ఒక్కోసారి దాని రంధ్రాలు పూడిపోతాయి. అలాంటపప్పుడు దాని స్టావు మంట మీద కాసేపుంచి గట్టిగా విదిలిస్తే చాలు శుభ్రమైపోతుంది. ❑

# అభిప్రాయం నచ్చకపోతే !

భార్యాభర్తలు ఒక్కటే. అలాగని మాట, ఆలోచనలు ఒకేలా ఉండాలనేం లేదు. కానీ ఇద్దరి మధ్యా దూరం పెరగడానికి మాత్రం ఇవే చాలా సార్లు కారణమవుతాయి. కాబట్టి ..

▸ అవతలి వ్యక్తి చెప్పింది నచ్చకపోతే తిరస్కరించడంలో తప్పు లేదు. కానీ వాదులాడుకోవద్దు. అలాగని నచ్చకపోయినా నటిస్తూ వస్తే అదీ ఒత్తిడి పెంచి, అవతలి వ్యక్తిపై వ్యతిరేకతకు దారి తీయొచ్చు. కాబట్టి, మధ్యే మార్గాలను ఆలోచించండి.

▸ బంధం అనేది ఆట కాదు. కాబట్టి, వాదనల్లో గెలవడానికి ప్రయత్నించకండి. అవతలి వ్యక్తి ఏదో అన్నారని మీరూ నాలుగు మాటలు అనేస్తే అహం



శాంతిస్తుంది. కానీ అది మనం ప్రేమించే వ్యక్తిని దూరం చేయొచ్చు. కాబట్టి, మీ దృష్టి ఎప్పుడూ సమస్యను సామరస్యంగా పరిష్కరించడంపైనే ఉండాలి.

▸ కోపం ఎంత చెడ్డది? మనసు, మెదడు రెంటిపైనా అధిపత్యం చెలాయిస్తుంది. మాట జారనివ్వగలదు. పర్యవసానం.. ఎదుటి వ్యక్తి మనసుకి గాయం. కోపం వచ్చిందనుకోండి. వెంటనే ప్రశ్నించక ముందు మిమ్మల్ని మీరు శాంత పరచుకోండి. కోపమంతా తగ్గిందన్నాకే ఈ విషయంపై మాట్లాడండి.

▸ ఏదైనా నచ్చకపోవడానికి కొన్నిసార్లు గతమూ కారణమవొచ్చు. ఒక విషయంపై అవతలి వ్యక్తి సంయమనం కోల్పోతున్నారంటే దాన్ని పదేపదే చర్చించకపోవడమే మేలు. తర్వాత నెమ్మదిగా విష యాన్ని తెలుసుకోండి. అవసరమైతే దాన్నుంచి వాళ్లని బయటపడేయగల మార్గాన్ని అన్వేషించండి. ❑

# ఎక్సర్‌సైజ్ తర్వాత ఏం తినాలి?

ఆరోగ్యం కోసం వ్యాయామం తప్పనిసరి. మరి ఎక్సర్‌సైజ్ చేశాక తినొచ్చా లేదా? ఎంత సేపు ఆగాలి? ఇలా చాలా అనుమానాలుంటాయి. కొంతమంది డైటింగ్ అనీ కసరత్తుల తర్వాత తినరు. అది సమస్యను ఇంకా పెద్దది చేయగలదు కాబట్టి.

◆ శరీరానికి గ్లైకోజన్ ఇంధనం లాంటిది. వ్యాయామం సమయంలో ఇది ఖర్చైపోతుంది. దీన్ని వృద్ధి చేసుకోవాలన్నా ఎముకల్లోని ప్రొటీన్‌ను పెంపొందించుకోవాలన్నా దేహానికి తగినన్ని పోషకాలు కావాలి. అది కూడా వ్యాయామం ముగిసిన 45 నిమిషాల్లోపే. అలా తినేటప్పుడు, కార్బోహైడ్రేట్లు, ఫ్యాట్ ఉండేలా చూసుకోవాలి.



◆ ప్రొటీన్ అమైనో ఆసిడ్‌లను అందించి, శరీరం పుంజుకునేలా చేస్తుంది. ఇందుకు కనీసం 20-40 గ్రా. ప్రొటీన్ అవసరం ఇది గుడ్లు, పెరుగు, చీజ్, చికెన్, ప్రొటీన్ బార్, ట్యూనా చేపల్లో పుష్కలంగా ఉంటుంది.

◆ కార్బొహైడ్రేట్లు కోల్పోయిన గ్లైకోజన్‌ను తిరిగి పొందేలా చేస్తాయి. ప్రొటీన్లతో పోలిస్తే ఇది మూడు రెట్లు అధికంగా అవసం. కనీసం 60-120 గ్రా. కావాలి. ఇవి పాలు, చిలగడదుంప, క్వినోవా, ఓట్స్ బంగాళా దుంప గోధుమ బ్రెడ్ వంట వాటల్లో ఎక్కువ.

◆ వ్యాయామం చేసేదే కొవ్వు తగ్గించుకోవడానికైతే మళ్లీ దాన్నే తినమంటారేంటి అనుకోకండి. జీవక్రియలకు కొవ్వు చాలా అవసరం. తక్కువ మోతాదులో అయినా తప్పక తీసుకోవాలి. శరీరానికి శక్తి అందించడంలో దీనికి ప్రధాన పాత్ర. మంచి కొవ్వును ఇచ్చే అవకాడో, నట్స్, గుమ్మడి, పొద్దు తిరిగుడు విత్తనాలను తీసుకుంట సరిపోతుంది.

◆ వ్యాయామంలో ఎలక్ట్రోలైట్‌లు చెమట రూపంలో బయటకు వెళ్లిపోతాయి. కాబట్టి, నీటినీ ఎక్కువగా తాగాలి. పండ్ల రసాలు, గ్లూకోజ్ నీళ్లు వంటివీ సాయపడతాయి. ❑

# శ్రీలక్ష్మి దేవి కటాక్షం



లక్ష్మీదేవి క్షీర సాగరంలో జనియించిన పుత్రిక కోరిన వరాలు ఇచ్చే కల్పవల్లి అష్ట ఐశ్వర్యములు ప్రసాదించే అపురూప సౌందర్యలహారి శ్రీ లక్ష్మీదేవి. లక్ష్మీదేవి కరుణా కటాక్షాలు ఉంటే చాలు. మనిషికి సకల సౌభాగ్యములు సిద్ధించగలవు. శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి, అష్టఐశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. కోట్లానుకోట్ల భక్తులకు కొంగుబంగారం. శ్రీ లక్ష్మీదేవి, పరమ నిష్టతో ఆదరిస్తే శ్రీలక్ష్మి ప్రసన్నం కాగలదు. సుఖ సంతోషాలతో తులతూగే వారింట నిత్యం లక్ష్మీదేవి నివసిస్తుంది. తొలి సంధ్య, మలిసంధ్య నిదురపోకుండా, వుంటూ శాంతి స్వభావంతో మాట్లాడేవారింట శ్రీలక్ష్మీదేవి నివసిస్తుంది. ఉదయం లేవగానే సూర్యోదయం కాక మునుపే వాకిట్లో ముగ్గు వేసి గడపకు పసుపు, కుంకుమ పెట్టి పరిశుభ్రత పాటించాలి. నెమ్మదిగా మాట్లాడే వారి ఇంట, సత్య ధర్మ పాటించే వారి ఇంట, ధనమును గౌరవించే వారికీ శ్రీ లక్ష్మీదేవి కరుణిస్తుంది కనుక అష్ట లక్ష్మి ప్రత్యేక పూజలు చేసి భక్తి శ్రద్ధలతో కొలిస్తే లక్ష్మి దేవి కరుణాకటాక్షంబు లభించగలవు. గోమాతను పూజించే వారింట, బంగారంలోను, లక్ష్మీదేవి నివసిస్తుంది. శుక్రవారం, మంగళవారం లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరం దసరా పండుగ దేవి నవరాత్రి సమయాలతో దుర్గా, లక్ష్మి, సరస్వతి దేవతలను ముగ్గురినీ రోజూ ఆరాధిస్తారు. ఈ పండుగలలో లక్ష్మీదేవి ఆరాధన ప్రధాన ఆచారం అష్టలక్ష్మి దేవి ప్రతిరూపంలో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విద్యాలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, సంతానలక్ష్మిలు కలవు. కొత్తగా శుభకార్యములలో శ్రీలక్ష్మీదేవిని పూజిస్తారు. ఆరాధిస్తారు. అదేవిధంగా అక్షయ తృతీయ పండుగనాడు సైతం శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. సత్య వంతుల యందు, తామర పువ్వులు, ఏనుగు దీపములు మంగళకరమైన వస్తువుల యందు, తెల్లని వస్తువులు, సువర్ణ ఆభరణములు యందు ప్రతి నిత్యం సంతోషం వెల్లి విరిసే ఇంట లక్ష్మీదేవి నివసిస్తుంది.

ఆధ్యాత్మికం

ఎల్. ప్రఫుల్ల చంద్ర

# జిమ్ ఆఫ్రోటి10లో సంజయ్‌దత్ టీమ్!



**ముంబయి:** క్రికెట్‌లో ఇపుడు ఫ్రాంచైజీ క్రికెట్ హవా సాగుతోంది. తక్కువ సమయంలోనే భారీ వినోదం అందుతుండటంతో అభిమానులు ఈలీగ్‌లను ఆదరిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో టి20, టి10, టి20 లీగ్‌లుపుట్టుకొస్తున్నాయి. మరికొన్ని రోజుల్లో జింబాబ్వే కూడా ఓ టి20 లీగ్ నిర్వహణఖు ఏర్పాట్లుచేస్తోంది. జింబాబ్వే క్రికెట్‌బోర్డు జిమ్ ఆఫ్రో టి10అనే పేరుతో ఈ లీగ్‌నిర్వహించనున్నది. జులై 20నుంచి ప్రనారంభం అవుతున్న ఈ టి10 లీగ్ అదేనెల 29న జరిగే ఫైనల్‌మ్యాచ్‌తోముగుస్తుంది. ఈ లీగ్‌లో ఐదు జట్లు హరారే హరికేన్స్, డర్బన్ క్వాలండర్స్, కేప్‌టౌన్ సాంప్ ఆర్మీ, బులవాయో బ్రేవ్స్, జోబర్గ్ లయన్స్ పోటీపడుతున్నాయి. ఇకపోతే బాలివుడ్ హీరో సంజయ్‌దత్ కొత్త జర్నీ ప్రారంబించాడు. ఈ లీగ్‌లో పాల్గొంటున్న హరారే హరికేన్స్ ఫ్రాంచైజీని సంజయ్‌దత్‌కొనుగోలుచేసాడు. ఏరీస్‌గ్రూప్‌ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ సోహన్‌రాయ్‌తో కలిసి హరారే హరికేన్స్‌ను సొంతంచేసుకున్నాడు. భారత్‌లోక్రికెట్ ఒక మతం లాంటిది. క్రికెట్ ఆడే అతిపెద్ద దేశాల్లో భారత్ ఒకటి. ఆటను ప్రపంచంలోని నపతిమూలకు తీసుకెళ్లడం లక్ష్యంగా భావిస్తున్నట్లు సంజయ్‌దత్ చెప్పాడు. జింబాబ్వేకు కూడా క్రికెట్‌లో గొప్ప చరిత్ర ఉందని, క్రికెట్‌తో అనుబంధం ఏర్పరుచుకుని అభిమానులకు వినోదం అందించడంలో భాగస్వామిని అవుతున్నందుకు సంతోషంగ ఆఉందని, జిఆఫ్రో టి10లో హరారే హరికేన్స్ రాణిస్తుందని ఆశిస్తున్నట్లు దత్ చెప్పాడు.

# సఫ్‌టోర్నీలో పాక్‌పై మ్యాచ్ గెలిచిన భారత్




**బెంగళూరు:** సఫ్ చాంపియన్‌షిప్ 2023లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ మ్యాచ్‌లో భారత జట్టు 4-0తేడాతో ఘనవిజయం సాధించింది. కెప్టెన్ సునీల్ ఛెత్రీ మూడు గోల్స్‌చేయగా అందులో రెండు పెనాల్టీ స్పాట్‌నుంచి వచ్చినవే కావడం విశేసం. పాకిస్థాన్ కీపర్ సఃట్ హనీబ్‌చేసిన తప్పిదాన్ని సద్వినియోగం చేసుకున్న ఛెత్రీ మొదటిగోల్‌సాధించాడు. ఛెత్రీ హ్యాట్రిక్‌గోల్స్ కొట్టిన తర్వాత ఉదాంత సింగ్ భారత్ తరపున నాలుగో గోల్‌చేసాడు. మ్యాచ్ ఆద్యంతం భారత ఆటగాళ్లు ఆధిపత్యం చెలాయించారు.

ఈమ్యాచ్ సందర్భంగా భారత్ పాక్ ఆటగాళ్లమధ్య ఘర్షణ కూడా జరిగింది. పాక్ ఆటగాడు అబ్దుల్లా ఇక్బాల్ తీరుపట్ల అభ్యంతరం వ్యక్తంచేస్తూ భారత హెడ్‌కోచ్ స్టిమాక్ బంతిని తన్నారు. దీనితో ఇరుజట్ల ఆటగాళ్ల చుట్టుమూగి ఒకరినొకరు తోసుకున్నారు. దీనితో మ్యాచ్ నిర్వాహకులు జోక్యంచేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. భారత హెడ్‌కోచ్ స్టిమాక్‌కు రెడ్‌కార్డ్‌చూపించిన అఫీషియల్స్ పాకిస్థాన్ కోచ్‌ఖ షహజాద్ అన్వర్‌కు ఎల్లోకార్డ్‌చూపించారు. సఫ్ చాంపియన్‌షిప్‌కోసం బయలుదేరిన అనేక మంది పాక్ ఆటగాళ్లకు వీసాలు సకాలంలో అందలేదు. దీనితో మ్యాచ్‌ప్రారంభించేందుకు కొద్ది గంటలముందు మాత్రమే వారు బెంగళూరు వచ్చారు. 2018 సెప్టెంబరు తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన తొలి ఫుట్‌బాల్‌మ్యాచ్ ఇదే కావడం గమనార్హం. ఐదేళ్లక్రితం సఫ్ టోర్నమెంట్ సెమీఫైనల్‌లో భారత పాకిస్థాన్‌ను 3:1తేడాతో ఓడించింది. ప్రస్తుత టోర్నీలో భారత్ ఈనెల 24న నేపాల్, 27న కువైట్‌తో తలపడుతుంది.


పాక్‌జట్టు24న కువైట్, 27న నేపాల్‌తో ఆడనుంది. దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్‌ను సంక్షిప్తంగా సఫ్ అని పిలుస్తారు. ఈపోటీలు నిర్వహించడం 14వ సారి. జులై నాలుగువరకూ బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో ఈ టోర్నీని నిర్వహిస్తారు. 2021లో చివరిసారిగా ఈ టోర్నీని నిర్వహించగా ఫైనల్‌లోనేపాల్‌ను ఓడించిన భారత్ విజేతగా నిలిచింది. ఈ సారి సఫ్ ఛాంపియన్‌షిప్ ఆతిథ్యం ఇచ్చేందుకు శ్రీలంక ఆసక్తిచూపించింది. కానీ ఈ ఏడాది జనవరిలోనే ఫిఫా శ్రీలంకను సస్పెండ్‌చేసింది దీనితో సఫ్‌టోర్నీ భారత్‌లో నిర్వహించారు. ఈ టోర్నీలో భారత్‌నేపాల్‌లతో పాటు కువైట్, లెబనాన్‌లు కూడా ఆడుతున్నాయి.



# క్వార్టర్స్‌కు దూసుకెళ్లిన ప్రణయ్

**తైపేయి:** భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ దూకుడుతో ఉన్నాడు .తైపీ ఓపెన్ 2023 టోర్నీలో క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరాడు. ప్రీక్వార్టర్స్‌లో ఇండోనేసియా ఆటగాడు టామి సుగిర్తోపై 21-9,21-17 తేడాతో విజయం సాధించాడు. కేవలం 36 నిమిషాల్లోనేప్రత్యర్థిన ఇఓడించి మరీ క్వార్టర్ ఫైనల్స్‌కు ప్రణయ్ చేరాడు. భారత్‌ఖుంచి ఒకే ఒక్క ఆటగాడు మాత్రమే తైపీ టోర్నీలో పోరాడుతున్నాడు. తన తదుపరిమ్యాచ్‌లో ఐదో ర్యాంకర్ అగస్ నకాలాంగ్‌తోప్రణయ్ తలపడతాడు. అయితే భారత మిక్సెడ్ డబుల్జ్‌ఓడీ సిక్కిరెడ్డి, రోహన్‌కపూర్ పోరు ముగిసింది. తైపీకి చెందిన చియూ హ్సి యాంగ్ లిన్‌షియో చేతిలో 13-21, 18-21 తేడాతోభారత్ జోడీ ఓటమి పాలయింది. మహిళా ప్లేయర్‌తన్యాకామత్‌కూడా 11-21, 6-21 తేడాతో తైజుయింగ్‌చేతిలో పరాజయం పాలయింది.

# డైమండ్‌లీగ్ పోటీలకు నీరజ్‌చోప్రా



**లౌసన్నే(స్విట్జర్లాండ్):** స్విట్జర్లాండ్‌లోని లౌసన్నే నగరం వేదికగా ఈనెల 30నుంచి జరగనున్న డైమండ్ లీగ్‌పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు భారత జావెలిన్‌థ్రో స్టార్ నీరజ్ చోప్రా ప్రకటించారు. కండరాలు పట్టేయడంతో నీరజ్ నెలరోజుల నుంచి విశ్రాంతితీసుకుంటున్నాడు. డైమండ్‌లీగ్‌లో నీరజ్‌చోప్రా పేరునుకూడా జతచేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. నీరజ్ కాకుండా జెస్విన్ ఆల్డ్రిన్, శ్రీశంకర్‌లు లాంగ్‌జంప్‌లో పోటీపడనున్నారు. జావెలిన్‌త్రో విభాగంలో నీరజ్ చోప్రా పాల్గొంటాడు. ఆతడికి చెక్‌రిపబ్లిక్ చాకుబ్, జర్మనీ అథ్లెట్ జులియన్ వెబెర్‌నుంచి గట్టిపోటీ ఉంటుందని డైమండ్‌లీగ్‌నిర్వాహకులు చెపుతున్నారు. గత మేలో జరిగిన దోహా డైమండ్‌లీగ్‌లోనీరజ్‌చోప్రా 88.67 మీటర్లమేర విసిరి విజేతగా నిలిచాడు. ఈసారి 90 మీటర్ల మార్క్‌ను దాటాలని లక్ష్యంనిర్దేశించుకోవడంతోపాటు ఆతని ఫ్యాన్స్ కూడా కోరుకుంటున్నారు.

# భార్య మ్యాచ్‌కోసం భర్త ఉత్కంఠ




**నాట్టింగ్ హామ్:** ఆస్ట్రేలియా స్టార్‌పేసర్ మిచెల్‌స్టార్క్ తన భార్య అలెస్సా హీలీ ఆడుతునన మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు స్టేడియం బయట సాధారణ వ్యక్తిగా క్యూలో నిలుచున్నాడు. ఇందుకు సంబంధించిన ఫోటో నెట్‌లో వైరల్ అయింది. ట్రెంట్‌బ్రిడ్స్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మహిళాజట్లమధ్య శుక్రవారంనుంచి యాషెస్ సిరీస్ ఏకైక టెస్ట్‌మ్యాచ్ ప్రారంభం అయింది. స్టార్క్ భార్య అలైస్సా హీలీ ఆసీస్ టెస్ట్‌కెప్టెన్‌గా వస్తోంది. హీలీ కెరీర్‌లో చిరకాలం గుర్తుండిపోయే ఈమ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు స్టార్క్ ట్రెంట్‌బ్రిడ్జి స్టేడియం బయట టికెట్‌కోసం క్యూలో ఉన్నాడు. దీనికి సంబంధించిన ఫోటో ఇపుడు వైరల్ అవుతోంది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేస్తున్న ఆసీస్ లంచ్ విరామసమయానికి రెండు వికెట్లనష్టానికి 100 పరుగులుచేసింది. బెత్‌మూనీ 33, ఫోబ్ లీట్చ్‌ఫీల్డ్ 23 ఔట్‌కాగా ఎలైస్ ఫెర్రీ36 పరుగులతో నాటౌట్‌గా ఉంది. తహీలా మెక్‌గ్రాట్ 11 పరుగులతో క్రీజులో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో కేట్‌క్రాస్, లారెన్ ఫైలర్‌కు తలో వికెట్ దక్కింది.

# ఫైనల్‌కు రాకుంటే బజ్‌బాల్ దండగే

## మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్






**ఎడ్జ్‌బాస్టన్(బ్రిటన్):** ఆస్ట్రేలియాతో జరిగిన యాషెస్ తొలిటెస్టులో ఇంగ్లండ్ ఓటమి తర్వాత టెస్టుక్రికెట్‌లో బజ్‌బాల్ అంటూ దూకుడే మంత్రంగా పెట్టుకున్న ఇంగ్లండ్‌కు ఆసీస్ గట్టిషాకిచ్చింది. అయితే ఇంగ్లండ్ ఆడుతున్న విధానాన్ని కొంతమంది సమర్థిస్తుంటే మరికొంతమంది విమర్శిస్తున్నారు. ఈక్రమంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ కీలక వ్యాఖ్యలుచేసాడు. బజ్‌బాల్‌కు తాను ఒక అభిమానినని కానీ యాషెస్ సిరీస్‌లోమాత్రం కొంచెం తెలివిగా ఆడాలని ఇంగ్లండ్ జట్టుకు వాన్‌సూచించాడు. కాగా బెన్‌స్టోక్స్ సారథ్యంలోని ఇంగ్లీష్‌జట్టు టెస్టుల్లో కొంతకాలంగా రాణిస్తోంది. 14 టెస్ట్‌మ్యాచ్‌లు ఆడిన స్టోక్స్ టీమ్ కేవలం మూడింటమాత్రమే ఓటమి పాలయింది. ఈనెల 28న లార్డ్స్ వేదికగా ఆసీస్ ఇంగ్లండ్‌మధ్య రెండోటెస్టు ప్రారంభం అవుతుంది దీనిపై వాన్‌మాట్లాడుతూ లార్డ్స్ టెస్టులో రెండు జట్లలోకొన్ని మార్పులుంటాయన్నాడు. ఆసీస్‌మాత్రం తొలిమ్యాచ్‌విజయంతో మరింతజోష్‌లో ఉంటుందని చెప్పాడు. అయితే బజ్‌బాల్ అన్నివేళలా సరికాదని, ఆసీస్‌వంటి జట్టుతో ఆడుతున్నపుడు కొంచెం తెలివిగా ఉండాలి. ఆసీస్ వెనకడుగు వేసినపుడు మరింత వెనక్కినెట్టే ఎత్తులు వేయాలన్నాడు. తొలిటెస్టులో ఇంగ్లండ్ ఆపనిచేయలేకపోయిందని, రెండుసార్లుకూడా డబ్ల్యుటిసి ఫైనల్‌కుచేరడంతో ఇంగ్లండ్ విఫలం అయిందని అన్నాడు. ఈ సారికూడా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌కు అర్హత సాధించకపోతే బజ్‌బాల్‌కు అర్థం ఉండదని మైఖేల్‌వాన్ అన్నాడు.

# అర్బన్ ఎన్విరో లిస్టింగ్ అదుర్స్

**ముంబై, జూన్ 22:** స్టాక్ ఎక్చేంజీల్లో లిస్ట్ అయిన అర్బన్ ఎన్విరో వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ స్టాక్ షేర్లు పొందిన ఇన్వెస్టర్లకు తొలి రోజే మంచి రాబడులను అందించింది. ఎన్‌ఎస్‌ఇ ఎమర్జ్‌లో కంపెనీ షేర్లు లిస్టయ్యాయి. కంపెనీ షేర్లు 41శాతం ప్రీమియం ధరకు జరిగాయి. కంపెనీ ఒక్కో షేరును రూ.100కు ఇష్యూ చేయగా, స్టాక్ రూ.141 ధరకు మార్కెట్లోకి అడుగుపెట్టింది. దీంతో ఇన్వెస్టర్లకు తొలిరోజే భారీ లాభాలు వచ్చాయి. అర్బన్ ఎన్విరో ఐపిఒకు ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. ఐపిఒకు 255.49 రెట్లు అద్భుతమైన స్పందనతో ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. కంపెనీ 11.42 లక్షల షేర్లను ఐపిఒ ద్వారా ఆఫర్ చేయగా, ఇన్వెస్టర్ల నుంచి మొత్తం 27.72 కోట్ల షేర్ల షేర్ల కోసం బిడ్లు వచ్చాయి. జూన్ 12 నుంచి 14 వరకు ఇన్వెస్టర్ల కోసం ఈ ఐపిఒ తెరవబడింది. ఐపిఒలో వాటాదారు వికాస్ శర్మ 2.22 లక్షల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించగా, మిలిగిన 9.2 లక్షల ఈక్విటీ షేర్లు తాజాగా జారీ కింద మార్కెట్లోకి విడుదల చేయబడ్డాయి. ఈ కంపెనీ వ్యర్థాల సేకరణ, రవాణా, సెగ్రిగేషన్ అండ్ డిస్పోజ్ వంటి సేవలతో సహా దేశ వ్యాప్తంగా వ్యర్థ పదార్థాల నిర్వహణ పరిష్కారాలను, మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సువలను అందిస్తోంది.




# 'టెకేడ్'గా మార్చడమే భారత్ లక్ష్యం: మోడీ

**వాషింగ్టన్, జూన్ 22:** ఈ దశాబ్దాన్ని టెక్ దశాబ్దంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఈ క్రమంలో యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం కోసం చేపడుతున్న చర్యలను వివరించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం అగ్రరాజ్యానికి వెళ్లిన మోడీ న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకున్నారు. ఆ దేశ ప్రథమ పౌరురాలు జిల్ బైడెన్‌తో కలిసి అలెగ్జాండ్రియాలోని 'నేషనల్ సైన్స్ ఫౌండేషన్'



ను సందర్శించి ప్రసంగించారు. యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం కోసం 'స్టార్టప్ ఇండియా మిషన్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మోడీ తెలిపారు. తద్వారా ఈ దశబ్దాన్ని 'టెక్ డికేడ్'-టెకేడ్'గా మారుస్తామని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో భారత్-అమెరికా మధ్య సహకారం కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ఓ వైపు అమెరికాలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు, అత్యాధునిక సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మరోవైపు భారత్‌లో నైపుణ్యాలు కలిగిన యువజనాభా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమెరికా-భారత్ భాగస్వామ్యం సుస్థిర, సమ్మిళిత ప్రపంచవృద్ధికి దోహదం చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు వివరించారు. భారత్-అమెరికా మధ్య టీచర్స్ ఎక్చేంజ్ ప్రోగ్రాం ప్రారంభంపై సంకేతాలిచ్చారు. వివిధ అంశాలపై హ్యాకథాన్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా దాదాపు ఐదు కోట్ల మందికి కృత్రిమ మేధ, బ్లాక్‌చైన్, డ్రోన్ వంటి అత్యాధునిక సాంకేతికతల్లో శిక్షణనిచ్చినట్లు మోడీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్ బైడెన్ మాట్లాడుతూ, మోడీ రాకతో ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, అతిపెద్ద ప్రజాస్వామ్యాలు ఒక చోటకు చేరాయని అన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు కేవలం ప్రభుత్వాల స్థాయికి మాత్రమే పరిమితం కాలేదన్నారు.

# కియా కార్నివాల్ విక్రయాలు ఇక లేనట్లే!


**న్యూఢిల్లీ, జూన్ 22:** కియా ఇండియా తమ ప్రధాన ఎంపివి కార్నివాల్‌ను వెబ్‌సైట్ నుంచి తొలగించింది. దీంతో కియా కార్నివాల్ విక్రయాలు భారత్‌లో ఇక నిలిచిపోయినట్లే. కంపెనీ మాత్రం దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.



అయితే ఇప్పటికే డీలర్లు వీటి బుకింగ్‌లు తీసుకోవడం ఆపేశారు. 2020లో కియా కార్నివాల్ భారత్‌లో విడుదలైంది. అప్పటి నుంచి దీంట్లో కంపెనీ ఎలాంటి అప్‌గ్రేడ్లను తీసుకురాలేదు. ఇటీవల అమల్లోకి వచ్చిన బిఎస్6 రెండో దశ ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడమే కార్నివాల్ ఉపసంహారణకు కారణమని తెలుస్తోంది. మరోవైపు కియా ఇప్పటికే గ్లోబల్ మార్కెట్లో ఎంపివి సెగ్మెంట్‌లో కొత్తతరం కెఎ4ను విక్రయిస్తోంది. కార్నివాల్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి బదులు కెఎ4ను భారత్‌కు తీసుకురానున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలో కియా భారత్‌లో నాలుగో తరం ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ఎంపివిని విడుదల చేయనుందని వాహన పరిశ్రమవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# వేదాంత భారీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జూన్ 22:** ప్రైవేట్ రంగ డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంతా లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.7 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.14 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. వివిధ బిజినెస్‌ల సామర్థ్య విస్తరణకు నిధులు వినియోగించనున్నట్లు గతేడాది 2022-23కి విడుదల చేసిన వార్షిక నివేదికలో కంపెనీ చైర్మన్ అనిల్ అగర్వాల్ పేర్కొన్నారు. వృద్ధి లక్ష్యం గా గతేడాది ఆస్తులు, ఉత్పత్తిపై 1.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వెచ్చిం చినట్లు తెలియచేశారు. ఈ దారిలో ప్రస్తుత యేడాదిలోనూ వృద్ధికి వీలుగా 1.7 బిలియన్ డాలర్లను వినియోగించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే అల్యూమినియం, జింక్ ఉత్పత్తి సామర్థ్యాల విస్తరణను చేపట్టినట్లు ప్రస్తావించారు. ప్రస్తుతం దేశీయ ఉత్పత్తిలో నాలుగో వంతు ఆక్రమి స్తున్న చమురు, గ్యాస్ కార్యకలాపాల వాటాను 50శాతానికి చేర్చాల ని ప్రణాళికలు వేసినట్లు అనిల్ తెలియచేశారు. ఈ బాటలో నిల్వ లు, వనరుల పోర్ట్‌ఫోలియోను వివిధీకరిస్తున్నట్లు వార్షిక నివేదిక లో పేర్కొన్నారు. గతేడాది క్లిష్టమైన, అనిశ్చిత స్థూల ఆర్థిక వాతావరణంలో కంపెనీ కార్యకలాపాలు కొనసాగినట్లు తెలియ చేశారు. భౌగోళిక, రాజకీయ వివాదాలు, వీటిలో తలెత్తిన ఇంధన సంక్షోభం, కేంద్ర బ్యాంకులు అవలంబించిన కఠిన పరపతి విధానాలు సవాళ్లు విసిరినట్లు వివరించారు. అయినప్పటికీ, కంపెనీ అత్యుత్తమ పనితీరును ప్రదర్శించినట్లు ప్రస్తావించారు. ఆదాయం రూ.1,45,404 కోట్లకు చేరగా, రూ.35,241 కోట్ల నిర్వహణ లాభం ఆర్జించినట్లు పేర్కొన్నారు.



# నేను లేకున్నా జీ, సోనీ విలీనం : గోయెంకా

**బెంగళూరు, జూన్ 22:** జీ ఎంటర్‌టైన్‌మెంట్, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా విలీన ప్రక్రియ పూర్తవుతుందని జీ సిఇఒ పునీత్ గోయెంకా తెలిపారు. తాను సిఇఒగా ఉన్నా, లేకపోయినా, విలీనం మాత్రం ఆగదని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. జీ, సోనీ ఇండియా విలీనంపై ప్రభావం పడేలా ఉన్న ప్రస్తుత పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ (ఎస్‌పిఇ) వెల్లడించింది. దీంతో విలీనంపై అనిశ్చితి నెలకొంది. నమోదిత కంపెనీల్లో కీలక పదవులు నిర్వహించకుండా ఎస్సెల్ గ్రూప్ చైర్మన్ సుభాష్ చంద్రా, జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎండీ, సిఇఒ పునీత్ గోయెంకాపై సెబి నిషేధం విధించిన నేపథ్యంలోనే సోనీ స్పందించింది. వీరివురు జీ నిధులను పక్కదారి పట్టించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ తరుణంలో పునీత్ గోయెంకా తాజా వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. విలీనం తర్వాత ఏర్పడే సంస్థకు గోయెంకానేసిఇఒగా ఉంటారని ఒప్పందంలో పేర్కొన్నారు. తాజాగా గోయెంకా స్పందిస్తూ కొత్త సంస్థకు తాను సిఇఒగా ఉన్నా, లేకున్నా విలీనం మాత్రం ముందుకెళ్తుందని తెలిపారు.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 22:** అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు ఆసాంతం తీవ్ర ఒడుదుడుకుల మధ్య చలించాయి. చివరి గంటన్నరలో అమ్మకాలు జోరందుకోవడంతో పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 284.26 పాయింట్లు క్షీణించి 63,238.89 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.60 పాయింట్లు క్షీణించి 18,771.25 పాయింట్ల వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, టాటాస్టీల్, హెచ్‌డిఎఫ్‌సి, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. దాదాపు 14



శాతానికి సమానమైన 'సన్సెరా ఇంజినీరింగ్ ఈక్విటీ షేర్లు ఇంట్రాడేలో చేతులు మారాయి. దీంతో కంపెనీ షేరు 3.03 శాతం పెరిగి రూ.867.50 వద్ద నిలిచింది.

# వాణిజ్యం

## భారత్ వృద్ధి రేటు పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 22:** ప్రసిద్ధ రేటింగ్ సంస్థ ఫిచ్ భారత్ ఆర్థిక వృద్ధి అంచనాల్లో మార్పులు చేసింది. గతంలో వెల్లడించిన అంచనాల కంటే ఈ ఆర్థిక సంవత్సరం వృద్ధి అధికంగా ఉంటుందని పేర్కొంది. ఫిచ్ రేటింగ్స్ 2023-24 ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ ఆర్థిక వృద్ధి అంచనాను గతంలో అంచనా వేసిన 6 శాతం నుంచి 6,3శాతానికి పెంచింది. ఇది ప్రాథమికంగా మొదటి త్రైమాసికంలో బలమైన అవుట్‌టర్న్, సమీప కాల మొమెంటం కారణంగా ఉందని తెలిపింది. మూలధన వ్యయాన్ని పెంచడం, కమోడిటీ ధరలు మితంగా పెరగడం, పటిష్టమైన




క్రెడిట్ వృద్ధి పెట్టుబడులను మద్దతునిస్తుందని అంచనా వేస్తున్నట్లు ఫిచ్ పేర్కొంది. గ్లోబల్ ట్రేడ్ మందగించడం వల్ల భారత్ కొంతమేకు ప్రభావితమవుతుందని ఫిచ్ వెల్లడించింది. ఇదే క్రమంలో రిజర్వ్ బ్యాంకుల గత యేడాది నుంచి వడ్డీ రేట్లను దాదాపు 250 బేసిస్ పాయింట్ల మేర పెంచిన వేళ దాని పూర్తి ప్రభావం ఇంకా కనిపించాల్సి ఉందని రేటింగ్ ఏజెన్సీ అభిప్రాయపడింది. ఇది పరోక్షంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధిని తగ్గించే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఇండియాలో క్రమంగా తగ్గుతున్న ద్రవ్యోల్బణం వినియోగదారులకు కాలక్రమేణా ఉపశమనం అందించాలని తెలిపింది. ప్రజలు ప్రస్తుతం భవిష్యత్తు ఆదాయాల పెరుగుదల, ఉద్యోగ అవకాశాలపై ఆశాజనకంగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే మరోపక్క రుతుపవనాల అంచనా, ఎల్‌నినో యొక్క సంభావ్య ప్రభావం యేడాది రెండవ అర్థభాగంలో ప్రమాదాన్ని కలిగిస్తుందని ఫిచ్ తెలిపింది. ప్రపంచ వాణిజ్య మందగమనం, ద్రవ్యోల్బణం వంటి సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, నష్టాలను తగ్గించుకోవడానికి ప్రభుత్వ విధానాలు సహాయపడుతున్నాయని ఫిచ్ రేటింగ్స్ వెల్లడించింది. రాబోయే నెలల్లో వృద్ధి వేగాన్ని కొనసాగించేందుకు భారత్ మంచి స్థానంలో ఉందని పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.